వెట్టి చాకిరి నుంచి

33 మందికి విముక్తి

- బాధితులకు రిలీఫ్ సర్టిఫికెట్లు అందజేసిన ప్రకాశం కలెక్టర్

3

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 227 | విజయవాడ, గురువారం 20 మార్చి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 20 March 2025 | Rs

ఐపిఎల్ ప్రారంభోత్సవ వేడుకల్లో

అలరించనున్న బాలీవుడ్ స్టార్స్

- 22 నుంచి ఐపిఎల్ సీజన్-18 ప్రారంభం
- 65 రోజుల్లో 74మ్యాచులు: బిసిసిఐ

8

రాష్ట్ర పురోగతికి

సాంకేతిక దన్ను

- బిల్‌గేట్స్‌తో ఎపి ప్రభుత్వం ఒప్పందం
- విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల్లో టెక్నాలజీ
- సిఎం చంద్రబాబు, బిల్‌గేట్స్ సంతకాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురోగతికి సాంకేతికతను ఉపయోగించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల్లో టెక్నాలజీని ఉపయోగించడానికి అమెరికన్ పారిశ్రామిక వేత్త బిల్‌గేట్స్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. బుధవారం నాడిక్కడ ఒబెరాయ్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఆరోగ్య సంరక్షణ, మెడ్‌టెక్, విద్య, వ్యవసాయం వంటి కీలక రంగాలలో ఆంధ్రప్రదేశ్‌కు గేట్స్ ఫౌండేషన్ సహకరించనుంది. ఆయా రంగాల్లో ఖర్చు, ఇతర పరిష్కారాలను సమగ్రపరచడంతో ప్రజా సంక్షేమ కోసం సాంకేతికతను ఉపయోగించడమే ఈ ఒప్పందం లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి భాగస్వాములుగా గేట్స్ ఫౌండేషన్ మద్దతు అందించే వ్యూహాత్మక సహకారాన్ని ఈ ఒప్పందం స్పష్టం చేస్తుందని తెలిపారు. ఈ భాగస్వామ్యం ప్రిడిక్టివ్ హెల్త్ అనలిటిక్స్, ఆటోమేటెడ్ డయాగ్నస్టిక్స్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని ఉపయోగించు న్నట్లు తెలిపారు. అయితే వ్యవసాయ రంగంలో ఖచ్చితమైన వ్యవసాయం, వనరుల నిర్వహణ కోసం ఏఐ ఆధారిత సలహా వేదికలు, ఉపగ్రహ ఆధారిత వ్యవస్థలను పరిచయం చేస్తుందని చంద్రబాబు తెలిపారు. "గేట్స్ ఫౌండేషన్‌తో మా భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఏఐ ఆధారిత పాలన, మానవ మూలధన అభివృద్ధి, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యలో సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగించడంతో ఈ అవగాహన ఒప్పందం రాష్ట్రానికి మాత్రమే కాకుండా అమలు చేయతగ్గ నమూనాలను సృష్టించి ఫలితాలను సాధిస్తుంది" అని అన్నారు. గేట్స్ ఫౌండేషన్ మద్దతుకు సిఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.డేటా ఆధారిత ఆవిష్కరణలతో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా ఉంచాలని చంద్రబాబు కోరుకుంటున్నారని బిల్ గేట్స్ తెలిపారు. "ఈ భాగస్వామ్య సామర్థ్యం నాకు ప్రోత్సాహకరంగా ఉంది. ముఖ్యంగా దుర్భర జనాభా జీవితాలను మెరుగుపరచడానికి ఖర్చుతో కూడుకున్న, స్థానికంగా ఉత్పత్తి చేయబడిన డయాగ్నస్టిక్స్, వైద్య పరికరాలను అందించడంలో ఇది తోర్పడుతుంది. ఆరోగ్యం, వ్యవసాయం, ఫౌండేషన్ లెర్నింగ్ వంటి కీలక రంగాలను పరిష్కరించడానికి ఏఐ, టెక్నాలజీ సొల్యూషన్‌లను ఉపయోగించడంతో తమ సేవలను అందించగలం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రభుత్వం నుండి ముఖ్య కార్యనిర్వాహకులు, గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట

- అశోక్ లేల్యాండ్ ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి లోకేశ్

3

ఆకాశ వీధి నుంచి

భువికి దిగిన సునీత

- సురక్షితంగా ఫ్లోరిడా జలాల్లో ల్యాండైన డ్రాగన్ • సర్వత్రా హర్షాతిరేకం



ఫ్లోరిడా సముద్ర జలాల్లో ప్యారాచూట్ల సహాయంతో దిగుతున్న డ్రాగన్ క్యాప్సూల్

భూమి మీదకు బయలుదేరడానికి ముందు..

కేప్ కేన్వరాల్ : రోదసి చరిత్రలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. కేవలం 8 రోజుల పర్యటనకు వెళ్ళి 9నెలల పాటు అంతర్జాతీయ అంతరిక్ష స్టేషన్‌లో చిక్కుకుపోయిన నాసా వ్యోమగాములు సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు ఎట్టకేలకు సురక్షితంగా భూమికి చేరుకున్నారు. దీంతో దీర్ఘకాల నిరీక్షణకు తెర పడింది. అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కల్పనా చావ్లా ఉదంతం మదిలో మెదులుతున్న నేపథ్యంలో అందరి మనస్సుల్లో వున్న భయాందోళనలను పటాపంచలు చేస్తూ డ్రాగన్ అంతరిక్ష నౌక సురక్షితంగా ఫ్లోరిడా సముద్ర జలాల్లో దిగింది. అనుకున్నట్లుగానే అంతా సజావుగా సాగడంతో భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారు జామున 3.27 గంటలకు సునీతా విలియమ్స్ బృందం విజయవంతంగా గమ్యం చేరుకుంది. దాంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. గంట తర్వాత వ్యోమగాములందరినీ 'ఫ్రీడమ్' కాప్సూల్ నుండి బయటకు తీసుకువచ్చారు. వైద్య పరీక్షల నిమిత్తం వారందరినీ వరుసగా స్ట్రెచర్లలో బయటకు తీసుకువస్తుండగా, అందరూ నవ్వుతూ చేతులూపుతూ అభివాదం చేశారు. 'స్పేస్ ఎక్స్ తరపున మీకు స్వాగతం' అంటూ కాలిఫోర్నియాలోని స్పేస్ ఎక్స్ మిషన్ కంట్రోల్ రేడియో సందేశం పంపింది. డ్రాగన్ దిగిన వేగానికి చుట్టుపక్కల సముద్ర జలాల్లో పెద్ద సంఖ్యలో డాల్ఫిన్లు చుట్టుముట్టాయి. అంతరిక్ష నౌక దిగిన వెంటనే పరిస్థితి అంతా సజావుగానే వుందని నిర్ధారించుకున్న తర్వాత రికవరీ నౌకలోకి డ్రాగన్‌ను తరలించారు. ఆ తర్వాత ద్వారం తెరిచి లోపల వున్నవారిని బయటకు తీసుకురావడానికి స్పేస్ ఎక్స్ సిబ్బంది సహకరించారు. మొదట కమాండర్ హేగ్ రాగా, రష్యా వ్యోమగామి అలెగ్జాండర్ గొర్బునొవ్, మూడో వ్యక్తిగా సునీత, చివరగా విల్మోర్‌లు బయటకు వచ్చారు. వీరిలో కమాండర్ హేగ్, గొర్బునొవ్‌లు సెప్టెంబరు 28న ఐఎస్ఎస్‌కు వెళ్ళారు. బయటకు వచ్చిన వెంటనే వారి ఆరోగ్యం ఎలా వుందో చెక్ చేయడానికి వైద్య బృందాలు అక్కడే వేచి వున్నాయి. వీరందరినీ హ్యూస్టన్‌కు తరలించారు. అక్కడ 45రోజుల పాటు వారు రిహాబిలిటేషన్ శిబిరంలో వుంటారు. గురుత్వాకర్షణకు తిరిగి వారి శరీరాలు సర్దుకుపోయేవరకు వారు అక్కడ అనేక రకాల ఎక్సర్‌సైజ్‌లు చేస్తారు. దీర్ఘకాలం రోదసిలో గడిపిన వారికి అనేక సమస్యలు ఎదురవుతాయి. ఎముకల సాంద్రత సన్నగిల్లుతుంది, కండరాలు బలహీనమవుతాయి. శరీరంలో పలు అవయవాల పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. వాటన్నింటినీ పరీక్షించి, ఎలాంటి శారీరక, మానసిక రుగ్మతలు లేకుండా బయటకు రావడంలో ఈ రిహాబిలిటేషన్ ప్రక్రియ బాగా తోడ్పతుంది.

రోదసిలో సుదీర్ఘకాలం వుండిపోవడంతో సునీతా విలియమ్స్ ఆరోగ్యంపై అనేక వార్తలు వెలువడ్డాయి. కానీ వాటన్నింటికీ అమె చెక్ పెడుతూనే వచ్చారు. తాము బాగానే వున్నామని, చక్కగా తింటున్నామని, పని చేసుకుంటు న్నామని చెప్పారు. తమ గురించి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. గతేడాది జూన్ 5న సునీతా, విల్మోర్‌లు స్టార్‌లైనర్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్ళారు. ఆ తర్వాత ఆ వ్యోమనౌకలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారిద్దరినీ తీసుకురాకుండానే మానవరహితంగా ఆ నౌక తిరిగి వచ్చేసింది. అలా సునీత, విల్మోర్‌లు రోదసిలో చిక్కుకుపోయారు.

4,576 సార్లు భూమిని చుట్టి...

సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు రోదసీలో 286 రోజులు గడిపారు. అనుకున్న దానికన్నా వారు అదనంగా 278 రోజులు అక్కడే చిక్కుకుపోయారు. ఈ కాలంలో వారు 4,576సార్లు భూమిని చుట్టివచ్చారు. 121 మిలియన్ మైళ్ళు (19.5 కోట్ల కిలోమీటర్లు) ప్రయాణించారు. అతిథులుగా వెళ్ళిన వీరిద్దరు పరిస్థితులు ఒక్కసారిగా మారడంతో వెంటనే పూర్తి స్థాయి సిబ్బందిగా మారి బాధ్యతలను తలకెత్తుకున్నారు. పలు ప్రయోగాలు నిర్వహించారు. పరికరాలను అమర్చారు. ఇద్దరూ కలిసి రోదసిలో నడిచారు. 9సార్లు జరిపిన స్పేస్ వాక్‌లో మొత్తంగా 62గంటలు నడిచారు. మహిళా వ్యోమగాముల్లో అత్యధిక సమయం రోదసిలో నడిచిన మహిళగా సునీతా విలియమ్స్ రికార్డు సృష్టించారు.

ఈ పుడమి స్వాగతిస్తోంది

సునీతా బృందానికి ప్రధాని మోడీ స్వాగతం పలికారు. 'ఈ పుడమి మిమ్మల్ని స్వాగతిస్తోంది.' అని వ్యాఖ్యానించారు. హద్దుల్లేని మానవ స్ఫూర్తికి, ధైర్యసాహసాలకు వారొక ప్రతీక, పట్టుదల అంటే ఏమిటో, ఎలా వుంటుందో వారు చూపించారని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వారిని సురక్షితంగా భూమిపైకి తీసుకురావడానికి కృషి చేసిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. రోదసీ అన్వేషణలో సునీతా విలియమ్స్ అనుభవాలను, నైపుణ్యాలను ఉపయోగించుకోవాలని ఇస్రో అకాంక్షిస్తోందని ఇస్రో చీఫ్ డాక్టర్ వి.నారాయణన్ వ్యాఖ్యానించారు. సురక్షితంగా తిరిగి వచ్చిన సునీత బృందానికి అభినందనలు తెలియచేశారు.



ఇజ్రాయిల్ మారణకాండను

తీవ్రంగా నిరసించండి

పార్టీ శాఖలకు పొలిట్‌బ్యూరో పిలుపు

న్యూఢిల్లీ : గాజాలో ఇజ్రాయిల్ సైన్యం విచక్షణారహితంగా జరుపుతున్న మారణకాండను సిపిఎం పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. కేవలం ఒక్క రోజులోనే 400మందికి పైగా ఈ దాడుల్లో మరణించారు. వీరిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలే వున్నారు. ఇంతటి కిరాతకమైన రీతిలో విచ్చలవిడిగా వైమానిక దాడులకు పాల్పడడం ద్వారా రెండో దశ కాల్పుల విరమణకు తాము దూరమనే సంకేతాలను ఇచ్చిందని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

మార్చి 2వ తేదీ నుండి గాజాకు ఆహారం, ఇంధనం, నీరు, మందులు సహా అన్ని నిత్యావసరాల సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. వాటన్నింటికీ పరాకాష్టగా తాజా మారణకాండ మొదలైంది. గాజాను పూర్తిగా నేలమట్టం చేసి, పాలస్తీనియన్లను కరువు కాటకాలకు గురిచేసి వారి మాతృభూమి నుండి పారద్రోలాలన్నది ఇజ్రాయిల్ లక్ష్యంగా వుంది. ఇజ్రాయిల్ తాజా దురాక్రమణ చర్యలతో ట్రంప్ ప్రభుత్వం కుమ్మక్కైందని పొలిట్‌బ్యూరో విమర్శించింది. ఇక ఇజ్రాయిల్ మిలటరీ చర్యలకు స్వస్తి చెప్పి కాల్పుల విరమణ రెండో దశను అమలు చేయాల్సిన అవసరం వుందని స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా శాంతి కాముకుల డిమాండ్ ఇదేనని పేర్కొంది.

ఇజ్రాయిల్ దురాక్రమణ చర్యలను మోడీ ప్రభుత్వం బహిరంగంగా వ్యతిరేకించాలని పార్టీ కోరింది. మొత్తంగా పాలస్తీనియన్ల జాతిని కరువు కాటకాలకు గురిచేస్తూ, మూకుమ్మడి హత్యలకు పాల్పడుతుంటే మౌనంగా చూస్తూ వూరుకోరాదని పేర్కొంది.

కొనసాగుతున్న ఇజ్రాయిల్ ఊచకోతను నిరసించాల్సిందిగా అన్ని శాఖలకు పొలిట్‌బ్యూరో పిలుపిచ్చింది. తక్షణమే కాల్పుల విరమణను అమలు చేసి, శాంతి స్థాపనకు చర్యలు తీసుకోవాలని కోరింది.

బడ్జెట్ @ రూ.3.31లక్షల కోట్లు

బిసి సంక్షేమానికి పెంపు... గ్రామీణాభివృద్ధికి కోత

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర వార్షిక బడ్జెట్ మరింత పెరిగింది. బుధవారం శాసనసభ ఆమోదించిన ద్రవ్య వినిమయ బిల్లులో రు.3,31,166 కోట్లగా బడ్జెట్‌ను చూపించారు. గత నెలలో ప్రవేశపెట్టిన ప్రతిపాదనలకన్నా ఇది 8,810 కోట్ల రూపాయలు ఎక్కువ. తొలుత 3,22,359 కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. తాజాగా వినిమయ బిల్లులో కొన్ని శాఖలకు కోతలు విధించగా, మరికొన్ని శాఖలకు భారీగా నిధులు పెంచారు. బిసి సంక్షేమానికి తొలి ప్రతిపాదనల్లో 23,260 కోట్లుగా ఉండగా, తుది బిల్లు వచ్చేసరికి ఈ మొత్తం 33,878 కోట్లకు చేరింది. సాంఘిక సంక్షేమం, నీటిపారుదల, పాఠశాల విద్య, వైద్య ఆరోగ్యం, పట్టణాభివృద్ధి వంటి కొన్ని శాఖల్లో స్వల్ప పెరుగుదల కనిపించింది. ఇక కీలకమైన పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో నాలుగు వేల కోట్ల వరకు కోత పడింది. వ్యవసాయ శాఖకు బడ్జెట్ ప్రతిపాదనల్లో 11,636 కోట్లుగా ఉండగా, తాజాగా ఈ మొత్తం 11,396 కోట్లకు తగ్గింది. అంటే సుమారుగా 240 కోట్లు తగ్గించి ఆమోదించారు. ఆర్థికశాఖకు తొలి ప్రతిపాదనల్లో రెవెన్యూ, పెట్టుబడి వ్యయాలకు 98 వేల కోట్లు ప్రతిపాదించగా, తాజా ద్రవ్య వినిమయ బిల్లులో ఈ గణాంకాలు 96 వేల కోట్ల వరకు ఖరారుచేశారు.

ఎన్ఇపిపై మీ వైఖరేమిటి?

- మండలిలో టిడిపి, వైసిపిలను నిలదీసిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐవి
- తమది ఐదు భాషల విధానమన్న మంత్రి లోకేష్

2

స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ ఆపాలి

ముఖ్యమంత్రికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు లేఖ

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి- ఖాజీపేట

వైఎస్ఆర్ కడప జిల్లా ఖాజీపేట మండలం బి.కొత్తపల్లె పంచాయతీ బక్కాయపల్లె గ్రామానికి చెందిన రైతు అప్పుల బాధతో బుధవారం ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికుల, మృతుని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... రైతు పత్తి రామచంద్రారెడ్డి (41) తన సొంత భూమి రెండున్నర ఎకరాతోపాటు మరో ఐదు ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. వరి, వివిధ రకాల పంటలను సాగు చేశారు. కొన్నేళ్లుగా పంటల దిగుబడి సరిగా రాకపోవడం,తో పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు రూ.15 లక్షల వరకూ పేరుకుపోయాయి.

అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవడంతో తన పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. రామచంద్రారెడ్డికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ప్రభుత్వం స్పందించి మృతిని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్‌టిసి పల్లె వెలుగు బస్సులో చంద్రబాబు మాస్క్‌తో ఉన్న వ్యక్తిని ఉచిత ప్రయాణం కోసం నిలదీస్తున్న వైసిపి మహిళలు

ఆ హామీ ఏమైంది?

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాల్సిందే
- పల్లె వెలుగు బస్సులో వైసిపి వినూత్న నిరసన

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని కోరుతూ తిరుపతిలో వైసిపి ఆధ్వర్యంలో బుధవారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వైసిపి నాయకులు భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, మహిళలు తిరుపతి ఆర్‌టిసి బస్‌స్టాండ్‌లో పీలేరు వెళ్లే పల్లె వెలుగు బస్సు ఎక్కారు. కండక్టర్ వారిని టికెట్ అడగడంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటూ హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీడియోను ప్రదర్శించారు. గతంలో చంద్రబాబు చెప్పిన... ఆర్‌టిసి కండక్టర్లు మహిళలను టికెట్ అడిగితే 'నా పేరు చెప్పండి'

మిగతా 7లో

రాజీనామాలను ఆమోదించండి

- మండలి ఛైర్మన్‌కు నలుగురు వైసిపి ఎమ్మెల్సీల వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తమ రాజీనామాలను ఆమోదించాలని వైసిపికి చెందిన నలుగురు ఎమ్మెల్సీలు బుధవారం శాసనమండలి ఛైర్మన్ మోషేన్‌రాజుకు విజ్ఞప్తి చేశారు. తాజాగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ఇటీవల రాజీనామా పత్రం ఛైర్మన్‌కు అందజేశారు. బుధవారం ఆయన వ్యక్తిగతంగా కలిసి ఆమోదించాలని కోరారు.

ఆ తరువాత సభలో ప్రశ్నోత్తరాల సమయం పూర్తయిన తరువాత వైసిపి ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళం వెంకట రమణ కూడా తమ రాజీనామాలు ఆమోదించాలని కోరారు. అయినా ఛైర్మన్ ఏ నిర్ణయమూ ప్రకటించలేదు.

ప్రజా శ్రేయస్సు కోసమే

బ్యాంక్ ఉద్యోగుల సమ్మె

- 24, 25న దేశ వ్యాప్త ఆందోళనలకు యుఎఫ్‌బియు పిలుపు

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల బలోపేతం, కొత్త ఉద్యోగాలను భర్తీ చేయాలని తొమ్మిది బ్యాంక్ యూనియన్లు డిమాండ్ చేస్తున్నాయి. పలు సంస్థల్లో అమలు చేస్తున్న ఐదు రోజుల పని విధానాన్ని తమకు వర్తింపజేయాలని కోరుతున్నాయి. ఈ సమ్మె తమ వేతనాల పెంపు కోసమో లేక పదోన్నతుల కోసమో కాదని స్పష్టం చేశాయి. ప్రభుత్వ బ్యాంక్‌ల పటిష్టత, కొత్త ఉద్యోగాల కోసం చేస్తోన్న ఆందోళన అని తెలిపాయి. కార్పొరేట్ల ప్రైవేటురంగ బ్యాంక్‌లను ప్రోత్సహిస్తూ.. ప్రభుత్వ రంగ బ్యాంక్‌లను నిర్వీర్యం చేసే చర్యలను ప్రభుత్వం నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇందుకోసం మార్చి 24, 25 తేదీల్లో దేశ వ్యాప్తంగా బ్యాంక్‌లు సమ్మెను చేపడుతున్నట్లు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్‌బియు) ప్రతినిధులు వెల్లడించారు. ఈ ఆందోళనలో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎఐబిఇఎ), ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫిడరేషన్ (ఎఐబిఒసి), నేషనల్ కాన్ఫిడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ (ఎఐబిఒఎ), బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బెఫీ), ఇండియన్ నేషనల్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఐఎన్‌బిఇఎఫ్), ఇండియన్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ (ఐఎన్‌బిఒసి), నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ బ్యాంక్ వర్కర్స్ (ఎన్ఒబిడబ్ల్యు), నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ బ్యాంక్ ఆఫీసర్స్ (ఎన్ఒబిఒ) భాగస్వామ్యం అవుతున్నాయని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ.. ఈ ఆందోళనలో దాదాపు 8 లక్షల మంది ఉద్యోగులు, అధికారులు పాల్గొననున్నారని వెల్లడించారు. ప్రధానంగా ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, ఐదు రోజుల పని విధానం, తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లతో సమ్మెకు దిగుతున్నట్లు

మిగతా 7లో

ఎన్ఇపిపై మీ వైఖరేమిటి?

- మండలిలో టిడిపి, వైసిపిలను నిలదీసిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐవి
- తమది ఐదు భాషల విధానమన్న మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం-2020పై వైఖరి ఏమిటో చెప్పాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు టిడిపి, వైసిపిలను శాసనమండలిలో నిలదీశారు. పాఠశాలల హేతుబద్ధీకరణపై వైసిపి సభ్యులు పి విక్రాంత్, ఇసాక్ బాషా ప్రశ్నోత్తరాల సమయంలో బుధవారం అడిగారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పార్లమెంట్‌లోనే చర్చ జరపకుండానే ఎన్ఇపి అమలు చేశామని ఎన్‌డిఎ ప్రభుత్వం చెప్పిందన్నారు. ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని గత ప్రభుత్వంలో ఉన్న విద్యాశాఖ మంత్రి చెప్పారని తెలిపారు.

ఇందుకు అనుగుణంగా స్ట్రక్చరల్ మార్పులు కూడా చేశారని చెప్పారు. ఎన్ఇపిపై చర్చ పెట్టాలని తాము డిమాండ్ చేశామని, టిడిపి కూడా కోరలేదన్నారు. ఈ నూతన విద్యా విధానాన్ని స్వీకరిస్తారా? లేదో? చెప్పాలని అధికార, ప్రతిపక్ష సభ్యులను నిలదీశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. పిల్లలు మూడు, ఐదు భాషలు నేర్చుకోవాలనేది తమ కూటమి ప్రభుత్వ విధానమని తెలిపారు. మాతృ భాషను ప్రోత్సహించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉందని, హిందీని అందరిపై రుద్దే ఆలోచన లేదన్నారు. అయితే ఎన్ఇపిపై మంత్రి లోకేష్ తన వైఖరిని వెల్లడించలేదు.

అంతకుముందు వైసిపి సభ్యులు పండుల రవీంద్ర మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం ద్వారా విద్యను కాషాయీకరణ చేసేందుకు ప్రయత్నిస్తోందని చెప్పారు. అందులో భాగంగానే సిలబస్‌ను మార్చేందుకు ప్రయత్నిస్తోందన్నారు. కాషాయీకరణ అనే మాటపై విద్యాశాఖ మంత్రి లోకేష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సభను తప్పుదోవ పట్టించేలా రవీంద్ర మాట్లాడుతున్నారని, ఆ మాటలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. అంతకుముందు పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. 60 మంది పిల్లలు దాటితేనే మోడల్ ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెబుతోందని, ఈ ప్రకారం కేవలం 7,500 స్కూళ్లే వస్తాయని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 13,325 గ్రామ పంచాయితీల్లో పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. పిల్లలను మరో స్కూల్‌కు బలవంతంగా పంపించాలని తీర్మానాలు చేస్తున్నారని, ఇది సరికాదన్నారు. యుపి స్కూల్స్ కొనసాగిస్తారా? లేదా? అని అడిగారు.

ఉపాధి కల్పన లేకుంటేనే నిరుద్యోగ భృతి : మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి

యువతకు ఉపాధి కల్పించలేకపోతేనే నిరుద్యోగ భృతి అందిస్తామని యువజన సర్వీసులశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి తెలిపారు. 2024-2025 మధ్యకాలంలో 'నిరుద్యోగ భృతి' పథకం కింద గుర్తించిన లబ్ధిదారుల వివరాలు చెప్పాలని వైసిపి సభ్యులు టి మాధవరావు, కెఆర్‌జె భరత్, బి ఇజ్రాయిల్ కోరారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిరుద్యోగ భృతి అమలు చేయలేదని మంత్రి సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది గడిచినా ఇప్పటి వరకు ఉద్యోగాలు కల్పించలేదని, మరోపక్క భృతి ఇవ్వలేదని అన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయండి : పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు, బి గోపిమూర్తి కోరారు. వీరి క్రమబద్ధీకరణ కోసం గత ప్రభుత్వం చట్టం చేసి జిఒ 114ను తీసుకొచ్చిందన్నారు. దీని ప్రకారం 10,117 మందిని అర్హులుగా గుర్తించి 3,324 మందినే చేసిందన్నారు. సుమారు 20-25 ఏళ్ల నుంచి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారని, చివరి దశలోనైనా రెగ్యులరైజ్ చేస్తారని ఉద్యోగులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఎక్కువ మంది విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్నారని చెప్పారు. కాంట్రాక్టు ఉద్యోగులను ఎప్పటిలోపు రెగ్యులరైజ్ చేస్తారని ప్రశ్నించారు. వివిధ దశల్లో 4,333 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానం చెప్పారు.

స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ ఆపాలి

ముఖ్యమంత్రికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు లేఖ
కాంట్రాక్టు కార్మికుల తొలగింపు నిలిపేయాలి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖపట్నం స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ ఆపాలని, కాంట్రాక్టు కార్మికుల తొలగింపు నిలిపేయడానికి జోక్యం చేసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు... ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ఈ మేరకు బుధవారం ముఖ్యమంత్రికి లేఖ రాశారు. విశాఖ స్టీల్ ప్లాంటు ప్రభుత్వ రంగంలో కొనసాగాలని రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛని తెలిపారు. గత ఎన్నికల్లో కూడా ఈ సమస్య ప్రధానాంశంగా ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. సిఎంగా అధికారం చేపట్టాక కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్లు ప్యాకేజీ ప్రకటించిందని, కానీ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ చర్యలు, విశాఖ స్టీల్ యాజమాన్య వైఖరి స్టీలు ప్లాంటు ప్రైవేటీకరణ దిశగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రకటించిన ప్యాకేజీ దాన్ని నిలబెట్టే లక్ష్యాన్ని సాధించలేదని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం తాజా వైఖరి నిదర్శనమని వివరించారు. కేంద్ర ఆర్థికశాఖ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ రాసిన ఉత్తరంలో ప్రైవేటీకరణపై గతంలో సిసిఇఎ తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదని, తెలియజేయడం రాష్ట్ర ప్రజలను హతాశులను చేసిందని, కార్మికులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారని, దీనికితోడు స్టీలు యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులను తొలగించే ప్రక్రియ ఆరంభించిందని వివరించారు. ఈ రెండు అంశాలు స్టీలు ఫ్యాక్టరీని కాపాడేందుకు మీరిచ్చిన హామీలకు భిన్నమైనవని, దీనిపై తక్షణం జోక్యం చేసుకుని కార్మికుల తొలగింపు, ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఆపాలని కోరారు. విశాఖపట్నం స్టీలు ప్లాంటులో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులను భారీగా తొలగించాలని నిర్ణయించిందని, ఇప్పటికే 644 మంది కార్మికులను తొలగించిందని, మరో 5,600 మందిని తొలగించేందుకు రంగం సిద్ధం చేసిందని పేర్కొన్నారు. ప్రాధాన్యతలతో నిమిత్తం లేకుండా ప్రతి కాంట్రాక్టరూ తమ వద్ద పనిచేస్తున్న కార్మికుల్లో 30 శాతం కార్మికులను తగ్గించేయాలని ఆదేశాలిచ్చిందని తెలిపారు. వీరిలో నిర్వాసితులు గణనీయ సంఖ్యలో ఉన్నారని, కార్మిక సంఘాలు సమ్మె నోటీసు ఇచ్చాయని పేర్కొన్నారు. రీజనల్ లేబర్ కమిషనర్ వద్ద చర్చలు జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రయోజనాల రీత్యా రెండు ప్రధాన అంశాల ఆధారంగా తక్షణం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. విశాఖపట్నం స్టీలు ప్లాంటును ప్రభుత్వ రంగంలో కాపాడతామని హామీ ఇచ్చారని, నేడు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్‌డిఎ ప్రభుత్వాలే అధికారంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం తన నిర్ణయంలో వెనక్కు తగ్గడం లేదని, తాజాగా ఆర్భాటంగా కేంద్రం ప్రకటించిన ప్యాకేజీ ఈ రకంగానూ ప్లాంటు పరిరక్షణకు సహకరించదని పేర్కొన్నారు. పైగా అన్ని రకాలుగా బలహీనపరిచే చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపడుతోందని, కార్మికులను తగ్గించి ప్రైవేటీకరణ చేయాలనే దేశవ్యాప్త పాలసీకి అనుగుణంగానే నేటి కార్మికుల తొలగింపు నిర్ణయమని తెలిపారు. ఇప్పటికే 1,200 మంది పర్మినెంటు కార్మికులకు, అధికారులకు వాలంటరీ రిటైర్మెంట్ ఇచ్చారని, సరైన నిర్వహణ లేకపోవడంతో ప్లాంటులో అనేక మిషన్లు తుప్పుపడుతున్నాయని వివరించారు. ఇవన్నీ ప్లాంటును బలహీనపరిచడానికే సహకరిస్తాయని, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే కార్మికుల సంఖ్యను క్రమేణా తగ్గించి ప్లాంటును అమ్మేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమయంలో కార్మికుల తొలగింపును ఆపేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వం రాబోయే సంవత్సరంలో పది లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని ప్రకటించిందని, లక్ష మందికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఉపాధి కల్పించే రాష్ట్రంలోనే అతిపెద్ద పరిశ్రమ అయిన స్టీలు ప్లాంటులో కార్మికులను తొలగించడం రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రమూ తోడ్పడదని తెలిపారు. ఉపాధి కల్పన తగ్గిపోతుందని, వేలమంది కార్మికులు ఉపాధి కోల్పోయి, కుటుంబాలు రోడ్డున పడటం రాష్ట్ర అభివృద్ధికి విఘాతం కలిగిస్తుందని పేర్కొన్నారు. కార్మికుల తొలగింపును అడ్డుకున్నారనే కారణంతో స్టీలు ప్లాంటు పరిరక్షణ పోరాట కమిటీ కన్వీనరుకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో యాజమాన్యం షోకాజ్ నోటీసు కూడా ఇచ్చిందని, యాజమాన్యం అసలు ఉద్దేశం దీన్ని బట్టే అర్థమవుతుందని తెలిపారు. దీనిపై సిఎంగా జోక్యం చేసుకుని కాంట్రాక్టు కార్మికుల తొలగింపు నిర్ణయం ఉపసంహరించుకునేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని, ప్రైవేటీకరణ ప్రక్రియ నిలుపుదల చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని, తద్వారా ప్లాంటు పరిరక్షణకు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని విజ్ఞప్తి చేశారు.

నేడు విజయవాడలో సచివాలయ హెల్త్ సెక్రటరీల ధర్నా

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీలు (గ్రేడ్-3 ఎఎన్ఎం) గురువారం విజయవాడలోని ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించనున్నారు. ఆశా కార్యకర్తల సాయంతో క్షేత్ర స్థాయిలో రోగులను గుర్తించి వారికి సేవలందించడం, అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రులకు తీసుకెళ్లడం వంటి విధులు వీరు నిర్వహిస్తున్నారు. గర్భిణులను కాన్పు కోసం ఆస్పత్రికి తీసుకెళ్లడం, పోలియో తదితర వాక్సిన్ల బాధ్యత కూడా వీరిదే. వైద్యారోగ్య శాఖ, పంచాయతీరాజ్ శాఖల మధ్య వీరు నలిగిపోతున్నారు. సమస్యలపై దశల వారీగా ఆందోళనలు నిర్వహించినా ప్రభుత్వం స్పందించకపోవడంతో విజయవాడలో ధర్నాకు ఏపి యునైటెడ్ గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ (యుహెచ్ఎస్ఎ) పిలుపు,నిచ్చింది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

ఉన్మాదంతో వ్యవహరిస్తోంది

- కూటమి ప్రభుత్వంపై వైసిపి అధికార ప్రతినిధి శ్రీనివాసులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వం ఉన్మాదంతో వ్యవహరిస్తోందని వైసిపి అధికార ప్రతినిధి కొరుముట్ల శ్రీనివాసులు ఆరోపించారు. వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ స్టేడియానికి వైఎస్ఆర్ పేరు తొలగించడం అన్యాయమని అన్నారు. ఆయన పేరు కనిపించకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ విగ్రహాలను ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం విశాఖ సమీపంలో అంతర్జాతీయ స్టేడియానికి పెట్టిన పేరును తొలగించేందుకు సిద్ధమయ్యారని వివరించారు.

రాయలసీమ ద్రోహి చంద్రబాబు : తోపుదుర్తి

బాబు నిర్వాకంతోనే రాయలసీమ ఎత్తిపోతలకు బ్రేక్ పడిందని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. సిఎం వల్ల రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ స్కీముపై నీలినీడలు కమ్ముకున్నాయని పేర్కొన్నారు. కేంద్ర సంస్థల ముందు సీమ కష్టాలను వివరించడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. విభజన చట్టం కింద ఎపికి రావాల్సి ఉన్న 101 టిఎంసిల నీటిని వినియోగించుకునేందుకు వైఎస్ జగన్ ముందు చూపుతో రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుడితే దానికి మోకాలడ్డారని విమర్శించారు.

ఎన్‌టిటిపిఎస్‌లో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎన్‌టిటిపిఎస్)లో మంగళవారం అర్థరాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. కోల్ ప్లాంట్ కన్వేయర్ టిపి - 9 4ఎ2 బెల్ట్, సిహెచ్‌పి, స్టేజ్ 1, 2 వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఈ కన్వేయర్ బెల్ట్ 4ఎ2 స్టేజ్-1 యూనిట్లకు బొగ్గును అందజేస్తుంది. ప్రమాద సమయంలో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ప్రమాదాన్ని గమనించిన సిబ్బంది వెంటనే ఎన్‌టిటిపిస్‌లోని అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. వెంటనే రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ సంఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదమూ జరగలేదు. ప్రమాద కారణాలను తెలుసుకొనే పనిలో ఎన్‌టిటిపిఎస్ అధికారులు నిమగ్నమయ్యారు. అగ్ని ప్రమాదం కారణంగా విద్యుదుత్పత్తికి ఎలాంటి అంతరాయమూ కలగలేదని ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ (ఒఅండ్ఎం) ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గంలో స్టేజ్ -1 యూనిట్లకు సరిపడా బొగ్గు సరఫరా చేసినట్లు తెలిపారు. మరమ్మతుల అనంతరం 4ఎ2, టిపి9 కన్వేయర్‌ను మళ్లీ వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు.

సబ్‌స్టేషన్ ఎదుట విద్యుత్ బిల్లులను దహనం చేసి నిరసన తెలుపుతున్న ప్రజలు, సిపిఎం నాయకులు

అదనపు విద్యుత్ భారాలు మోపొద్దు

- సబ్‌స్టేషన్ ఎదుట బిల్లులు దహనం

ప్రజాశక్తి-నెల్లూరు

సర్‌ఛార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై అదనపు భారాలు మోపడాన్ని నిరసిస్తూ నెల్లూరులోని మినీబైపాస్ రోడ్డు వద్దనున్న మిలినీయం సబ్‌స్టేషన్ ఎదుట విద్యుత్తు బిల్లులను దహనం చేసి ప్రజలు, సిపిఎం నాయకులు బుధవారం నిరసన తెలిపారు. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడారు. వైసిపి హయంలో కుదుర్చుకున్న సెకీ ఒప్పందాన్ని ఆనాడు ప్రతిపక్ష హోదాలో ఉన్న టిడిపి తప్పుపట్టిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన అనంతరం అదే ఒప్పందాన్ని సమర్థిస్తూ అసెంబ్లీ సమావేశాల్లో సిఎం చంద్రబాబు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ఒప్పందంలో జరిగిన అక్రమాలపై అదానిని నిందితునిగా అమెరికా చేర్చిందని, ఇవేమీ పట్టించుకోకుండా టిడిపి కూటమి ప్రభుత్వం అదానికి తొత్తుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజల మీద భారాలు వేయకుండా సర్దుబాటు ఛార్జీలన్నీ ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ... వైసిపి ప్రభుత్వ పంథానే ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. అనంతరం విద్యుత్తు బిల్లులను దహనం చేశారు.

ఉపాధ్యాయుల బదిలీ చట్టం ఒక చరిత్ర

ఉపాధ్యాయ బదిలీ క్రమబద్ధీకరణ బిల్లుపై చర్చలో మంత్రి లోకేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉపాధ్యాయ బదిలీ చట్టం ఒక చరిత్ర అని, విద్య, ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ బదిలీల క్రమబద్ధీకరణ బిల్లు-2025ను మంత్రి లోకేష్ శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ బిల్లు ద్వారా కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టిస్తుందని, తమ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని తెలిపారు. ఎపి ఎడ్యుకేషన్ యాక్టు 1982లో లీగల్ అథారిటీ కల్పించారని, 1998లో చంద్రబాబు ప్రభుత్వం జడ్‌పి స్కూల్ అడ్మినిస్ట్రేషన్ మొత్తం సిఇఒ నుండి డిఇఒకు బదిలీ చేశారని తెలిపారు. 2012-15 మధ్య కూడా అనేక సంస్కరణలు, నిబంధనలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. పాయింట్ బేస్ కోరింగ్ వ్యవస్థను అమలు చేసినట్లు చెప్పారు. 2015లో వెబ్‌బేస్డ్ ఆన్‌లైన్ బదిలీ, కౌన్సెలింగ్ సిస్టమ్ తీసుకొచ్చామని, జిల్లా మండల, మున్సిపల్ స్కూల్స్ విషయానికి వస్తే వారికి సొంత మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు. గతంలో అనేక కోర్టు కేసులు, కోర్టు ధిక్కార కేసులు ఉన్నాయని, అందుకే ఏకీకృత చట్టం తీసుకురావాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం అడ్డగోలుగా ఉపాధ్యాయ బదిలీలు చేసిందని, ఎన్నికల సమయంలో 1,100 మంది ఉపాధ్యాయులను ఏకపక్షంగా ట్రాన్స్‌ఫర్ చేస్తే కోర్టు జోక్యం చేసుకుందని వివరించారు. వీటిపై రాజకీయ జోక్యాన్ని నివారించాల్సిన అవసరం, బోధనపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉందని తెలిపారు. కొత్త చట్టంలో 100 శాతం పర్యవేక్షణ ఉంటుందని, గత ప్రభుత్వ మాదిరి ఏకపక్ష నిర్ణయాలు ఉండవని పేర్కొన్నారు. జిఒ 117కు ప్రత్యామ్నాయం తీసుకొచ్చి యాక్టును అమలు చేయాలని భావిస్తున్నట్లు వివరించారు. ప్రమోషన్స్ పారదర్శకంగా చేస్తామని, వీటిపై ఉపాధ్యాయుల అభిప్రాయాలూ తీసుకున్నామని తెలిపారు. 7,735 సలహాలు వచ్చాయని, అవన్నీ పరిగణనలోకి తీసుకున్నాకే ముసాయిదాను రూపొందించినట్లు పేర్కొన్నారు. కర్ణాటక, ఉత్తరాఖండ్, అస్సాంలోనూ టీచర్స్ ట్రాన్స్‌ఫర్ యాక్టు అమల్లో ఉందని వివరించారు. తండాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల నుండి మున్సిపాలిటీల వరకూ విద్యార్థులకు సమర్థమైన ఉపాధ్యాయులను, మెరుగైన విద్య అందించాలనే ఉద్దేశంతోనే యాక్టు చేశామని చెప్పారు. ఐటిడిఎ ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు అదనపు పాయింట్లు ఇచ్చి ప్రోత్సహించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. జూన్ నాటికి సంస్కరణలు పూర్తిచేసి అమల్లోకి తీసుకురావడంతోపాటు డిఎస్‌సి నోటిఫికేషన్ కూడా జారీ చేస్తామని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో పారదర్శకత ముఖ్యమని, గతంలో ఉపాధ్యాయుల నియామకాల్లో బదిలీలు, అవినీతి, అక్రమాలు జరిగాయని తెలిపారు. మంత్రి నారా లోకేష్ తీసుకొచ్చిన చట్టం అత్యంత ముఖ్యమైందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలని కోరారు. బిజెపి ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ.. ఉన్నత విలువలు, ఉన్నత విద్యను అభ్యసించిన వ్యక్తికి విద్యాశాఖ అప్పగించడం ఎపికి మంచిదని అన్నారు. చర్చ అనంతరం శాసనసభ ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించింది.

మండలి నుంచి వైసిపి వాకౌట్

- ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చకు బొత్స పట్టు
- అవకాశం లేదన్న ఛైర్మన్ మోషేన్ రాజు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం సందర్భంగా శాసనమండలిలో గందరగోళం చెలరేగింది. ఈ బిల్లును గురువారం ప్రవేశపెట్టాలని ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ పట్టుబట్టారు. ప్రశ్నోత్తరాలు ముగిసిన తరువాత ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు మండలి ఛైర్మన్ మోషేన్ రాజు అనుమతినిచ్చారు. ఆయన బిల్లు ప్రవేశపెట్టేందుకు సిద్ధం కాగా, ప్రతిపక్ష నాయకులు బొత్స అందుకు అభ్యంతరం వ్యక్తం చేశారు. బుధవారం ఎక్కువ బిల్లులు ఉన్నాయని, ఈ బిల్లును తాము స్టడీ చేయలేదని, అందువల్ల గురువారం ప్రవేశపెట్టాలన్నారు. ద్రవ్య వినిమయ బిల్లుపై ఎటువంటి చర్చ ఉండదని ఛైర్మన్ రూలింగ్ ఇచ్చారు. గతంలో చర్చలు జరిగాయని, ఎన్నోసార్లు చర్చ తరువాతనే చివరి దశలో ఆమోదించే వారని, సమావేశాలకు చివరి రోజున ఎంత సమయం అయినా ఆమోదించడం సహజమని బొత్స అన్నారు. బిఎసిలో బుధవారం బిల్లు ఉంటుందని తమకు చెప్పలేదని, ఒకరోజు అయినా సమయం ఇవ్వరా? అని ప్రశ్నించారు. మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. శాసనసభలో ఆమోదించిన ద్రవ్య వినిమయ బిల్లు ఇక్కడ ప్రవేశపెట్టామని, గత 15 రోజులుగా బడ్జెట్‌పై జరిగిన చర్చలకు సంబంధించిన అంశాలే ఈ బిల్లులో ఉంటాయని వివరణ ఇచ్చారు. బడ్జెట్‌లో జతచేసిన, తొలగించిన అంశాలు ఉంటే వివరించాలని బొత్స కోరగా, ఎటువంటి మార్పులు లేవని పయ్యావుల అన్నారు. ఈ బిల్లుపై మూడు దశల్లో సభ్యులు మాట్లాడవచ్చునని యనమల తెలిపారు. చర్చ గురువారానికి వాయిదా వేయాలని బొత్స కోరితే... ఇందుకు ఛైర్మన్, ఆర్థికశాఖ మంత్రి నిరాకరించారు. వెంటనే సభ నుంచి బొత్సతో పాటు వైసిపి సభ్యులు వాకౌట్ చేశారు. అయితే యనమల సుదీర్ఘ ప్రసంగం తరువాత ఈ బిల్లును ఆర్థికశాఖ మంత్రి కేశవ్ ప్రవేశపెట్టగా సభ ఆమోదించింది.

వైసిపి తీరుపై యనమల ధ్వజం

రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుందని యనమల రామకృష్ణుడు అన్నారు. యువ మంత్రి పయ్యావుల ఎంతో నైపుణ్యంతో బడ్జెట్‌ను రూపకల్పన చేశారన్నారు. ద్రవ్య వినిమయ బిల్లుపై ఐదు నిమిషాలు మాట్లాడతానని ఆయన 40 నిమిషాలు మాట్లాడారు. ఉత్పాదక రంగాలను విస్మరించి అనుత్పాదక వ్యవస్థను ప్రోత్సహించడం వల్ల ఆర్థిక వ్యవస్థ కుదేలైందన్నారు. కొత్తగా పన్నులు వేసే పరిస్థితి లేదని, జిఎస్‌టి వసూళ్లు తగ్గాయని, ప్రస్తుత ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడటానికి మళ్లీ అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చుకోవడంతో పాటు కేంద్రం నుంచి తీసుకున్న రుణాలను రద్దు చేయాలని, మారిటోరియం పెంచాలని కేంద్రాన్ని కోరాలన్నారు. కేంద్ర పథకాలకు గతంలో 70 శాతం కేంద్రం, 30 శాతం రాష్ట్రం భరించేదని, ఇప్పుడు 60-40 చేయడం వల్ల ఈ భారం కూడా మరింత పెరిగిందన్నారు.

దోపిడీకి గురవుతున్నాం

- గిరిజన ఉత్పత్తులను జిసిసి కొనుగోలు చేయడం లేదు
- సిపిఎం నేతల ఎదుట గిరిజనుల ఆవేదన
- కొనసాగుతున్న ప్రజా చైతన్య యాత్రలు

శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలంలోని గ్రామాల్లో పర్యటిస్తున్న సిపిఎం, గిరిజన సంఘం నేతలు

ప్రజాశక్తి-యంత్రాంగం

గిట్టుబాటు ధర రావడంలేదని, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాలు పంపిణీ చేయడంలేదని, రేషన్ కార్డులు, వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయాలని, తాగునీరు, డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని తదితర సమస్యలను సిపిఎం నేతల దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలు బుధవారం పలు జిల్లాల్లో కొనసాగాయి. ఈ సందర్భంగా స్థానిక రైతులు, ప్రజలు పలు సమస్యలను సిపిఎం నేతల ఎదుట ఏకరువు పెట్టారు. గిరిజన ఉత్పత్తులను జిసిసి కొనుగోలు చేయడం లేదని, దోపిడీకి గురవుతున్నామని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పోగొండ రిజర్వాయర్ ఆయకట్టు కింద పంట పొలాలకు సాగునీరు అందించాలని రైతులు తెలిపారు. చెత్త డంపింగ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో అనధికారంగా చెత్త డంపింగ్ చేస్తున్నారని, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని స్థానిక ప్రజలు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. తమ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు.

ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని 57 ఎకరాల అజిత్ సింగ్ నగర్ డిస్నీల్యాండ్ స్థలాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా బృందం దృష్టికి స్థానిక ప్రజలు పలు సమస్యలు తీసుకొచ్చారు. డిస్నీల్యాండ్ లీజు ఏనాడో ముగిసిందని, ఈ స్థలం నిరుపయోగంగా ఉండి చిట్టడవిలా వ్యర్థపదార్థాలతో నిండిపోయిందని, దీంతో చుట్టుపక్కల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని తమ గోడు వెళ్లబోసుకున్నారు. చెత్త డంపింగ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో అనధికారంగా చెత్త డంపింగ్ చేస్తున్నారని, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. ఖాళీగా ఉన్న ఈ స్థలాన్ని ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ డిస్నీలాండ్ స్థలాన్ని కబేళా కోసం వినియోగించే తీర్మానాలను రద్దు చేయాలని, ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలంలోని ఇరపాడుగూడ, కొత్తగూడ, గొట్టుపల్లి, భూతలగూడ, వజ్రపుకొత్తూరు మండలం బెండి తదితర గ్రామాల్లో గిరిజనులు మాట్లాడుతూ.. గిరిజన ఉత్పత్తులను జిసిసి కొనుగోలు చేయడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న దృష్టికి తీసుకొచ్చారు. 21 రకాల గిరిజన ఉత్పత్తులను 2027 వరకు కొనుగోలు చేస్తామని అగ్రిమెంట్ చేసి కొనుగోలు చేయకపోవడంతో, దోపిడీకి గురవుతున్నామని తెలిపారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో చైతన్య యాత్రలు కొనసాగాయి. కర్నూలు నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రధానంగా తాగునీరు, డ్రెయినేజీ, సిమెంట్ రోడ్లు తదితర సమస్యలను ప్రజలు నాయకులు విన్నవించారు. వ్యవసాయ భూములు ఇవ్వాలని, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, వృద్ధులకు పెన్షన్లు మంజూరు తదితర సమస్యలను నంద్యాల జిల్లా రుద్రవరం మండలంలోని కె.కొత్తూరు చెంచు గూడెం, హరినగరం, ఆలమూరులో చెంచులు సిపిఎం నాయకులకు వివరించారు. విశాఖ జిల్లా గాజువాక, ములగాడ, ఆరిలోవ ప్రాంతాల్లోనూ, అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలంలోని పలు గ్రామాల్లోనూ సిపిఎం ప్రజాచైతన్య యాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్లు, తాగునీరు, విద్యుత్ బిల్లులు తదితర సమస్యలను పలువురు సిపిఎం నేతల దృష్టికి తీసుకొచ్చారు. ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలంలోని పోగొండ రిజర్వాయర్ పంట కాలువను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మొడియం నాగమణితో రైతులు మాట్లాడుతూ రిజర్వాయర్ ఆయకట్టు కింద పొలాలకు సాగునీరు అందడంలేదని తెలిపారు. శ్మశాన వాటికల్లో ఆక్రమణలకు గురైందన్నారు. సమస్యల పరిష్కారం కోసం టి.నర్సాపురంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన అంగన్‌వాడీ మృతి

- సిఐటియు నేతల నివాళి
- నేడు అంత్యక్రియలు

ప్రజాశక్తి - పిచ్చాటూరు (తిరుపతి జిల్లా)

అంగన్‌వాడి శ్రీవాణి (ఫైల్‌ఫొటో)

నిర్బంధాలను ఎదుర్కొని విజయవాడలో అంగన్‌వాడీల ఆందోళనకు బయల్దేరి వెళ్లిన అంగన్‌వాడీ టీచర్ శ్రీవాణి బ్రెయిన్ స్ట్రోక్‌తో పది రోజులుగా విజయవాడ, తిరుపతిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందారు. బుధవారం తిరుపతిలో ఆమె మృతి చెందారు. గురువారం సాయంత్రం ఆమె స్వగ్రామమైన పిచ్చాటూరులో అంత్యక్రియలు జరగనున్నట్లు కుటుంబీకులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. తిరుపతి జిల్లా పిచ్చాటూరు అంగన్‌వాడి టీచర్ శ్రీవాణి ఈ నెల 10న సోమవారం రాష్ట్ర యూనియన్ (సిఐటియు) పిలుపు మేరకు విజయవాడ ధర్నా నిమిత్తం వెళ్లారు. అక్కడ బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురై కోమాలోకి చేరుకోవడంతో సహచరులు ఆస్పత్రికి చేర్చారు. తొలుత విజయవాడలో చికిత్స పొందిన ఆమెను తిరుపతి స్విమ్స్‌కు తరలించారు.

పది రోజులుగా శ్రీవాణి శరీరం వైద్యానికి సహకరించకపోవడంతో బుధవారం ఆమె తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆమె మృతికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ప్రభుత్వపరంగా రావాల్సిన రాయితీలు, ప్రోత్సాహకాలు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆమె మృతికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు నివాళి అర్పించారు. శ్రీవాణి భర్త లక్ష్మీపతిరాజుతో పాటు కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీవాణి అంగన్‌వాడి టీచర్‌గా ఉంటూనే, చుట్టుపక్కల గ్రామాల్లోని చిన్న పిల్లలకు రాత్రివేళల్లో పండరిభజన నేర్పించేవారు. ఆమె కుమారుడు గతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.

214 ఉప సర్పంచ్ పదవులకు ఎన్నికలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న పలు పదవులకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. 214 గ్రామ పంచాయతీల్లో ఖాళీగా ఉన్న ఉప సర్పంచులు, మండల పరిషత్‌లలో ఖాళీగా ఉన్న 28 మండల పరిషత్ అధ్యక్షులు, 23 మంది ఉపాధ్యక్షులు, 12 కో-ఆప్షన్ సభ్యులు, కర్నూలు జడ్‌పిలో కో-ఆప్షన్ సభ్యుని పదవికి, కడప జడ్‌పి ఛైర్మన్ పదవికి ఎన్నికలు నిర్వహించనున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీలోపు ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటీసులను స్థానిక సంస్థల సభ్యులకు అందించాలని, 27న ఎన్నికలు నిర్వహించాలని వెల్లడించారు.

21న పోసాని బెయిల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

సినీ నటుడు పోసాని కృష్ణమురళిపై సిఐడి నమోదు చేసిన కేసులో బెయిల్ పిటిషన్‌పై బుధవారం గుంటూరు ఆరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇరుపక్షాల వాదనలు జరిగాయి. పోసాని తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ... ఈ కోర్టు తప్ప అన్ని కోర్టులలో బెయిల్ వచ్చిందని, ఆయన ఆరోగ్య పరిస్థితి బాగోలేదని, మెడికల్ గ్రౌండ్స్‌లో ఆయనకు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. సిఐడి తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపిస్తూ... ఈ సమయంలో బెయిల్ ఇవ్వడం సరికాదని, బెయిల్ పిటిషన్ రద్దు చేయాలని కోరారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి 21వ తేదీకి తీర్పును వాయిదా వేశారు.

వైసిపి పెద్దల నుంచి ప్రాణహాని

- 'హత్య' సినిమాపై ఎస్‌పికి ఫిర్యాదు : సునీల్‌యాదవ్

ప్రజాశక్తి- పులివెందుల టౌన్, కడప ప్రతినిధి

'హత్య' సినిమాలోను తన గురించి, తన తల్లి గురించి వక్రీకరించి తీశారని, వైసిపి పెద్దల నుంచి తనకు ప్రాణహాని ఉందని కడప జిల్లా ఎస్‌పి అశోక్ కుమార్‌కు మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు సునీల్ కుమార్ యాదవ్ ఫిర్యాదు చేశారు. బుధవారం జిల్లా ఎస్‌పి కార్యాలయంలో ఆయనను కలిశారు. 'హత్య' సినిమాలో వివేకాను చంపినది నలుగురు అని చూపించారని, నా తల్లి గురించి అసభ్యంగా చిత్రీకరించారని, వైసిపి పెద్దల నుంచి నాకు ప్రాణహాని ఉంది అని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వానికి చెందిన వారే ఈ సినిమా తీశారని, ప్రాణహాని ఉందని భద్రత కల్పించాలని ఎస్‌పిని కోరానని తెలిపారు. జైల్లో ఉన్నప్పుడు బెదిరించిన వారి పేర్లను ఎస్‌పికి ఇచ్చానని చెప్పారు.

ఆశా వర్కర్ కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేసిన వారిపై చర్యలు

- కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్‌కు ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం, బోరుభద్ర పిహెచ్‌సి పరిధిలోని గెద్దలపాడు గ్రామ ఆశా వర్కర్ మత్తు చంద్రమ్మను విధులకు హాజరుకావద్దని ఒత్తిడి చేస్తూ, ఆమె కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేసి వేధిస్తున్న గ్రామ పెద్దలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు మంగళగిరిలోని కుటుంబ సంక్షేమశాఖ రాష్ట్ర కార్యాలయంలో ఆ శాఖ కమిషనర్ వీరపాండ్యన్‌కు బుధవారం ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి, కోశాధికారి ఎ కమల వినతిపత్రం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబుకు మెయిల్‌లో వినతిపత్రం పంపారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ.. 2014 నుంచి చంద్రమ్మ ఆశావర్కర్‌గా పనిచేస్తున్నారని, ఆమెపై ఇప్పటి వరకు ఎటువంటి ఫిర్యాదులూ లేవని తెలిపారు. ఈ ఆశా పోస్టుకు గెద్దలపాడు గ్రామ పెద్దలు వేలం పెట్టి రెండు లక్షలు నగదు చెల్లించాలని చంద్రమ్మను ఎనిమిది నెలలుగా మానసికంగా వేధిస్తున్నారని చెప్పారు. ఈ నెల 17న విధులకు హాజరుకావద్దని గ్రామ పెద్దలు చంద్రమ్మకు చెప్పడంతో పాటు ఆమె కుటుంబాన్ని గ్రామం నుంచి వెలివేస్తున్నట్లు గ్రామంలో దండోరా వేయించారని తెలిపారు. గ్రామంలో ఎవరూ ఆశా ఇచ్చిన మందులు తీసుకోకూడదని చెప్తూ చంద్రమ్మ విధులు నిర్వహించకుండా అడ్డుకుంటున్నారని వివరించారు. ఆశా వర్కర్ గ్రామంలో విధులు నిర్వహించడానికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని, ఆమె కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు.

స్ట్రాటజిక్ సేల్ నిర్ణయం రద్దు చేయాలి

- స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు ఆపాలి
- ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి
- జెఎసి రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న విశాఖ జిల్లా అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ జగ్గునాయుడు

ప్రజాశక్తి -కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖపట్నం స్టీల్‌ప్లాంటు స్ట్రాటజిక్ సేల్ రద్దు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటించాలని, కాంట్రాక్టు కార్మికుల తొలగింపును ఆపాలని, ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని విశాఖ జిల్లా అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి డిమాండ్ చేసింది. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జిజెఎస్.అచ్యుతరావు అధ్యక్షతన బుధవారం జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో విశాఖ జిల్లా అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల జెఎసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎసి నేతలు ప్రచార క్యాంపెయిన్ కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం సమావేశంలో జెఎసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైస్ చైర్మన్ భోగవిల్లి నాగభూషణం, కన్వీనర్ ఎన్.కనకారావు మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,440 కోట్లు ప్యాకేజీ ఇచ్చి ప్లాంట్‌ను ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్పేందుకు కుట్ర పన్నుతోందన్నారు. ఈ కుట్రను రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన ప్యాకేజీ డబ్బును ప్లాంటు ఉత్పత్తికి, యంత్రాలకు, ముడి సరుకులకు, కార్మికుల జీతభత్యాలకు చెల్లించకుండా రూ.1140 కోట్లు బ్యాంకు అప్పులు చెల్లించారన్నారు. రూ.500 కోట్లు జిఎస్‌టి పేరుతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుందని తెలిపారు. రూ.6700 కోట్లు ఇతర అప్పులు తీర్చారన్నారు. చివరకు రూ.3 వేల కోట్లు మాత్రమే మిగిలాయని పేర్కొన్నారు. ఈ నిధులకు కూడా పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులను తొలగించాలని, పూర్తి ఉత్పత్తి రాబట్టాలని షరతులు పెట్టారని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో 1100 మంది పర్మినెంట్ కార్మికులను విఆర్‌ఎస్ పేరుతో ఇంటికి పంపుతున్నారన్నారు. 5400 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించేందుకు సిద్ధపడ్డారని, ఇప్పటికే 960 మంది పాసులు రెన్యువల్ చేయకుండా విధులకు హాజరుకానీయకుండా నిలిపివేశారని తెలిపారు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలర్ మిట్టల్ కంపెనీకి సొంత గనులు కేటాయించాలని మోడీని సిఎం చంద్రబాబు అడగడం చూస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై ఆయనకు ఉన్న ప్రేమ ఏమిటో అర్థం అవుతోందన్నారు. స్టీల్ ప్లాంట్‌పై మోడీ ప్రభుత్వ కుట్రలను ప్రజలందరికీ తెలిసేలా ఈ నెల 20వ తేదీ నుంచి అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పరిశ్రమలు, బస్టాండ్‌లు, బజారులు, ప్రజలు నివసించే ప్రాంతాలలో కరపత్రాలు పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ అఖిలపక్ష కార్మిక ప్రజా సంఘాల జెఎసి ఏర్పడి నాలుగేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఏప్రిల్ 1న జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శిబిరంలో మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, ప్రభుత్వ రంగ పరిశ్రమల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూసి వెంకటరావు, సిఎఫ్‌టియుఐ నాయకులు సురేష్, రమణ, లక్ష్మి, హెచ్‌ఎంఎస్ నాయకులు ఉరుకూటి అప్పారావు, సుహాసిని, స్టీల్‌ప్లాంట్ అఖిల పక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు నమ్మి రమణ, వివి.రమణ, వంశీకృష్ణ, జి.రమణ, జివిఎంసి యూనియన్ అధ్యక్షులు టి.నూకరాజు, శ్రామిక మహిళా నాయకులు పి.మణి, ఎ.సీతాలక్ష్మి, విఎమ్‌ఆర్‌డిఎ యూనియన్ నాయకులు వి.కృష్ణారావు, ముఠా కార్మిక సంఘం నాయకులు ఎం.సుబ్బారావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.సంతోష్, హాస్పిటల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు వై.రాజు, విశాఖ పోర్ట్, డాక్ యూనియన్ నాయకులు కె.సత్యనారాయణ, మత్స్యకార కార్మిక సంఘం నాయకులు కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి రిలీఫ్ సర్టిఫికెటు అందజేస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

వెట్టి చాకిరి నుంచి 33 మందికి విముక్తి

- బాధితులకు రిలీఫ్ సర్టిఫికెట్లు అందజేసిన కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లాకు చెందిన ఏడు కుటుంబాల వారికి వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగింది. అన్ని విధాలా అండగా ఉంటామని వారికి ప్రకాశం జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పిస్తూ బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో బాధితులకు రిలీఫ్ సర్టిఫికెట్లను కలెక్టర్ తమీమ్ అన్సారియా అందించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలంలోని ఆలూరు, ఈతముక్కల గ్రామాలకు చెందిన ఏడు కుటుంబాలు పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలో జామాయిల్ తోటల్లో పనికి వెళ్లాయి. వారి అమాయకత్వాన్ని, అవసరాన్ని, పేదరికాన్ని అవకాశంగా చేసుకున్న యజమాని వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. గర్భిణులు, బాలింతలతోనూ బలవంతంగా పని చేయిస్తున్నట్లు యానాది సంఘాల మహా కూటమి, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ, ఇతర సంబంధిత శాఖల అధికారులు రంగంలోకి దిగి ఏడు కుటుంబాల్లోని మొత్తం 33 మందికి విముక్తి కల్పించారు. వారిని ఒంగోలుకు తీసుకువచ్చారు. రిలీఫ్ సర్టిఫికెట్లతో పాటు మిఠాయిలు, దుస్తులు, ఇతర వంట సరుకులను జిల్లా కలెక్టర్ అందించారు. చట్ట ప్రకారం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించడంతో పాటు జీవనోపాధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అమానవీయ స్థితిలో ఉన్న తమకు స్వేచ్ఛ కల్పించిన కలెక్టర్‌కు బాధితులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్‌డిఒ కె.లక్ష్మీ ప్రసన్న, డిఎస్ఒ పద్మశ్రీ, పౌర సరఫరాల సంస్థ డిఎం వరలక్ష్మి, కొత్తపట్నం తహశీల్దార్ పిన్నిక మధుసూదనరావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆర్.సునీల్ కుమార్ (సార్డ్స్), శ్యామ్, పాషా, డేవిడ్ (ఐజెఎం), ఇతర అధికారులు పాల్గొన్నారు.

అన్న ప్రసాద కేంద్రంలో అదనపు ఇఒ తనిఖీలు

ప్రజాశక్తి - తిరుమల

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమలలో 20, 21 తేదీల్లో పర్యటించనున్న నేపథ్యంలో టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి బుధవారం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిటిడి విజిలెన్స్, ఇంజనీరింగ్, గార్డెన్, అన్న ప్రసాదం అధికారులతో ముఖ్యమంత్రి పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. అనంతరం అన్న ప్రసాదం నాణ్యత, రుచిపై యాత్రికులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒ రాజేంద్ర, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, డిప్యూటీ ఇఇ వేణు గోపాల్, విజిఒలు శ్రీ రామ్ కుమార్, సురేంద్ర, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రి పాల్గొన్నారు.

ఎంఎస్‌ఎంఇ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

వర్క్‌షాపులో మాట్లాడుతున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ఎంఎస్‌ఎంఇ రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఎంఎస్‌ఎంఇ, ఎస్ఇఆర్‌పి ఎన్‌ఆర్‌ఐ సాధికారత, సంబంధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సూక్ష్మ, చిన్న మధ్య తరహా సంస్థల (ఎంఎస్‌ఎంఇ) ఎదుగుదల, ఆవిష్కరణల ప్రోత్సాహం కోసం 'ఎగుమతికి ఎంఎస్‌ఎంఇలకు సాధికారత -అభివృద్ధి, ఆవిష్కరణల దిశగా" వర్క్‌షాప్‌ను విశాఖపట్నం నోవాటెల్ హోటల్‌లో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి కొండపల్లి హాజరై మాట్లాడుతూ ఎంఎస్‌ఎంఇ రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఎంఎస్‌ఎంఇలు రాష్ట్రంలో ఉపాధి పెంపుదల, ఆర్థిక వృద్ధికి మూలస్తంభాలు అని అభివర్ణించారు. స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్‌లో ఎంఎస్‌ఎంఇ రంగాన్ని మెరుగుపరిచేందుకు పది కీలక సూత్రాలను రూపొందించినట్లు తెలిపారు. 2001లో రాష్ట్రంలో సింగిల్ విండో యాక్ట్ ప్రవేశపెట్టి పారిశ్రామిక అనుమతుల సరళీకరణకు పునాది వేశామని, అప్పటి నుంచి దీన్ని పటిష్టంగా కొనసాగిస్తున్నామని వివరించారు. రాష్ట్రం ఇజి అఫ్ డూయింగ్ బిజినెస్‌లో స్థిరంగా నంబర్ వన్ స్థానాన్ని కలిగి ఉందని, ఇది పారిశ్రామిక రంగానికి అనుకూల వాతావరణాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. 2023-24లో రాష్ట్రం నుంచి రూ.1,63,000 కోట్ల ఎగుమతులు జరిగాయని, ఉత్పత్తి ప్రామాణీకరణ ద్వారా ఎగుమతులను మరింతగా పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ 2047 డాక్యుమెంట్ రూపకల్పనలో ఆంధ్రప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణాంధ్ర 2047 ద్వారా గ్రామ స్థాయి నుంచి పారిశ్రామిక ప్రగతికి అవసరమైన వ్యూహాలను రూపొందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ సీనియర్ అడ్వైజర్ సంజీత్ సింగ్, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్, ఎపి ఎంఎస్‌ఎంఇ డిసి చైర్మన్ శివశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

11 కేజీల గంజాయి స్వాధీనం

- ఆరుగురు యువకుల అరెస్ట్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో 11 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. నిడదవోలు సిఐ పివిజి తిలక్ బుధవారం మీడియాకు తెలిపిన వివరాల మేరకు.. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్‌పి డి నరసింహకిషోర్ ఆదేశాలతో కొవ్వూరు డిఎస్‌పి దేవకుమార్ పర్యవేక్షణలో మంగళవారం నిడదవోలు పట్టణ శివారు వైఎస్‌ఆర్ కాలనీలో దాడులు నిర్వహించారు. మానే గాంధీ పొలంలోని పంపు షెడ్ వద్ద గంజాయితో ఆరుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 55,225 విలువైన 11 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిడదవోలు కుమ్మర వీధికి చెందిన దాసరి పృథ్వీవెంకటసాయినితీష్, జగనన్న కాలనీకి చెందిన గడిచుకోట భానుప్రకాష్, చర్చిపేటకు చెందిన అక్కాబత్తుల బాలు, సింగవరం గ్రామానికి చెందిన మద్దాల భానుప్రకాష్, తిమ్మరాజు పాలేనికి చెందిన పడాల భాగ్యశివ సుబ్రహ్మణ్యం, నిడదవోలు వైఎస్‌ఆర్ కాలనీకి చెందిన మైనర్‌ను అరెస్టు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు. నిషేదిత మత్తు పదార్థాలు అమ్మినా, కలిగి ఉన్నా, రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ జిఎస్‌ఆర్‌కె పరమహంస, సిబ్బంది పాల్గొన్నారు.

'పెద్దాయనా' బిల్లు కట్టొద్దు

- స్మార్ట్ మీటర్ తీసేస్తాం
- 'ప్రజాశక్తి' కథనానికి 'స్పందన'

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'పెద్దాయనా.. నీకు వచ్చిన కరెంట్ బిల్లు రూ.30,356 కట్టొద్దు.. యూనిట్లు చెక్‌చేసి, మరో బిల్లు ఇస్తాం. అప్పుడు ఎంత వస్తుందో అంతే కట్టు.. స్మార్ట్ మీటర్ తీసేస్తాం' అని చంద్రాచారికి డిస్కం అధికారులు హామీ ఇచ్చారు. బుధవారం తెల్లవారుజామునే వారు ఆయన షాపు వద్దకు వచ్చారు. ఎడిఇ శంకరయ్య, పుత్తూరు డిఇ దేవ ఆశీర్వాదం, కుప్పంబాదూరు ఎఇ గిరిలతో పాటు మరో ఐదుగురు అధికారులు వచ్చారు. బుధవారం తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం చుట్టుగుంట రామాపురం గ్రామానికి చెందిన వి.చంద్రాచారి షాపునకు అధికంగా బిల్లు వచ్చిన సంగతి తెలిసిందే. మీటర్ రీడింగ్ తీసిన వ్యక్తిని ఆ షాపు వద్దకు అధికారులు పిలిపించారు. ఆన్‌లైన్‌లో బిల్లు పంపించడం ఏంటి? ఎంత యూనిట్లు వాడారో ఒరిజినల్ బిల్లు చేతికి ఇవ్వాలి కదా?

చంద్రాచారి

మీరు చేసిన తప్పిదానికి మేం సమాధానం చెప్పుకోవాల్సి వస్తోంది? అంటూ కిందిస్థాయి ఉద్యోగులపై డిస్కం అధికారులు సీరియస్ అయ్యారు. 'పేద వృత్తిదారుడికి స్మార్ట్ వాత' అనే శీర్షికతో బుధవారం 'ప్రజాశక్తి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి డిస్కం అధికారులు పై విధంగా స్పందించారు. స్మార్ట్ మీటర్ తీసేస్తామని వినియోగదారుడికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 'ప్రజాశక్తి'తో ఎఇ గిరి మాట్లాడుతూ.. తాము మీటర్‌ను పరిశీలించామని, బిల్లింగ్ చేయడంలో పొరబాటు జరిగిందని, యూనిట్లు లెక్కించి చూస్తే రూ.1566 బిల్లు వచ్చిందని, సవరించి చంద్రాచారి వద్ద బిల్లు కట్టించుకుంటామని తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూసుకుంటామని తెలిపారు.

మెట్రో ప్రాజెక్టు ప్లానుకు కేంద్రం నిధులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖపట్నం, విజయవాడలో చేపట్టనున్న మెట్రో ప్రాజెక్టు ప్లాను కోసం కేంద్రం నిధులు విడుదల చేసింది. గతంలో రెండు ప్రాజెక్టులకు ఇచ్చిన మొబిలిటీ గడువు ముగియడంతో మరోసారి ప్లాను రూపొందించాలని సెంట్రల్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం కోరింది. దీనికోసం ఇప్పటికే మెట్రో రైల్ కార్పొరేషన్ టెండర్లను ఆహ్వానించి కన్సల్టెన్సీని నియమించింది. విశాఖ ప్లాను కోసం రూ.84.47 లక్షలు, విజయవాడ ప్లాను కోసం రూ.81.68 లక్షలు విడుదల చేసింది.

పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట

- అశోక్ లేల్యాండ్ ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి లోకేశ్

ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి లోకేష్

ప్రజాశక్తి-గన్నవరం (కృష్ణా జిల్లా)

అమరావతిలో ప్రారంభమైన తొలి ఆటోమొబైల్ ప్లాంట్‌గా అశోక్ లేల్యాండ్ నిలిచిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లి పారిశ్రామికవాడలో అశోక్ లేల్యాండ్ బస్సు బాడీ బిల్డింగ్ ప్లాంట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌ను పరిశీలించి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన సభలో లోకేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఒక విజన్‌తో ప్రపంచంలోని అనేక పెద్ద కంపెనీలను ఇక్కడకు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. అశోక్ లేల్యాండ్ ప్రపంచంలో బస్సుల ఉత్పత్తిలో నాలుగో స్థానంలో ఉందని తెలిపారు. అమరావతిలో ప్రారంభమైన తొలి ఆటోమొబైల్ ప్లాంట్‌గా అశోక్ లేల్యాండ్ నిలిచిందన్నారు. మల్లవల్లి పారిశ్రామికవాడలోని 75 ఎకరాల్లో ఈ ప్లాంట్ విస్తరించి ఉందన్నారు. ఈ ప్లాంట్‌లో ఎలక్ట్రిక్, డీజిల్ బస్సుల బాడీ బిల్డింగ్ యూనిట్ ఏర్పాటు చేశారని, ఈ ప్లాంట్ ఏడాదికి 2400 బస్సుల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉందని తెలిపారు. ఈ యూనిట్ ద్వారా ఫేజ్-1లో 600 మందికి, ఫేజ్-2లో 1200 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో 90 రోజుల్లోనే ప్లాంట్‌ను ప్రారంభించిన అశోక్ లేలాండ్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, చింతమనేని ప్రభాకర్, అశోక్ లేల్యాండ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అగంతకుని దుశ్చర్య

- కళ్లంలో ఆరబోసిన మిర్చికి నిప్పు

ప్రజాశక్తి కారంపూడి (పల్నాడు జిల్లా)

బూడిదైన మిర్చి పంట

కళ్లంలో ఆరబోసిన మిర్చి పంటను దుండగులు దహనం చేసిన ఘటన పల్నాడు జిల్లా కారంపూడి మండలం లక్ష్మీపురం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీపురం గ్రామానికి చెందిన వజ్రాల సురేష్‌రెడ్డి ఐదెకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని మిర్చి సాగు చేశారు. పంట సాగు కోసం ఎకరానికి రూ.లక్ష వరకు ఖర్చు చేశారు.

తొలి కోత పంట 35 క్వింటాళ్లను కోల్డ్ స్టోరేజీలో నిల్వ చేశారు. రెండో కోత కింద వచ్చిన 50 క్వింటాళ్ల పంటను పొలంలోనే రాసిగా ఆరబోశారు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ఆ పంటకు నిప్పు పెట్టారు. అటుగా వెళ్తున్న వారు మంటలను గమనించి రైతు సురేష్‌రెడ్డికి సమాచారం అందించారు. ఆయన ఘటనా స్థలానికి చేరుకునే సరికి పంట మొత్తం బూడిదపాలైంది. పంట కోత కూలికే రూ.లక్షన్నర వరకు ఖర్చయిందని, బూడిదైన పంట రూ.5 లక్షల వరకూ ఉంటుందని బాధిత కౌలు రైతు వాపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కొత్త ఎంజి కామెట్ ఇవి 2025 ఆవిష్కరణ

న్యూఢిల్లీ : కార్ల తయారీ కంపెనీ జెఎస్‌డబ్ల్యు, ఎంజి మోటార్ ఇండియా బుధవారం తన సరికొత్త కామెట్ ఎలక్ట్రిక్ కార్ 2025 ఎడిషన్‌ను ఆవిష్కరించింది. దీని ఎక్స్‌షోరూం ధరను రూ.4.99 లక్షలుగా నిర్ణయించింది. బ్యాటరీ యాజ్ ఏ సర్వీస్ ఆప్షన్ కలిగిన ఈ కారు బ్యాటరీకి కిలోమీటర్‌కు రూ.2.5 చొప్పున అద్దె రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఎక్సైట్, ఎక్సైట్ ఎఫ్‌పి (ఫాస్ట్ ఛార్జింగ్) వేరియంట్‌ల్లో కొత్తగా పార్కింగ్ కెమెరా, పవర్ ఫోల్డింగ్ ఒఆర్‌ఎం ఫీచర్లను కలిగి ఉంది. సింగిల్ ఛార్జ్‌తో 230 కిలోమీటర్ల దూరం ప్రయాణించొచ్చని ఆ కంపెనీ తెలిపింది.

అందుబాటులోకి ఒప్పో రెనో 13 5జి స్మార్ట్‌ఫోన్

న్యూఢిల్లీ : ఒప్పో ఇండియా ఇటీవల ఆవిష్కరించిన ఒప్పో స్కైలైన్ బ్లూ వేరియంట్ రెనో 5జి స్మార్ట్‌ఫోన్‌ను గురువారం నుంచి మార్కెట్లోకి అందుబాటులోకి తెస్తోన్నట్లు ఆ కంపెనీ ప్రకటించింది. దేశంలోని అన్ని ప్రముఖ రిటైల్ అవుట్‌లెట్‌లు, ఒప్పో ఇ-స్టోర్, ఫ్లిప్‌కార్ట్‌లో ఇది లభ్యం కానుందని వెల్లడించింది. 12జిబి ర్యామ్, 512 జిబి స్టోరేజ్ ధరను రూ.43,999గా, 8జిబి, 256జిబి వేరియంట్ ధరను రూ.39,999గా ప్రకటించింది. ఇందులో 50ఎంపి, 8ఎంపి, 2ఎంపి కెమెరాలను ఉపయోగించింది.

ధర్నా చేస్తున్న వార్వా, నివాస్ సభ్యులు

ఆస్తి విలువ ఆధారిత పన్ను రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఆస్తి విలువ ఆధారిత పన్ను రద్దు చేయాలని, అపార్ట్‌మెంట్ వాసుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద వార్వా, నివాస్ ఆధ్వర్యాన బుధవారం ధర్నా నిర్వహించారు. ధర్నాను నాగార్జున యూనివర్సిటీ పూర్వపు వైస్ ఛాన్సలర్ వి.బాలమోహన్‌దాస్ ప్రారంభించి మాట్లాడుతూ.. ఐదేళ్లకోసారి అద్దె విలువపై లెక్కించి పెంచాల్సిన ఇంటిపన్ను, క్యాపిటల్ విలువ ఆధారంగా రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెనాల్టీలతో లెక్కించి ఏటా పెంచడాన్ని అపార్ట్‌మెంటులు, కాలనీ వాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. వార్వా, నివాస్ అధ్యక్ష, కార్యదర్శులు పిట్టా నారాయణమూర్తి, బిబి.గణేష్ మాట్లాడుతూ.. విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు, ప్రీపెయిడ్ రీఛార్జ్, పీక్ సమయం, నాన్ పీక్ సమయాల్లో భిన్న రేట్లలో విద్యుత్ బిల్లులు వసూలు చేసి ఆదానికి అప్పగించే విధానాన్ని ఖండించారు. విశాఖ పోర్టు ట్రస్ట్ ఆస్తులు ప్రయివేటుపరం చేయరాదని, గంగవరం అదానీ పోర్టు వాయు కాలుష్యాన్ని అరికట్టాలని, 24/7 అంటూ అమృత స్కీం పేరుతో నీటి మీటర్లు బిగించి, ఛార్జీలు పెంచరాదని డిమాండ్ చేశారు.

22ఎ భూముల సమస్యను పరిష్కరించాలని కోరారు. హనుమంతవాక, మద్దిలపాలెం, షీలానగర్, పాత గాజువాక, కొత్త గాజువాక తదితర ముఖ్యమైన జంక్షన్లలో ఫ్లై ఓవర్లు, సబ్ వేలు నిర్మించాలని, పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, సర్వీస్ రోడ్డులు, ఫుట్‌పాత్‌లు నిర్మించాలని కోరారు. ధర్నా అనంతరం, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఆస్తిపన్ను రద్దు చేసి, అద్దె ఆధారిత ఇంటిపన్ను పునరుద్ధరించాలని కోరుతూ నగర మేయర్‌కు వినతి పత్రాలను అందజేశారు.

'దీక్ష'ను కొనసాగిస్తాం : వెటర్నరీ విద్యార్థులు

- మెడికల్ స్టూడెంట్స్‌తో సమానంగా స్టయిఫండ్ ఇవ్వాలి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

మెడికల్ విద్యార్థులతో సమానంగా స్టయిఫండ్ ఇవ్వాలని కోరుతూ గత 48 రోజులుగా శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విద్యార్థులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పొదలకూరు, ప్రొద్దుటూరు, గన్నవరం తదితర ప్రాంతాల్లో దీక్షలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లను కలిసి తమ గోడు వినిపించారు. పలు దఫాలుగా చర్చలు జరిగాయి. వారి ఆందోళనకు స్పందించిన ప్రభుత్వం అండర్ గ్రాడ్యుయేట్లకు రూ. ఏడు వేల నుంచి రూ. 10,500, పీజీ విద్యార్థులకు రూ. తొమ్మిది వేల నుంచి రూ. 13,500, పిహెచ్‌డి స్టూడెంట్లకు రూ. పది వేల నుంచి రూ. 15 వేలకు పెంచుతూ జిఒ జారీ చేసింది. తమకూ మెడికల్ విద్యార్థులతో సమానంగా స్టయిఫండ్ ఇచ్చేంత వరకూ ఆందోళన విరమించేది లేదని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ విద్యార్థుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పురుషోత్తం, పవన్‌నాయక్ 'ప్రజాశక్తి'కి తెలిపారు.

భారత వృద్ధి 6.5 శాతమే..! : ఫిచ్ అంచనా

న్యూఢిల్లీ : వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో భారత వృద్ధి రేటు 6.5 శాతానికే పరిమితం కావొచ్చని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ ఫిచ్ అంచనా వేసింది. ప్రస్తుత 2024-25లో 6.3 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. 2026-27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. అమెరికా వాణిజ్య విధానాలు ప్రధాన సవాళ్లుగా నిలువనున్నాయని పేర్కొంది. వినియోగదారుల విశ్వాసం తగ్గిందని పేర్కొంది. దీంతో వాహన అమ్మకాల్లో తగ్గుదల చోటు చేసుకుంటున్న విషయాన్ని ఫిచ్ గుర్తు చేసింది. 2024-25లో భారత జిడిపి 6.4 శాతానికి పరిమితం కావొచ్చని ఇటీవల ఎన్ఎస్ఒ అంచనా వేసింది. ఇది నాలుగేళ్లలోనే అత్యంత కనిష్ట స్థాయి. ఇంతక్రితం 2023-24లో జిడిపి 8.2 శాతం పెరిగింది. 2024-25లో 6.6 శాతం వృద్ధి ఉండొచ్చని ఆర్‌బిఐ ఇటీవల అంచనా వేసింది. దీంతో పోల్చితే ఫిచ్ తాజా అంచనాలు మరింత ఆందోళన కలిగించే అంశం. ఆర్థిక వ్యవస్థలోని మందగమనం ఆర్థిక కార్యకలాపాలను దెబ్బతీయనుందని స్పష్టమవుతోంది.

సంపాదకీయం

విజ్ఞానశాస్త్ర విజయం

అనుకోని పరిస్థితుల్లో అంతరిక్షంలో చిక్కుకుపోయిన సునీత విలియమ్స్‌తో పాటు, ఆమె సహచర వ్యోమగామి బుచ్ విల్మోర్ క్షేమంగా భూమికి తిరిగిరావడం విజ్ఞానశాస్త్రం సాధించిన మరో విజయం! కేవలం ఎనిమిది రోజుల పరిశోధనల కోసం గత ఏడాది జూన్ ఐదున అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కు వెళ్లిన సునీత, విల్మోర్‌లు అనూహ్యంగా 286 రోజుల పాటు అక్కడే ఉండాల్సి వచ్చింది. సొంత ఊరికి, అయిన వారికి ఆ మాట కొస్తే భూగోళానికే దూరంగా ఇంత సుదర్ఘీకాలం ఉండటమంటే మామూలు విషయం కాదు! నాలుగైదు రోజులు ఇంటికి దూరంగా గడపడమంటేనే మనలో చాలా మంది విలవిలలాడిపోతారు. అటువంటిది, ఎప్పుడు తిరిగివస్తారో, అసలు తిరిగి వస్తారో రారో తెలియని స్థితి! ఈ సందిగ్ధత, గందరగోళం మనకే కాదు, భూమికి సుదూరంగా ఎక్కడో అంతరిక్ష కేంద్రంలో ఉన్న సునీత, విల్మోర్‌లకు కూడా తెలుసు! కానీ, వారు ఏ నాడూ తమ మనోధైర్యాన్ని కోల్పోలేదు. అంతరిక్షంలో ఉండిపోయిన ఈ తొమ్మిది నెలల ఈ కాలంలో దిగులుతో కూర్చుండి పోలేదు. భావి తరాలకు ఉపయోగపడే ఎన్నో ప్రయోగాలను నిర్వహించారు. సునీత 900 గంటల పాటు అంతరిక్షంలో శాస్త్రీయ పరిశోధనలు చేశారు. ఈ క్రమంలో 62 గంటలకు పైగా స్పేస్ వాక్ చేసి ఆ ఘనత సాధించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించారు. తమను తిరిగి తీసుకురావడానికి భూమిమీద ఉన్న సహచరులు చేస్తున్న ప్రయత్నాల పట్ల, విజ్ఞానశాస్త్రం పట్ల వారికున్న తిరుగులేని నమ్మకమే దీనికి కారణం.

నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం 2024 జూన్ ఏడాది 13,14 తేదీల్లో వారు భూమికి తిరుగు ప్రయాణం కట్టాల్సి ఉంది. అయితే, వీరిని అంతరిక్ష కేంద్రానికి తీసుకువెళ్లిన వ్యోమనౌక 'స్టార్ లైనర్'లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారిని అదే వాహనంలో వెనక్కి తీసుకురావడం ప్రమాదకరమని నాసా భావించింది. అప్పటి నుండి ఎన్నో అవాంతరాలు! అంతా సిద్ధమైంది, ఈ సారి రావడం ఖాయమని అనుకునేలోగా మరో కొత్త సమస్య! దీంతో ఎప్పటికప్పుడు వారి తిరుగు ప్రయాణం వాయిదా పడేది! ఈ అవాంతరాలన్నీ దాటుకుని ఎట్టకేలకు బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు అమెరికాలోని సముద్ర జలాల్లో వారు క్షేమంగా దిగడంతో ప్రపంచమంతా హర్షాతిరేకాలు వ్యక్తమైనాయి. అంతరిక్ష కేంద్రానికి అనుసంధానమైన డ్రాగన్ వ్యోమనౌకలో వారు కూర్చున్న నిమిషం నుండి భూమి మీదకు క్షేమంగా చేరుకున్న చివరి క్షణం వరకు ప్రతి అంశాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజానీకం ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించగలగడం అపూర్వం! భూ వాతావరణంలోకి వ్యోమనౌక ప్రవేశించిన సమయంలో ఉత్పన్నమైన 1,650 డిగ్రీల ఉష్ణోగ్రత, ప్లాస్మా పేరుకుపోవడం, కొద్దిసేపు కమ్యూనికేషన్ వ్యవస్థ స్థంభించిపోవడం, కొన్ని నిమిషాల పాటు ఏం జరుగుతుందో అర్ధంకాని ఉత్కంఠ, వీటన్నింటిని ఛేదిస్తూ రేడియోలో వినిపించిన కమాండర్ నిక్‌హేగ్ గొంతు, దీంతో కమాండ్ సెంటర్‌లో నెలకొన్న ఆనందం, చివరకు వ్యోమగాములు క్షేమంగా భూమికి చేరడాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజలను వీక్షించేలా చేయగలిగింది మాయలు, మంత్రాలు కాదు! కేవలం విజ్ఞానశాస్త్రం మాత్రమే! దానిని మరింత ముందుకు తీసుకెళ్లి భావితరాలకు అందించే క్రమంలో ఎదురైన ఆటంకాన్ని సునీత, విల్మోర్‌లు ఇతర శాస్త్రవేత్తల సహకారంతో సమర్ధంగా ఎదుర్కొన్న తీరుకు జేజేలు!

భూమి గుండ్రంగా ఉందన్న వాస్తవాన్ని చెప్పినందుకు గెలీలియో అనుభవించిన శిక్ష, వ్యాధుల నివారణ పరిశోధనల్లో భాగంగా తన శరీరాన్నే ప్రయోగశాలగా మార్చిన లూయిపాశ్చర్ తెగువ నుండి, నిన్న మొన్నటి కరోనా సంక్షోభ నివారణ పోరు వరకు మానవాళి పురోగమనంలో సమిధలుగా మారిన విజ్ఞానశాస్త్ర యోధులను ఎందరిని చెప్పగలం! సుదర్ఘ ప్రయాణంలో మానవాళి అధిగమించిన మైలు రాళ్లను ఎన్నని లెక్కపెట్టగలం! అనంతమైన విశ్వాంతరాళపు నిగూఢ రహస్యాలను తెలుసుకొవాలన్న ఆకాంక్ష అనాదిగా ఉన్నదే. శాస్త్ర విజ్ఞానం మాత్రమే అందుకు దారి చూపగలుగుతుంది. విజ్ఞాన తృష్ణ మెండుగా ఉన్న వారు మాత్రమే ముందుకొచ్చి ఎన్ని వైఫల్యాలు ఎదురైనా లెక్క చేయకుండా తమ అన్వేషణ కొనసాగిస్తారు. అందుకే. వారు ఆధునిక సమాజపు వైతాళికులు.

సమాజాన్ని ముందుకు నడిపించింది అని చెప్పగల మూఢ విశ్వాసం ఒక్కటంటే ఒక్కటి కూడా లేదు. కానీ మన కళ్ల ముందు విజ్ఞానశాస్త్రం సాధించిన విజయాలను కూడా మూఢ విశ్వాసాలతో ముడిపెట్టడం ఆందోళనకరం! మానవాళిని మూఢత్వం వైపు, అంధకారం వైపు మళ్లించే ఆ తరహా కుట్రలు, కుయుక్తుల పట్ల అప్రమత్తంగా ఉండటం ప్రతి ఒక్కరి కర్తవ్యం.

మహనీయుల మాట

పిల్లల ఇష్టంతోనూ, వారి మేధస్సుతోనూ, వారిలో పెరుగుతున్న చైతన్యంతోనూ సంబంధం లేకుండా వారిపై ఒక ముందస్తు లక్ష్యాన్ని రుద్దే విధంగా పాఠశాలలు వుండకూడదు. పాఠశాలల్లో వారికి స్వేచ్ఛ వుండాలి. స్వేచ్ఛగా సృజన చేసే అవకాశం వుండాలి. అంతేగాని అవి బానిసత్వంతో కూడిన, యాంత్రికమైన ఖచ్చిత లక్ష్యాలు సాధించే విధంగా వుండకూడదు.

- ఆంటోనియో గ్రాంసీ,
ఇటాలియన్ మార్క్సిస్టు తత్వవేత్త.

వ్యాఖ్య

ఊరి బడిని కాపాడుకుందాం

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవలసింది ప్రభుత్వ ఉపాధ్యాయులే. విద్యా రంగ సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయుల హక్కులను కాపాడుకోవడానికి 'పోరు బాట' కొనసాగిస్తూనే...ప్రభుత్వ బడి పట్ల తల్లిదండ్రులకు, సమాజానికి నమ్మకాన్ని కలిగించాలి. ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్చేందుకోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి. ప్రభుత్వ బడిలో చేరిన ప్రతి బిడ్డకు కనీస సామర్థ్యాలు పొందడానికి ఉపాధ్యాయులు బాధ్యతతో బోధన చేయాలి. అవసరమైతే పాఠశాల సమయానికి అదనంగా ఒక గంట విద్యార్థుల కోసం కేటాయించాలి. ప్రభుత్వ పాఠశాల ద్వారానే నైతిక విలువలు, రాజ్యాంగ విలువలు రక్షించబడతాయి. తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఊరి బడిని కాపాడుకుందాం.

ఎన్. వెంకటేశ్వర్లు

ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యా రంగంలో సంస్కరణలు ప్రవేశ పెట్టడం సర్వసాధారణం అయింది. ముందు క్లస్టర్ పాఠశాల వ్యవస్థను తెచ్చారు. మొత్తం ప్రాథమికోన్నత పాఠశాలలను మూసివేసేందుకు ప్రయత్నం చేశారు. 2017లో విద్యారంగంలోకి వ్యాపార రంగంలో ఉన్న ఎఫ్.ఐ.సి.సి.ఐ అనే సంస్థను ప్రవేశ పెట్టడానికి కూడా ప్రయత్నించారు. ఈ నేపథ్యంలోనే 2020లో కరోనా వచ్చింది. ఈ కాలంలోనే కనీసం చర్చ లేకుండానే కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా జాతీయ విద్యావిధానం-2020 ప్రవేశపెట్టింది.

5,8 తరగతిలో పరీక్షలు, వృత్తి విద్యా కోర్సులు, ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రోత్సాహం, నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సు ఇవన్నీ ముందుకు వచ్చాయి. దీన్ని అమలు చేయడానికి చాలా రాష్ట్రాలు తటపటాయిస్తుండగా వైసిపి ప్రభుత్వం ఈ సంస్కరణ అమలు చేస్తూనే, ప్రపంచ బ్యాంక్ నుంచి రూ.1876 కోట్లు అప్పు తెచ్చుకుని 'సాల్ట్' పథకాన్ని ముందుకు తెచ్చింది. సర్క్యులర్ 172ని విడుదల చేసింది. దానికి కొనసాగింపుగా జీవో 117 విడుదల చేసింది. ఇక సంస్కరణలు వేగవంతంగా ముందుకు పోయాయి. అంతర్జాతీయ విద్యార్థిగా తయారు చేయడం మా లక్ష్యమని ఒక మంచి స్లోగన్ ముందుకు తీసుకొచ్చారు. ఏ ఒక్క బడి మూసేయం, ఒక్క ఉపాధ్యాయుడిని తగ్గించం అనే మరొక క్యాచీ స్లోగన్ విద్యారంగం మీదకి వదిలారు. జీవో 117 వల్ల విద్యా వ్యవస్థ విచ్ఛిన్నమవుతుందని ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీలు, విద్యా ప్రముఖులు మొత్తుకున్నా ఇది మా పాలసీ అనే పేరుతో అత్యంత దుర్మార్గంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్ళింది. దీన్ని రద్దు చేయాలని పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయి.

2024 ఎన్నికల్లో జీవో 117ని రద్దు చేస్తానని చెప్పిన తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చింది. ఇప్పటికీ జీవో నెంబర్ 117ని రద్దు చేస్తామని చెబుతూనే ఆ 117 ఆధారంగా మళ్ళీ సంస్కరణలను ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తున్నది.

ప్రభుత్వ బడుల్లో తగ్గుతున్న విద్యార్థులు

2018-19 విద్యా సంవత్సరంలో 39,29,019 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. 2021-22లో 44,29,569 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారు (ఇది కరోనా కాలం). 2025-26లో 33,62,093 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. గత 5 సంవత్సరాలలో 10,49,596 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను వదిలి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళినట్లుగా గణాంకాలు చెబుతున్నాయి.

ప్రైవేటు పాఠశాలల్లో ఈ సంవత్సరం 34,02,049 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 49 శాతం మంది మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటే, 51 శాతం మంది ప్రైవేటు పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంస్కరణల వల్ల 3,4,5 తరగతుల విద్యార్థులకు సబ్జెక్టు బోధన చేస్తామని చెప్పి హైస్కూల్‌కు తరలించారు. కొద్దిమంది ప్రభుత్వ హైస్కూల్‌కి వెళితే, కొద్ది మంది ప్రైవేట్‌కి వెళ్ళిపోయారు. ఇప్పుడు మరలా హైస్కూల్ కంటే మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులుంటే నాణ్యమైన విద్య వస్తుందని చెప్తున్నారు. ఇప్పటికే హైస్కూళ్ళలో ఉన్న 3,4,5 తరగతి పిల్లలను తిరిగి మోడల్ ప్రాథమిక పాఠశాలలకు తరలిస్తామని చెబుతున్నారు. హైస్కూల్‌లో ఉన్న 3,4,5 తరగతి పిల్లలు ఎంతమంది తిరిగి మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో చేరతారో చెప్పలేం. ఈ సంస్కరణలు ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచలేకపోయాయి.

పాఠశాలల భవితవ్యం!

ప్రస్తుతం ప్రపంచ బ్యాంకు సంస్కరణలు, స్కీములు, జీవోల ఫలితంగా 34 వేలకు పైగా ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో 12,512 ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారిపోయాయి. 10 లోపు రోల్ ఉన్న పాఠశాలలు 5495. 11-20 లోపు రోల్ ఉన్న పాఠశాలలు 14,570 అంటే 20 లోపు ఉన్న ప్రాథమిక పాఠశాలలు 20,065. ఈ ప్రాథమిక పాఠశాలలు భవిష్యత్తులో బతుకుతాయా అనేది ప్రశ్నార్థకంగా మారింది. 3206 పైగా ప్రాథమికోన్నత పాఠశాలల పరిస్థితి ఏమిటో స్పష్టత లేదు. దీనిలో చదివే విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారబోతున్నది. 502 ఉన్నత పాఠశాలల్లో ప్లస్ టూ పాఠశాలలను ప్రవేశ పెట్టారు. వీటి భవిష్యత్‌పై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంలేదు.

ఉపాధ్యాయుల పరిస్థితి

రాష్ట్రంలో 27,409 ఉపాధ్యాయ ఖాళీలున్నట్లు తెలుస్తున్నది. జీవో నెం 117 రద్దు వల్ల ఉపాధ్యాయ పోస్టులు చాలా మిగులుగా అవుతాయి. 16 వేల పోస్టులకు డిఎస్‌సి వేస్తామని ప్రభుత్వం చెబుతున్నది. కొన్ని జిల్లాల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. ప్రత్యేకించి మున్సిపల్ పాఠశాలల్లో సబ్జెక్టుకు తగిన ఉపాధ్యాయులు లేరు. ఎయిడెడ్ పాఠశాలల్లో కూడా ఇదే పరిస్థితి. చాలా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కొన్ని చోట్ల విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. ఎక్కడైతే ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో మమేకమై విద్య అందించడానికి కృషి చేస్తున్నారో అక్కడ రోల్ పెరుగుతుందని తెలుస్తుంది.

ఇక్కడ ఉపాధ్యాయుల్లో ఉన్న లోపాలను కూడా మనం సరి చేసుకోవాల్సిన అవసరం ఉంది. పిల్లలు బడిలో ఉంటేనే ఉపాధ్యాయులకు జీతాలు భద్రత ఉంటుంది. సంస్కరణలు ఉపాధ్యాయులను, పాఠశాలలను రక్షించుకునే వైపు కాకుండా వ్యక్తిగత డిమాండ్ చుట్టూ ఆలోచించే వైపు పరుగులు తీయిస్తున్నాయి. ప్రభుత్వం ఉపాధ్యాయుల బోధనా శక్తి సామర్థ్యాలను బోధనేతర కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నది. రకారకాల ట్రైనింగ్‌లు, రిపోర్టులు, పర్యవేక్షణలు, ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయడం ముందుకు వచ్చాయి. నాలుగక్షరాలు చెప్పారా లేదా అని పర్యవేక్షణ చేసే వాళ్ళ కంటే...ఆ 42 రిపోర్టులు ఎందుకు పంపలేదు. ఎప్పుడు పంపిస్తారు? అని అడగడంగా విద్య మారిపోయింది.

పెరగని సామర్థ్యాలు

ఈ సంస్కరణలు విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచాయా, తగ్గించాయా పరిశీలిస్తే... అసర్ లాంటి సర్వేలు చెబుతున్న దాని ప్రకారం 3వ తరగతి విద్యార్థులు 2వ తరగతి స్థాయి పుస్తకాలు 83.3 శాతం మంది చదవలేక పోతున్నారు. ఐదవ తరగతి విద్యార్థులలో రెండో తరగతి స్థాయి పుస్తకాలు 62.5 శాతం మంది చదవలేక పోతున్నారు. ఎనిమిదవ తరగతి విద్యార్థుల్లో రెండవ తరగతి స్థాయి పుస్తకాలు 47 శాతం మంది చదవలేకపోతున్నారు. 8వ తరగతి చదివే విద్యార్థుల్లో 54.8 శాతం మంది భాగాహారం చేయలేకపోతున్నారు. సంస్కరణలు విద్యార్థుల సామర్థ్యాలను పెంచలేకపోయాయి.

విద్యారంగానికి బడ్జెట్

విద్యా రంగానికి కేంద్ర ప్రభుత్వం జిడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం 30 శాతం నిధులు కేటాయించాలని కొఠారి కమిషన్ చెప్పింది. మన రాష్ట్ర బడ్జెట్లను గమనిస్తే విద్యా రంగానికి ఎక్కడా 15 శాతానికి మించి ఏ సందర్భంలోనూ కేటాయింపులు చేయలేదు. 2015-16 బడ్జెట్‌లో 16 శాతం నిధులు కేటాయించారు.

2017-18లో 13.60 శాతం కేటాయించారు. 2018-19లో 8 శాతం కేటాయించారు. ఇక్కడ అమ్మఒడి, నాడు నేడు నిధులను కూడా దీనిలో కలిపారు. 23-24 బడ్జెట్‌లో 9.8 శాతం, 2025-26 బడ్జెట్లో 9.8 శాతం మాత్రమే ఇచ్చారు. ఈ బడ్జెట్‌తో అంతర్జాతీయ విద్యార్థి ఎలా తయారవుతారు? అంతర్జాతీయ విద్యార్థిని తయారు చేయటమే లక్ష్యం అంటున్నారంటే ఈ రాష్ట్ర మానవ వనరులను విదేశీ వనరులుగా మార్చటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనే!

ప్రస్తుత పరిస్థితి

రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణల ద్వారా "అంతర్జాతీయ విద్యార్థి, నాణ్యమైన విద్య, తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడు. బోధనేతర కార్యక్రమాలు ఉపాధ్యాయులకు ఉండవు. ఒక యాప్ మాత్రమే ఉంటుంది. సోమవారం నుంచి శుక్రవారం వరకు బడి సమయంలో బోధన కార్యక్రమాలు మాత్రమే ఉంటాయి. శనివారం మాత్రమే బోధనేతర కార్యక్రమాలు. నో బ్యాగ్ డేలు. స్కూలు కాంప్లెక్స్‌లు, శిక్షణ తరగతులు. ఇక విద్యార్థి నుంచి అవుట్ కం తీసుకురావటమే మా లక్ష్యం. ఉపాధ్యాయులకు బదిలీల చట్టం, ప్రమోషన్లు సీనియార్టీల ప్రకారం జరుగుతాయి. 60 దాటిన ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా మారుస్తాము. ఉన్నత పాఠశాలల్లో ఉన్న 3,4,5 తరగతుల విద్యార్థుల్ని ఈ మోడల్ స్కూల్‌కి మ్యాప్ చేస్తాము. అవసరమైతే ఆ పంచాయతీలో ఉన్న కొన్ని ఎలిమెంటరీ పాఠశాలల్లోని 3,4,5 తరగతుల విద్యార్థుల్ని ఆ పంచాయతీలో మోడల్ స్కూల్‌కి మ్యాప్ చేస్తాము. 60 దాటిన ప్రాథమికోన్నత పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసి ఉన్నత పాఠశాలగా మారుస్తాము. 30 లోపు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులను దూరంగా ఉన్న హైస్కూల్‌కి తరలించి రవాణా భత్యం ఇస్తాము. 31 నుంచి 59 వరకు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలను అక్కడున్న పరిస్థితుల్ని పరిశీలించి తగు నిర్ణయం చేస్తాము. ఒక పంచాయతీలో ఏ పాఠశాలలను మోడల్ స్కూళ్లుగా మార్చాలో, దేనిని మ్యాప్ చేయాలో అనే అంశాలు ఆ పంచాయతీలోని స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఆమోదంతో మాత్రమే చేస్తాము. ఆ స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు అంగీకరించకపోతే పాఠశాలలను యథాతథంగా కొనసాగిస్తాము. ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులకు వర్క్ లోడ్ తగ్గిస్తాము. ప్లస్ టు పాఠశాలలపై ఆలోచిస్తున్నాం" అని ప్రభుత్వం చెబుతుంది. ఇవన్నీ నిజంగా జరిగితే ప్రభుత్వ పాఠశాల విద్యకు మంచి జరిగే అవకాశం ఉంది.

ఆచరణలో దీనికి భిన్నంగా ఒకటి, రెండు తరగతులు మాత్రమే ఉన్న ఫౌండేషన్ పాఠశాలల సంఖ్య పెరిగే అవకాశం కన్పిస్తున్నది. రాష్ట్రంలో 13,325 గ్రామ పంచాయితీలు ఉంటే 7600 పంచాయతీల్లో మాత్రమే మోడల్ స్కూళ్లు పెట్టే అవకాశం ఉంది. అదీ ఆ పంచాయతీలో ఉన్న కొన్ని ఎలిమెంటరీ పాఠశాలల్లోని 3,4,5 తరగతుల విద్యార్థులను మ్యాప్ చేయడం ద్వారా కొన్ని పాఠశాలలు మోడల్ పాఠశాలల్లా మారుతున్నాయి. ప్రాథమికోన్నత పాఠశాలల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇంగ్లీష్ మీడియంను మాత్రమే కొనసాగించబోతున్నారు. ఎక్కడైనా బేసిక్ ప్రాథమిక పాఠశాల కొనసాగాలని స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ తీర్మానం చేస్తే, స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు ఆ మేనేజ్‌మెంట్ కమిటీలకు నచ్చజెప్పి లేదా ఏదోరకంగా కన్విన్స్ చేసి ఫౌండేషన్ స్కూళ్లుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ బలోపేతం కావాలంటే...

విద్యా రంగ సంస్కరణలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్యను, సామర్థ్యాలను, ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించాయి. విద్యకు కేటాయించే బడ్జెట్ సైతం తగ్గిపోయింది. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం తీసుకోవలసిన సంస్కరణలు ప్రభుత్వ పాఠశాలలను బలహీనపరిచే విధంగా ఉండడం గమనించాలి. దీర్ఘ కాలంలో ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను బలోపేతం చేయడానికి కామన్ స్కూల్ సిస్టమ్‌ని అమలు చేయాలి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒకే రకమైన సిలబస్‌ని అనుసరించాలి. బడ్జెట్‌లో విద్యకు 30 శాతం నిధులను కేటాయించాలి. ప్రాథమిక స్థాయిలో మాతృభాషలో బోధన, సెకండరీ స్థాయిలో తెలుగు, ఇంగ్లీషు మీడియంలో బోధన ఉండాలి. ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలి.

తక్షణం విద్యా వ్యవస్థను ప్రభుత్వం రంగంలో అభివృద్ధి చేయడానికి రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఒక మోడల్ ప్రైమరీ పాఠశాల ఐదుగురు ఉపాధ్యాయులు, ఐదు తరగతి గదులు ప్రత్యేక బడ్జెట్ అన్ని హంగులతో ఏర్పాటు చేయాలి. మిగిలిన ప్రాథమిక పాఠశాలలను యథాతథంగా కొనసాగించాలి. 60 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయాలి. మిగిలిన ప్రాథమికోన్నత పాఠశాలలను యథాతథంగా కొనసాగించాలి. ఉన్నత పాఠశాలలో సమాంతర మీడియంలను కొనసాగించాలి. ప్లస్ టు వ్యవస్థను కొనసాగించాలి.

'పోరు బాట' కొనసాగిస్తూనే...

ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవలసింది ప్రభుత్వ ఉపాధ్యాయులే. విద్యా రంగ సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయుల హక్కులను కాపాడుకోవడానికి 'పోరు బాట' కొనసాగిస్తూనే...ప్రభుత్వ బడి పట్ల తల్లిదండ్రులకు, సమాజానికి నమ్మకాన్ని కలిగించాలి. ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్చేందుకోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి. ప్రభుత్వ బడిలో చేరిన ప్రతి బిడ్డకు కనీస సామర్థ్యాలు పొందడానికి ఉపాధ్యాయులు బాధ్యతతో బోధన చేయాలి. అవసరమైతే పాఠశాల సమయానికి అదనంగా ఒక గంట విద్యార్థుల కోసం కేటాయించాలి. ప్రభుత్వ పాఠశాల ద్వారానే నైతిక విలువలు, రాజ్యాంగ విలువలు రక్షించబడతాయి. ఉపాధ్యాయుల కులం, నమ్మకం ఏదైనా ఇంటికే పరిమితం చేసుకుని...పాఠశాలలో రాజ్యాంగ విలువలను విద్యార్థులకు నేర్పడానికి కృషి చేయాలి. తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఊరి బడిని కాపాడుకుందాం.

/ వ్యాసకర్త యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు /

నివాళి

కాలం నుదుటిపై ఎర్రని సింధూరం

రాంపల్లి రమేష్

"మనకు సోషలిస్టు విప్లవం కావాలి. దానికి ముందు రాజకీయ విప్లవం రావాలి. రాజకీయ విప్లవమంటే ప్రభుత్వం బ్రిటీష్ పాలకుల నుండి భారతీయుల చేతుల్లోకి మారడం మాత్రమే కాదు. విశాల ప్రజా మద్దతుతో విప్లవ పార్టీ చేతుల్లోకి అధికారం రావాలి. ఆ తర్వాత సోషలిస్టు ప్రాతిపదికపై మొత్తం సమాజ పునర్నిర్మాణానికి పూనుకోవాలి" స్వాతంత్ర్యానంతర భారతదేశ నిర్మాణం పట్ల భగత్‌సింగ్ భావనలివి.

తనను ఉరి తీయడానికి కొద్దిరోజుల ముందు...1931 ఫిబ్రవరి 2న జైలు నుండి వెల్లడించిన ఓ వ్యాసంలోని ఈ వ్యాఖ్యలు ఆయన లోతైన ఆలోచనలకు ప్రతీకలు. బ్రిటీష్ పాలన నుంచి విముక్తి సాధించడమే ఆయన ఏకైక రాజకీయ లక్ష్యంగా ఎక్కువమంది భావిస్తారు. కానీ అంతకు మించిన ఆయన సైద్ధాంతిక పునాది గురించి, ప్రాపంచిక దృక్పథం గురించి ఎంతమందికి తెలుసు? అది తెలుసుకోవడం ఇప్పుడు దేశానికి చాలా అవసరం.

నేడు దేశంలో నిజం నిందలు మోస్తున్నది. అబద్ధం అందలమెక్కి ఊరేగుతున్నది. మనుషులు మనుషులుగా కొనసాగే పరిస్థితులు సన్నగిల్లిపోతున్నాయి. మోసం ద్వేషం ప్రజల మెదళ్లలోకి చొప్పించబడుతున్నది. ప్రశ్నిస్తే పౌర స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని నిర్బంధంలోకి నెట్టేస్తున్న కాలమిది. విశ్వాసం విద్వేషంగా మారి మన రాజ్యాంగ స్ఫూర్తికే సవాలు విసురుతోంది. మన ప్రజాస్వామ్యం మునుపెన్నడూ లేనంతగా ప్రమాదంలో పడింది. సమాజంలో సామరస్యం బీటలు వారుతున్నది. ఒక అభద్రతా భావం వెంటాడుతున్నది. అబద్ధాల పునాదుల మీద మిథ్యా చరిత్రని నిర్మించే మిత- మతవాద రాజకీయాలు సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయి. ఈ మొత్తం సందర్భాన్ని మనం ఎలా చూడాలి? ఎలా ఎదుర్కోవాలి? లౌకిక, ప్రజాస్వామిక శక్తుల పాత్ర ఎలా వుండాలి? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానమివ్వగలిగిన మేధో సంపత్తిని మనకు వారసత్వంగా అందించిపోయాడు భగత్‌సింగ్. అందువల్ల భగత్‌సింగ్‌ను అధ్యయనం చేయటం నేటి తరానికి అత్యంత అవసరం.

"మత మౌఢ్యం, మతోన్మాదం మన పురోగతికి పెద్ద అడ్డుగోడలు. అవి దారిలో అనేక ఆటంకాలు సృష్టిస్తాయి. మనం వాటిని పక్కకు నెట్టుకుంటూ ముందుకెళ్లాలి. మతాలన్నింటిలో కనిపించే మూఢవిశ్వాసాలు, ఛాందస వాదం, సంకుచిత ధోరణుల వల్లే మనుషులు దోపిడీకి గురవుతున్నారు" అంటాడు భగత్‌సింగ్. మతం దోపిడీదారుల చేతుల్లోని ఒక సాధనమని ఆయన ఆనాడే గ్రహించాడు. కాబట్టే 1924లో తన పదిహేడేళ్ల వయసులోనే "విశ్వమానవ సౌభ్రాతృత్వం" అనే అద్భుతమైన రచన చేశాడాయన. అందులో "ప్రపంచంలోని మానవులందరూ ఒకటే.. ఎవరూ మరెవరికీ పరాయి కాదు" అంటాడు. "నలుపు-తెలుపు, నాగరికులు-అనాగరికులు, పాలకులు-పాలితులు, ధనిక-పేద, అగ్రవర్ణాలు-అంటరాని వర్గాలు అనేవి ఉనికిలో ఉన్నంత కాలం విశ్వమానవ సౌభ్రాతృత్వం ఎలా సాధ్యమవుతుంద"ని ప్రశ్నించాడు. ఇవి సర్వమానవ సౌభ్రాతృత్వానికి అవరోధాలని చెప్పాడు. ఆ వయసులో ఎవరైనా అంతటి ఆలోచనాపరులై ఉంటారని ఊహించగలమా? కానీ ఆయన అలాంటి ఆలోచనలు కలిగి ఉండటమే కాదు. వాటి ఆచరణకు జీవితాన్నే అంకితం చేశాడు. మనిషి అసలు గుణం ప్రేమ. సహజీవన సౌందర్యం. అంతే కానీ కులమూ మతమూ కాదు అని చెప్పదలచుకొన్నాడు భగత్‌సింగ్. జన జీవితంలో అత్యంత సహజమైనవిగా ఉన్న లౌకిక విలువల పట్ల అచంచలమైన విశ్వాసాన్ని ప్రకటించాడు.

1926లో "నౌ జవాన్ భారత సభ" స్థాపన ద్వారా భగత్‌సింగ్ తన ఆలోచనలకు నిర్మాణ రూపమిచ్చాడు. ప్రజల కోసం ప్రజల చేత విప్లవం సాధించడం సభ లక్ష్యంగా ప్రకటించాడు. ఈ లక్ష్య సాధనలో మతం మన పురోగతికి అతిపెద్ద ఆటంకమని సభ ప్రణాళికలో నిర్దిష్టంగా పేర్కొన్నాడు. విభేదాలు పక్కనపెట్టి ఒక ఉమ్మడి ఎజెండాతో

మార్చి 23 భగత్‌సింగ్ 94వ వర్ధంతి



లౌకిక, ప్రజాస్వామిక ప్రాతిపదిక మీద కలసి పనిచేయడం ద్వారానే మనం పురోగమించగలమని చెప్పాడు. మతాన్ని రాజకీయాల నుండి విడదీయ గలిగితేనే మనం ప్రజలను ఐక్యంగా ఉంచగలమని స్పష్టం చేశాడు. భారతదేశ అభ్యున్నతిని కోరేవారెవరైనా దీన్నే అనుసరిస్తారని చెప్పాడు. భారత దేశానిది సమ్మిళిత సహజీవన సంస్కృతి అని నినదించాడు. నిజమే కదా..! అందుకే 'భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు. సుసంపన్నమైన బహు విధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం' అని నిత్యం ప్రతిజ్ఞ చేస్తున్నాం మనం. శతాబ్దాలుగా దేశం సంతరించుకున్న ఈ విలువలను కాపాడుకోవడం, సమున్నతంగా నిలబెట్టుకోవడం ఇప్పుడు కాలం మన ముందు నిలిపిన అతి పెద్ద సవాలు. ఈ సవాలును ఎదుర్కోవడానికి మనకిపుడు భగత్‌సింగ్ కావాలి. ఆయన భావజాలం కావాలి.

భగత్‌సింగ్‌ను అర్థం చేసుకోవాలంటే ఆయన రచనలు చదవాలి. ముఖ్యంగా జైలు నోట్‌బుక్ మనకు ప్రధాన వనరు. ఆయన సాధించిన సైద్ధాంతిక పరిణితిని తెలుసుకోవడానికి అది చాలా ఉపయోగపడుతుంది. మిగతా రాజకీయ ఖైదీల్లా ఆయన జైలులో ఉండి ఆత్మకథలు రాసుకోలేదు. ఈ ప్రపంచాన్ని అధ్యయనం చేశాడు. గాయాలపాలైన ఈ నేల విముక్తికి మార్గాలను అన్వేషించాడు. మహామహులు అనేకమంది రచనలను, రాజకీయ సిద్ధాంతాలను లోతుగా పరిశీలించాడు. ఆ తరువాత మార్క్సిజం వెలుగులో భారతదేశ భవిష్యత్తును దర్శించాడు. నిస్తేజంగా పడివున్న ఈ నేలకు జవసత్వాలు కూడగట్టేందుకు అవసరమైన భావజాలాన్ని అభివృద్ధి చేశాడు. "దోపిడీ పీడనలు, అసమానతలు లేని సమాజ స్థాపన కోసం మన ప్రజలను సిద్ధం చేయాలి. ఈ విప్లవ బీజాలను నాటడానికి ఇప్పుడున్న పంటలన్నిటినీ ధ్వంసం చేయాలి. ముళ్లపొదలను పీకి తగలబెట్టాలి. బండరాళ్లను కంకరగా పగలగొట్టాలి. కిందపడిన వారిని పైకి లేవనెత్తాలి. అరాచకులకు మర్యాద నేర్పాలి. శ్రామిక ప్రజలను ఒక్కటి చేయాలి. ఇందుకు అడ్డుగా ఉన్న కులమతాల గోడల్ని కూలగొట్టాలి" అని నిర్దేశించాడు. ఈ లక్ష్య సాధనకు ఏం చేయాలో కూడా వివరించాడు. "ప్రజలు తమలో తాము పోట్లాడుకోకుండా వారిలో వర్గ దృక్పథాన్ని కల్పించాలి. కార్మికులకు, రైతులకు వారి మొదటి శత్రువు పెట్టుబడిదారుడని చెప్పాలి. వారు సృష్టించే కులమతాల ఉచ్చుల్లో పడవద్దని వివరించాలి. మనుషులు ఏ కులం వారైనా, ఏ మతం వారైనా, ఏ జాతి వారైనా ఒకే విధమైన హక్కులు కలిగి ఉంటారని తెలియజేయాలి. ఆ హక్కులు వారి ఐక్యతలో ఉన్నాయని, వారి సంక్షేమం అధికారాన్ని తమ చేతుల్లోకి లాక్కోవడంలో ఉందని అర్థం చేయించాలి" అన్నాడు.

పెట్టుబడిదారీ ప్రభుత్వాలేవి ప్రజలను చైతన్యవంతులను చేసే కృషిని సమ్మతించవు. పైగా నిర్దయగా అణచివేస్తాయి. కనుక ఈ స్థితిని రూపుమాపాలంటే విప్లవం ద్వారా మనం అధికారాన్ని చేతుల్లోకి లాక్కోవాలంటాడు భగత్‌సింగ్. విప్లవమంటే రక్తపాతంతో కూడిన ఘర్షణలుకావు. అది బాంబులు, తుపాకుల పూజ కాదు. కొన్ని సందర్భాల్లో అవి కూడా లక్ష్యాన్ని సాధించే సాధనాలు కావొచ్చు. అంతే తప్ప అదే విప్లవమని చెప్పలేం. విప్లవమంటే నిజమైన అర్థం మెరుగైన మార్పు కోసం జరిగే పోరాటం. పాత నుండి కొత్తకు ప్రయాణించడం. మానవ చైతన్యం తిరోగమన శక్తుల్ని తొక్కుకుంటూ పురోగమించడం అంటూ విప్లవానికి నిర్వచనం చెప్పాడు భగత్‌సింగ్. "ఇప్పుడు ఈ తిరోగమన శక్తుల మూలంగా దేశం దయనీయ స్థితిని ఎదుర్కొంటోంది. ఒక మతస్తుడికి మరో మతస్తుడు శత్రువు అన్నట్టుగా ఉంది పరిస్థితి. ఎదుటి వ్యక్తి ముస్లిం అయితే చాలు.. అతడిని చంపడానికి హిందువులకు వేరే కారణం అక్కర్లేదు. ఎదుటివాడు హిందువైతే చాలు.. అతడిని చంపటానికి ముస్లింలకూ కారణమవసరం లేదు. అలాగే సిక్కులు కూడా. ఈ స్థితి మనుషులను ముక్కలు చేయడం తప్ప ఒక్కటిగా ముందుకు నడిపించగలదా? దీన్ని అడ్డుకోవడం, అధిగమించడం విప్లవకారుల కర్తవ్యం" అంటాడు భగత్‌సింగ్. నాడు లాహోర్‌లో చెలరేగిన మతకల్లోల నేపథ్యంలో ఆయన రాసిన "మతకల్లోలాలు-వాటి పరిష్కారాలు" అనే వ్యాసంలో ఈ విషయాలన్నీ సమగ్రంగా వివరించాడు.

సరిగ్గా వందేళ్ల తర్వాత అవే పరిస్థితులు ఇప్పుడు దేశంలో కొనసాగుతున్నాయి. పైగా మతతత్వం అధికారంలోకి వచ్చి కూర్చుంది. ఈ స్థితిని అర్థం చేసుకోవడానికీ అధిగమించడానికీ కావాల్సినంత అవగాహననూ చేతననూ మనకందించి పోయాడు భగత్‌సింగ్. వాటిని అందిపుచ్చుకోవాలి. నీతికి మూలం మనిషే కావాలి తప్ప, మతం కాకూడదని నినదించాలి. ఇందుకు అవసరమైన చూపునిస్తాడు భగత్‌సింగ్. కావాల్సినంత బలమిస్తాడు. విధ్వంసమైన బతుకుల్ని విప్లవ కార్యాచరణకు నడిపించడమెలాగో వివరిస్తాడు. నిత్యం కాలం నుదుటిపై నిగనిగలాడే ఎర్రని సింధూరమతడు. ★

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం UNI MONI FINANCIAL SERVICES LIMITED ద్వారా **24.03.2025** ఉదయం 10.00 గంటలకు దిగువ ఇవ్వబడిన సంబంధిత కేంద్రాలలో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేస్తున్నాం. వేలం వేయబోయే బంగారు ఆభరణాలు బకాయిలు చెల్లించడంలో విఫలమైన మా వివిధ కస్టమర్ల రుణఖాతాలకు చెందినవి., ఈ రుణ గ్రహీతలకు మా వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడ్డాయి. మా వివిధ కస్టమర్లు గడువు వ ుగిసిన ఋణం తిరిగి చెల్లించనందున వేలం వేయడం జరుగుతుంది. ఈ క్రింద వేలం వేయబడే బంగారు ఆభరణం బ్రాంపేరుతో పేర్కొన్నాం.

Auction Centre Address & Loan Nos: KHAMMAM (KHM - D No 8-3-215 , First Floor, beside Indus Ind Bank, WYRA Roakhammam, Khammam - 507001, Contact No : 9959617256) 2138865, 2066840, 2138390, 2140499, 2122018, 2117674, 2118291, 2123241, 2140024, 2118332, 2118568, 2097482, 2121785, 2122514, 2139278, 2130549, 2126765, 2118333.

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా – భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

డిమాండ్ నోటీసు

Notice under Sec.13 (2) read with Sec.13 (3) of Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002.

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/కో-ఆబ్లిగెంట్(లు)/హామీదారు(లు): 1. మెస్సర్స్ మంజునాథ కాటన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ సోమేపల్లి సురేష్, డి.నెం.9-470, ఫ్లాట్ నెం.301, శ్రీ లక్ష్మి గణపతి రెసిడెన్సీ, సి.ఆర్. నగర్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616. **2. శ్రీ సోమేపల్లి సురేష్,** తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం. 9-476, సి.ఆర్. నగర్, 1వ లైన్, ఆర్.టి.సి బస్టాండ్ పక్కన, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616. **3. శ్రీ సింగం పరబ్రహ్మయ్య,** తండ్రి: వెంకట గిరి, డి.నెం. 1-92, యనమండల పోస్ట్, యద్దనపూడి మండలం, ప్రకాశం జిల్లా-523301. **4. శ్రీ కొల్లా శ్రీనివాసులు,** తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం. 2-94, ఇనగల్లు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523171. **5. శ్రీమతి కొల్లా వకుళాదేవి,** భర్త: శ్రీనివాసులు, డి.నెం.2-94, ఇనగల్లు ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523171.

నేచర్ ఆఫ్ లిమిట్	లోన్ మంజూరు చేసిన మొత్తం	లోన్ బకాయి మొత్తం(రూ.)
OCCSS	Rs.1,18,00,000.00	Rs.1,87,38,022.78

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా: షెడ్యూల్-1: నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట టౌన్, పురుషోత్తపట్నం గ్రామం, సర్వే.నెం.246/2, సమీప డి.నెం.35-119, బ్లాక్ నెం.35 లో 1597.20 చ.గ.ల విస్తీర్ణంలో అర్బన్ నివాస ఖాళీ భూమి సింగం పరబ్రహ్మయ్య, తండ్రి: వెంకట గిరి. **హద్దులు: తూర్పు:** షేక్ గాలిబ్ ఖాన్ గారి భూమి, **దక్షిణం:** షేక్ అబ్దుల్ వాహిద్ గారి భూమి, **పడమర:** సర్కార్ డొంక, **ఉత్తరం:** సోమేపల్లి సురేష్ గారి భూమి.

అమ్మా/ అయ్యా,
విషయం: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి-నిరర్ధక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు లోన్ అకౌంట్ క్రింద మా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను **ది.28-02-2017**న నిరర్ధక ఆస్తిగా (NPA) వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు **ది. 31-12-2024** నాటికి మొత్తము **రూ. 1,87,38,022.78 (అక్షరాలా ఒక కోటి ఎనభై ఏడు లక్షల ముప్పై ఎనిమిది వేల ఇరవై రెండు రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే).** అనేక మార్లు విన్నపములు చేసినప్పటికి, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు/మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పంద రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంక్‌కు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము /డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.
గమనిక: పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించి 01.01.2019 నాటి డిమాండ్ నోటీసును ఉపసంహరించుకుంటున్నట్లు దయచేసి గమనించండి.

తేది : 12-03-2025 **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా – భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

డిమాండ్ నోటీసు

Notice under Sec.13 (2) read with Sec.13 (3) of Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002.

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/కో-ఆబ్లిగెంట్(లు)/హామీదారు(లు): 1. మెస్సర్స్ సోమనాథ్ గ్రానైట్ ఎక్స్‌పోర్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ సోమేపల్లి సురేష్, డి.నెం. 9-470, ఫ్లాట్ నెం.301, శ్రీ లక్ష్మి గణపతి రెసిడెన్సీ, సి.ఆర్. నగర్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616. **2. శ్రీ సోమేపల్లి సురేష్ (మెస్సర్స్ సోమనాథ్ గ్రానైట్ ఎక్స్‌పోర్ట్స్ యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్),** తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం. 9-476, సి.ఆర్. నగర్, 1వ లైన్, ఆర్.టి.సి బస్ స్టాండ్ పక్కన, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616. **3. శ్రీమతి సోమేపల్లి రాధా (మెస్సర్స్ సోమనాథ్ గ్రానైట్ ఎక్స్‌పోర్ట్స్ పార్ట్‌నర్),** భర్త: సోమేపల్లి సురేష్, డి.నెం.9-476, సి.ఆర్. నగర్, 1వ లైన్, ఆర్.టి.సి బస్ స్టాండ్ పక్కన, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616 (ఋణగ్రహీతలు). **4. శ్రీ సోమేపల్లి సురేష్ (మెస్సర్స్ సోమనాథ్ గ్రానైట్ ఎక్స్‌పోర్ట్స్ యొక్క పార్ట్‌నర్),** తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం.9-476, సి.ఆర్. నగర్, 1వ లైన్, ఆర్.టి.సి బస్ స్టాండ్ పక్కన, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616. **5. శ్రీమతి సోమేపల్లి రాధా,** భర్త: సోమేపల్లి సురేష్, డి.నెం.9-476, సిఆర్ నగర్, 1వ లైన్, ఆర్‌టిసి బస్ స్టాండ్ పక్కన, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616 (హామీదార్లు).

నేచర్ ఆఫ్ లిమిట్	లోన్ మంజూరు చేసిన మొత్తం	లోన్ బకాయి మొత్తం(రూ.)
OCCSS	Rs.30,00,000.00	Rs.53,45,697.47
SGNNI	Rs. 80,00,000.00	Rs. 30,81,407.17
TOTAL	Rs. 1,10,00,000.00	Rs. 84,27,104.64

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా: షెడ్యూల్-1: ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూరు మండలం, మార్టూరు సబ్‌జిల్లా, రాజుపాలెం గ్రామం, రాజుపాలెం గ్రామ పంచాయితీ, అసెస్మెంట్ నెం.709, డి.నెం.411లో ఎకరా 13.48 సెంట్లలలో ఎకరా 1.00 సెంట్ల ఖాళీ భూమి శ్రీ సోమేపల్లి సురేష్ గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** ఆళ్ళ రాధా కృష్ణ మూర్తి గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** మెస్సర్స్ సోమనాథ్ గ్రానైట్ ఎక్స్‌పోర్ట్స్ కు చెందిన ఆస్తి, **పడమర:** నువ్వుల వెంకటేశ్వర్లు గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** నాయుడు రఘునాథ బాబు గారికి చెందిన ఆస్తి. **షెడ్యూల్ 2:** ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూరు మండలం, మార్టూరు సబ్‌జిల్లా, రాజుపాలెం గ్రామం, రాజుపాలెం గ్రామ పంచాయితీ, అసెస్మెంట్ నెం.709, డి.నెం.411లో ఎకరా 13.48 సెంట్లలలో ఎకరా 0.49 సెంట్ల ఖాళీ భూమి మెస్సర్స్ సోమనాథ్ గ్రానైట్ ఎక్స్‌పోర్ట్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ సోమేపల్లి సురేష్ గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** ఆళ్ళ రాధా కృష్ణ మూర్తి గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** డొంకా, **పడమర:** నువ్వుల వెంకటేశ్వర్లు గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** సోమేపల్లి సురేష్ గారికి చెందిన ఆస్తి.

అమ్మా/ అయ్యా,
విషయం: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి-నిరర్ధక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు లోన్ అకౌంట్ క్రింద మా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను **ది.22-10-2019**న నిరర్ధక ఆస్తిగా (NPA) వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు **ది. 31-12-2024** నాటికి మొత్తము **రూ.84,27,104.64 (అక్షరాలా ఎనభై నాలుగు లక్షల ఇరవై ఏడు వేల నూట నాలుగు రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే).** అనేక మార్లు విన్నపములు చేసినప్పటికి, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు/మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పంద రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంక్‌కు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము /డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.
గమనిక: పైన పేర్కొన్న ఆస్తులకి సంబంధించి 01.11.2019 నాటి డిమాండ్ నోటీసును ఉపసంహరించుకుంటున్నట్లు దయచేసి గమనించండి.

తేది : 12-03-2025 **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

అత్యాచారాలను అడ్డుకోండి

- డిజిపిని కోరిన మహిళా సంఘాల ఐక్య వేదిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై అత్యాచారాలను అడ్డుకట్ట వేయాలని డిజిపి హరీష్ కుమార్ గుప్తాకు మహిళా సంఘాల ఐక్య వేదిక విజ్ఞప్తి చేసింది. బుధవారం రాష్ట్ర కార్యదర్శి, మహిళా సంఘాల ఐక్య వేదిక నాయకులు డి రమాదేవి, సినీనటి కాదంబరి జత్వాని తదితరులు మంగళగిరిలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో డిజిపిని కలిసి పలు అంశాలపై వినతిపత్రాన్ని అందజేశారు. విజయవాడలో దొంగతనం ఫిర్యాదుతో గంగ అనే పని మనిషిని పోలీసులు దారుణంగా కొట్టారని చెప్పారు. ఈ సంఘటనపై విచారణను వెంటనే పూర్తి చేసి బాధ్యులైన అధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గంగ కనీసం ఆరు నెలలపాటు పని చేసే పరిస్థితి లేనందున ఆమెకు తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బాలీవుడ్ నటి కాదంబరి జత్వాని, ఆమె కుటుంబ సభ్యులపై తప్పుడు కేసు నమోదు చేసి వేధింపులకు, అక్రమ జైలుశిక్షకు గురి చేశారని పేర్కొన్నారు. ఈ విషయంలో కొందరు పోలీసు ఉన్నతాధికారులు విద్యాసాగర్‌తో కుమ్మక్కై ఈ చర్యకు పాల్పడ్డారని తెలిపారు. విద్యాసాగర్ తన కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టేందుకు తప్పుడు పత్రాలు రూపొందించారని జత్వాని ఫిర్యాదు చేశారని చెప్పారు. దీంతో ఐపిఎస్ అధికారులైన పి సీతారామాంజనేయులు, కాంతిరాణా టాటా, విశాల్ గున్నిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఇందుకు బాధ్యులైన పోలీసు అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడే అవకాశం ఉన్నందున జత్వానిపై కేసును వెంటనే తొలగించాలని డిజిపిని కోరారు. మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చిందన్నారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న ఈ అత్యాచారాలను అడ్డుకొనేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఖరారు చేయాలని ప్రభుత్వం, డిజిపిని కోరారు. మహిళలపై హింసను అరికట్టేందుకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసే కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కోరారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్లను, హెల్ప్ లైన్లను పటిష్టం చేయాలన్నారు. డిజిపిని కలిసిన వారిలో మహిళా సంఘాల ఐక్య వేదిక నాయకులు అమలక్ష్మి, శ్రీదేవి ఉన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయకుంటే పోరాటం తీవ్రతరం

- అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి దీక్షలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వం నాన్చివేస్తోంది. ఇప్పటి వరకు శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్నాం. త్వరితగతిన ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించకుంటే కార్యాచరణ రూపొందించి పోరాటాన్ని తీవ్రతరం చేస్తాం' అని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ హెచ్చరించారు. చివరి బాధితునికి న్యాయం జరిగే వరకు విజయవాడలో ఇక్కడే ధర్నా చౌక్‌లోనే కూర్చుంటామన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్‌లో బుధవారం 'అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి దీక్షలు' నిర్వహించారు. ఏపితో పాటు తెలంగాణ, తమిళనాడు, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి అగ్రిగోల్డ్ బాధిత ఏజెంట్లు, డిపాజిటర్లు దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షా శిబిరాన్ని నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఆ నాయుడు అధ్యక్షతన జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ.. దేశంలోని ఏనిమిది రాష్ట్రాల్లో 32 లక్షల మంది డిపాజిటర్లను అగ్రిగోల్డ్ కంపెనీ మోసం చేసిందని తెలిపారు. డిపాజిటర్ల సొమ్ముతో అగ్రిగోల్డ్ కొన్న ఆస్తులు ప్రాథమికంగా రూ.20 వేలకోట్లు ఉంటుందని ప్రభుత్వం అంచనా వేసిందని తెలిపారు. అగ్రిగోల్డ్ సంస్థ యజమానులు వారి బినామీ పేరుతో ఉన్న ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని డిపాజిటర్ల సొమ్ముని తిరిగి చెల్లించాలన్నారు. దీనికి సమర్థవంతమైన అధికారుల బృందంతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటుచేసి న్యాయపరమైన చిక్కులను సత్వరం తొలగించాలన్నారు. నివాసాలకు పనికొచ్చే అగ్రిగోల్డ్ ఆస్తులను చిన్నచిన్న ఇళ్ల స్థలాలు గానూ, వ్యవసాయ భూములను చిన్నచిన్న కమతాలు గానూ విభజించి బాధితులకు వారి డిపాజిట్ల కింద కేటాయించాలని, బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వి తిరుపతిరావు, ఉప ప్రధాన కార్యదర్శి వివి చంద్రశేఖరరావు తదితరులు పాల్గొని సభలో మాట్లాడారు.

సమస్యలు చెప్పుకునే అవకాశం ఇవ్వండి

- స్పీకర్‌ను కోరిన అధికారపక్ష సభ్యులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అసెంబ్లీలో నియోజకవర్గాల వారీ సమస్యలు చెప్పుకునేందుకు అవకాశం ఇవ్వాలని స్పీకర్‌కు అధికారపక్ష సభ్యులు కోరుకున్నారు. కనీసం నియోజకవర్గంలో తమ సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించామని చెప్పుకునేందుకన్నా ఇది ఉపయోగపడుతుందని వేడుకున్నారు.

బుధవారం జీరో అవర్ అనంతరం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, రాజమండ్రి రూరల్ సభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడారు. స్పీకర్ స్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజును ఉద్దేశించి తమ నియోజకవర్గాల్లోని సమస్యలను చెప్పుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఇప్పటి వరకూ ఏమీ చేయలేదని, కనీసం అసెంబ్లీలో ప్రస్తావించామని అని అన్నా నియోజకవర్గాల్లో చెప్పుకునే అవకాశం ఉంటుందని వేడుకున్నారు. దీనికి స్పందించిన రఘురామ అందరూ మాట్లాడాల్సిన అవసరం ఉందని, దీనిపై గురువారం ప్రత్యేకంగా అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఉదయం పది గంటల నుండి 11:30 గంటల వరకు జీరో అవర్ అవకాశం ఉంటుందని తెలిపారు. ఎల్ అవర్ కాదని, గురువారం మొత్తం జీరో అవర్ మార్చి సభ్యుల సమస్యలు చెప్పుకునేందుకు అవకాశం కల్పించాలని చెప్పారు. మొత్తం ప్రశ్నోత్తరాలు రద్దు చేయడం సాధ్యం కాదని, నిర్ణీత సమయానికి ముగించి జీరో అవర్‌ను అరగంట పెంచుతామని అన్నారు. దీంతో పలువురు సభ్యులు బల్లలు గుద్ది హర్షం వ్యక్తం చేశారు.

సాగర్ డ్యామ్ వద్ద అగ్ని ప్రమాదం

- నాలుగు గంటల శ్రమ అనంతరం అదుపులోకి వచ్చిన మంటలు
- కాలిపోయిన సిసి కెమెరాల కేబుల్ వైర్లు

ప్రజాశక్తి - విజయపురిసౌత్ (పల్నాడు జిల్లా)

సాగర్ ప్రధాన డ్యామ్ ఎడమ కాల్వ వైపునగల ఎర్తుడ్యామ్ కింద బుధవారం అగ్నిప్రమాదం జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించి ఎండిన గడ్డికి అంటుకోవడంతో అగ్నికీలలు ఉవ్వెత్తున లేచాయి. దిగువనేగల శివం పార్కులో ఎండిన గడ్డి ఉండటంతో దానికి మంటలు అంటుకొని గాలి వాటానికి కిలోమీటరు మేర తగలబడింది. మెయిన్ డ్యామ్‌కు సమీపంలో వ్యూ పాయింట్ దగ్గర విధులు నిర్వహిస్తున్న స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్ (ఎస్‌పిఎఫ్) సిబ్బంది అధికారులను అలర్ట్ చేశారు. డ్యామ్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది, జెన్కో విద్యుత్ సిబ్బంది, సాగునీటి శాఖ సిబ్బంది, ఫైర్ సిబ్బంది నాలుగు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు.

ఎస్‌సి వర్గీకరణకు కేబినెట్ ఆమోదంపై హర్షం

- సిఎం చంద్రబాబు ఫ్లెక్సీకి పాలాభిషేకం

ప్రజాశక్తి- నెల్లూరు

ఎస్‌సి వర్గీకరణను రాష్ట్ర కేబినెట్ ఆమోదంతో టిడిపి ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో నగరంలో సంబరాలు నిర్వహించారు. వేదయపాలెం సెంటర్‌లోని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద చంద్రబాబు నాయుడు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ రిపోర్టుకు కేబినెట్ ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఎస్‌సి వర్గీకరణతో ఎస్‌సిల్లోని అన్ని కులాలకూ న్యాయం జరగనుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మాతంగి కృష్ణ,డేగ రవి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఫ్లెక్సీతో టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు

ఎస్‌సి వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

- మాల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - అమలాపురం, ఆచంట

ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ వద్ద మాలసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. తొలుత కోనసీమ జిల్లాలో వివిధ మండలాల నుంచి జిల్లా కేంద్రమైన అమలాపురానికి నాయకులు చేరుకున్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. మాలల పంతం చంద్రబాబు అంతం అంటూ, ఎస్‌సి వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం అంటూ పెద్దఎత్తున నినదించారు. అనంతరం కలెక్టరేట్‌లో డిఆర్‌ఒకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబూరావు మాట్లాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం ఎస్‌సి కులస్తులందరూ ఒకే షెడ్యూల్‌లో ఉండాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. దానికి విరుద్ధంగా రాష్ట్రం, కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వాలు వారి స్వార్ధ ప్రయోజనాల కోసం దళితులను విడదీసే ప్రక్రియను మొదలుపెట్టాయన్నారు. ఒక సామాజిక తరగతికి కొమ్ముగాస్తూ దళితుల్లో ఉన్న 59 ఉపకులాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఏకసభ్య కమిషన్ రిపోర్ట్‌ను రాజ్యాంగానికి విరుద్ధంగా రాష్ట్ర కేబినెట్ ఆమోదించడం సిగ్గుచేటన్నారు. ఎస్‌సి వర్గీకరణ కోసం చేస్తున్న కుట్రలను ఆపాలని డిమాండ్ చేశారు. ఏకసభ్య కమిషన్ రిపోర్ట్‌ను రద్దు చేయాలని, హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తులతో త్రిసభ్య కమిషన్ ఏర్పాటు చేసి న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగానికి లోబడి నిర్ణయం తీసుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. పశ్చిమగోదావరి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ఆచంటలోని పెదపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. తొలుత సంఘాల నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ మాజీ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, బిఎస్‌పి, పిడిఎస్‌యు, మాలసంఘాల జెఎసి నాయకులు పాల్గొన్నారు.

కోనసీమ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న మాల సంఘాల ఐక్య వేదిక నాయకులు

నెట్‌ఫ్లిక్స్‌పై అనురాగ్ కశ్యప్ ఆగ్రహం

ముంబయి : నెట్‌ఫ్లిక్స్ ఇండియాలో పనిచేసే పైస్థాయి అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లోనయ్యారని, వారు నైతికంగా అవినీతి పరులుగా మిగిలారని దర్శకుడు అనురాగ్ కశ్యప్ విమర్శించారు. నెట్‌ఫ్లిక్స్ యూకేలో స్ట్రీమింగ్ అవుతున్న 'అడోలసెన్స్' అనే వెబ్ సిరీస్‌ను ప్రశంసిస్తూ ఇలాంటి ప్రాజెక్టులను భారత్‌లో ఆ సంస్థ తిరస్కరిస్తుండటం దారుణమని ఖండించారు. నెట్‌ఫ్లిక్స్ ఇండియా దర్శకుల సృజనాత్మక స్వేచ్ఛను అణచివేస్తోందనీ, కమర్షియల్ కంటెంట్‌ను మాత్రమే ప్రోత్సహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సత్యమేవ జయతే
రికవరీ ఆఫీసర్-2 వారి కార్యాలయం,
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
(ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
గ్రౌండ్ & 1వ అంతస్తు, సాయిబాబా వీధి, నారాయణ్ భవన్, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.
ఫారం-17
(ఆదాయపన్ను చట్టం, 1961కు రెండవ షెడ్యూలు యొక్క రూల్ 53 చూడండి)
సేల్ ప్రొక్లెమేషన్ యొక్క సెటిల్‌మెంట్ కొరకు ప్రకటన
ఓ.ఎ.నం.453 ఆఫ్ 2018 లో ఆర్.పి.నం. 1158
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బెంజ్ సర్కిల్, విజయవాడ
మరియు
మెసర్స్ సౌత్ ఇండియా ఫ్రైట్ క్యారియర్స్ & ఇతరులు మధ్య

టు,
(సిడి-1) మెసర్స్ సౌత్ ఇండియా ఫ్రైట్ క్యారియర్స్, ప్రతినిధియైన దీని యజమాని ఎన్. నాగేశ్వర రావు, డోర్ నం.9-66-42, అల్లాడవారి వీధి, కొత్తపేట, విజయవాడ-520001.
(సిడి-2) శ్రీ నల్లపనేని నాగేశ్వర రావు, తండ్రి వెంకట సుబ్బయ్య, డోర్ నం.40-25-17/3, ఫ్లాట్ నం.502, వెంకటరామ్ పారడైజ్, నేతాజీ వీధి, 2వ లేన్, ఈనాడు వెనుకవైపు, పటమట లంక, విజయవాడ-520010.
(సిడి-3) శ్రీమతి నల్లపనేని అనంత పద్మ, భర్త నాగేశ్వర రావు, డోర్ నం.40-25-17/3, ఫ్లాట్ నం.502, వెంకటరామ్ పారడైజ్, నేతాజీ వీధి, 2వ లేన్, ఈనాడు వెనుకవైపు, పటమట లంక, విజయవాడ-520010.
(సిడి-4) శ్రీ నల్లపనేని శ్యామ్ ప్రసాద్, తండ్రి నాగేశ్వర రావు, డోర్ నం.40-25-17/3, ఫ్లాట్ నం.502, వెంకటరామ్ పారడైజ్, నేతాజీ వీధి, 2వ లేన్, ఈనాడు వెనుకవైపు, పటమట లంక, విజయవాడ-520010.
(సిడి-5) శ్రీ నల్లపనేని వెంకట ప్రసాద్, తండ్రి నాగేశ్వర రావు, డోర్ నం.40-25-17/3, ఫ్లాట్ నం.502, వెంకటరామ్ పారడైజ్, నేతాజీ వీధి, 2వ లేన్, ఈనాడు వెనుకవైపు, పటమట లంక, విజయవాడ-520010.
(సిడి-6) మెసర్స్ ఎస్ఐఎఫ్‌సి లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధియైన దీని మేనేజింగ్ డైరెక్టర్, నల్లపనేని నాగేశ్వర రావు, డోర్ నం.54-20/7-8, ఫ్లాట్ నం.15, 2వ లేన్, ఎస్‌కెడిజి ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ-520008.

ఏదైతే, నిర్వమించిన రికవరీ సర్టిఫికేట్ తేదీ 05.07.2022 నాటి ఓ.ఎ.నం.453 ఆఫ్ 2018 లో రూ. 5,79,64,475/- మైనస్ రూ. 1,68,33,000/-లు తీసివేసి 02.04.2018 నుండి రియలైజేషన్ వరకు, నెలవారీగా 16.75% వార్షిక తదుపరి వడ్డీతోపాటు వసూలుచేయుట కొరకు, దిగువ పేర్కొన్న స్థిరాస్తులను విక్రయించవలసిందిగా గౌరవ ప్రిసీడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచేత క్రింది సంతకందారు ఆదేశించారు.
మీరు, పై పేరుగల సర్టిఫికేట్ డెటర్స్/ డిఫెండెంట్స్‌కు తెలియజచేయబడుచున్నది ఏమనగా, ఈ నోటీసు బట్వాడా అయిన తేదీ నుండి పదిహేను (15) రోజులకు లేదా ఆ తరువాత అమ్మకం యొక్క ప్రొక్లెమేషన్ నిర్వహించుట కొరకు నిర్ణయించబడినది మరియు దాని నియమాలలో సెటిల్‌మెంట్‌చేస్తారని ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది.
సదరు ఆస్తులు లేదా అందులోని ఏవేని భాగంకు అనుబంధానికి ఏవేని రుణభారాలు, చార్జీలు, క్లెయింలు లేదా బకాయిలును క్రింది సంతకందారు దృష్టికి తేవలసిందిగా కోరబడుచున్నది.

ఆస్తి ప్రమాణాలు
షెడ్యూలు-ఎ
ఎన్. నాగేశ్వర రావు, తండ్రి వెంకట సుబ్బయ్య పేరునగల కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, ఇబ్రహీంపట్నం గ్రామం, బ్లాక్ 'ఓ' ట్రక్ టెర్మినల్, డోర్ నం.24-32 దగ్గర, ఆర్.ఎస్.నం.55 పార్ట్& 56 పార్ట్ వద్ద, అసెస్మెంట్ నం. 4341తో దానిపై నిర్మించిన భవనాలు మరియు 4011.10చ.గ.లు (3353.80చ.మీ.లు) విస్తీర్ణంతో ఇండస్ట్రియల్ ల్యాండ్ యొక్క ఈక్విటేబుల్ తాకట్టు. సరిహద్దులు: తూర్పు: 60 అ.ల వెడల్పు రోడ్డు-95అ.లు, దక్షిణం: 80అ.ల వెడల్పు రోడ్డు-95అ.లు, పడమర: ఇతరుల ప్లాట్లు-380అ.లు, ఉత్తరం: సిటీబస్ టెర్మినల్ & సైట్ల భాగం-380అ.లు మరియు డోర్ నం.24-32 దగ్గరలోని ఆస్తి.

షెడ్యూలు-బి
శ్రీ ఎన్. నాగేశ్వర రావు, తండ్రి వెంకట సుబ్బయ్య పేరునగల ఉత్తర ప్రదేశ్, ఘాజియాబాద్, హోమరాయన్ గోపీనాథ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, కర్కమదన్ గ్రామం, ఖాస్ర నం.24, ఆస్తి నం.166/82 & 167/83 వద్దగల ఏసి షీటెడ్ షెడ్ & పక్కా 2 అంతస్తుల భవనముతో 1200.00చ.గ.ల విస్తీర్ణంతో ఇండస్ట్రియల్ ల్యాండ్ యొక్క ఈక్విటీ తాకట్టు.
పార్ట్-ఎ: ఘాజియాబాద్, పోర్గన లోని, కడ్‌కడ్ గ్రామం, నం.167/83 (ఖాస్ర నం.24 మిన్ నకుగాను కొలతలు 800చ.గ.లుకుగాను 200చ.గ.లు) గల ఇండస్ట్రియల్ ల్యాండ్ మరియు భవనము.
పార్ట్-బి: ఘాజియాబాద్, పోర్గన లోని, కడ్‌కడ్ గ్రామం, నం.166/82 (ఖాస్ర నం.27నకుగాను కొలతలు 400చ.గ.లుకుగాను 200చ.గ.లు) గల ఇండస్ట్రియల్ ల్యాండ్ మరియు భవనము. **సరిహద్దులు:** తూర్పు: గంగవేగ ఇంక్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద భవనము, దక్షిణం: 30అ.ల వెడల్పు రోడ్డు, పడమర: అంగూరి దేవి ఆస్తి, ఉత్తరం: కిర్పో దేవి ఆస్తి.

షెడ్యూలు-సి
ఎన్. నాగేశ్వర రావు, తండ్రి వెంకట సుబ్బయ్య పేరునగల ఒక పార్కింగ్ స్థలముతోపాటు 1745చ.అ.ల (162.17చ.మీ.లు) ప్లింత్ ఏరియాతో కర్నాటక రాష్ట్రం, బెంగళూరు, బెంగళూరు సౌత్ తాలూక, ప్రస్తుతం బిబిఎంపి రెవెన్యూ పరిధిలో, ఉత్తరహళ్లి, హుబ్లి, గుబ్బలత గ్రామం వద్ద సర్వే నం.7,9& 13గల కర్వ్‌డ్ ఔట్ ల్యాండ్ భాగంగా మార్చబడిన మున్సిపల్ ఖాతా నం.1208/7,9,13 లోగల మంత్రి ట్రాన్‌క్విల్ వద్దగల బహుళ అంతస్తుల భవనములో 13వ అంతస్తు (భవనము నం.సి) పై ఫ్లాట్ నం.1306తో నివాసిత ఫ్లాట్ యొక్క ఈక్విటేబుల్ తాకటు. సరిహద్దులు: తూర్పు: సర్వే నం.10&11లో ప్రైవేట్ ఆస్తి & ఎంట్రీ& ఎగ్జిట్ వే. దక్షిణం: ప్రైవేట్ ఆస్తి సర్వే నం.15, పడమర: మొదటగా అభివృద్ధిచేయుటకు వెండర్స్‌కు చెందిన సర్వే నం.13&7 యొక్క మిగతా ల్యాండ్, ఉత్తరం: ప్రైవేట్ ఆస్తి- సర్వే నం.లు 7&9 యొక్క మిగతా ల్యాండ్.

(విశాఖపట్నం వద్ద ఈ ట్రిబ్యునల్ ముద్ర వేసి నా స్వహస్తాలతో 21 మార్చి, 2024న ఇవ్వబడినది)
(బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
SEAL
రికవరీ ఆఫీసర్-2
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం.

కాపీ టు:
1. ది సబ్-రిజిస్ట్రార్, ఎస్ఆర్ఓ ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా- వారి రికార్డుల్లో ఎంట్రీచేయుట కొరకు;
2. ది సబ్-రిజిస్ట్రార్, ఎస్ఆర్ఓ ఘాజియాబాద్, ఉత్తర ప్రదేశ్;
3. ది సబ్-రిజిస్ట్రార్, హుబ్లి, బెంగళూరు సౌత్ తాలుక, కర్నాటక;
4. ది ఎంఆర్ఓ, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణా జిల్లా;
5. ది తహసీల్, ఘాజియాబాద్, ఉత్తర ప్రదేశ్;
6. ది మున్సిపల్ కమిషనర్, బిబిఎంపి, బెంగళూరు, కర్నాటక రాష్ట్రం;
7. ది బ్రాంచి మేనేజర్, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బెంజ్ సర్కిల్, విజయవాడ-ఈ నోటీసును అందరు సిడిలు మరియు పై సంబంధిత అధికారులు మరియు సంబంధిత సెక్రటరీ, గ్రామ/వార్డు సచివాలయం వారికి అక్నాలెడ్జిమెంట్ డ్యూ గల రిజిస్టర్డు పోస్టుద్వారా & వ్యక్తిగతంగా బట్వాడాచేయుట మరియు 15 రోజుల్లోగా ట్రిబ్యునల్‌కు సరైన రిపోర్టును దాఖలుచేయవలెను.
8. నోటీసు బోర్డు, DRT, విశాఖపట్నం.

TYGER HOME FINANCE
టైగర్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శిఖర్, మిథాఖలి సర్కిల్ దగ్గర, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-380009, గుజరాత్, ఇండియా.
కార్పొరేట్ ఆఫీస్: వన్ బికెసి, సి-వింగ్, 1004/5, 10వ అంతస్తు, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400 051, మహారాష్ట్ర, ఇండియా. **CIN: U65999GJ2017PTC098960, వెబ్‌సైట్: www.adanihousing.in**

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

దిగువ సంతకందారు **టైగర్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** (గతంలో మెస్సర్స్ అదానీ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అని పిలువబడేది) యొక్క అధీకృత అధికారి, జూన్ 6, 2024 నాటి ఇన్కార్పొరేషన్ సర్టిఫికేట్ ద్వారా, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రిజిస్ట్రార్ఆఫ్ కంపెనీస్ కార్యాలయం జారీ చేసింది, దీని తర్వాత 'THFPL'ని సూచించబడింది) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టంలోని రూల్ 8(1)కి అనుగుణంగా మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదవబడిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, ప్రతి ఖాతాకు ఎదురుగా పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు/లు జారీచేశారు, నోటీసు(లు)/నోటీసు స్వీకరన తేదీ నుండి 60 రోజులలోపు ప్రతి ఖాతాకు ఎదురుగా పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని సంబంధిత రుణగ్రహీత/లు కోరుతున్నారు.
రుణగ్రహీత/లు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, ప్రతి ఖాతాకు వ్యతిరేకంగా పేర్కొన్న తేదీలలో, పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని/ఆస్తులను స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.
ప్రధానంగా రుణగ్రహీత/లు మరియు సాధారణంగా ప్రజలు ఆస్తి/ఆస్తులతో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తి/ఆస్తులతో ఏదైనా లావాదేవీ రుణ ఒప్పందం ప్రకారం మొత్తం మరియు వడ్డీకి **టైగర్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** (అదానీ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్) ఛార్జీకి లోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) మరియు (9)లోని నిబంధనలకు రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానిస్తున్నాము.

క్ర సం.	రుణ ఖాతా నెం./ పాత రుణ ఖాతా నెం.	రుణగ్రహీత / సహ-రుణగ్రహీత / హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేది& మొత్తం	లాంఛనప్రాయ/ భౌతిక స్వాధీనతా
1	808HLL001168446 108MSM001073056	లేట్ శ్రీ చొప్ప రాము, వారి చట్టపరమైన వారసుడు ద్వారా 1) మరియు సహ-రుణగ్రహీత శ్రీమతి చొప్ప వీరనాగ మల్లేశ్వరి (మరణించిన వ్యక్తి భార్య), చట్టపరమైన వారసురాలు 2) మైనర్ కుమారుడు (మరణించిన వ్యక్తి కుమారుడు), చట్టపరమైన వారసులు 3) మైనర్ కుమార్తె (మరణించిన వ్యక్తి కుమార్తె) చొప్ప వీరనాగ మల్లేశ్వరి	18 డిసెంబర్-24/ 18 డిసెంబర్-24 నాటికి రూ.11,69,175/-	12 మార్చ్, 2025 లాంఛనప్రాయ స్వాధీనతా

తనఖాపెట్టిన ఆస్తి చిరునామా: డాక్యుమెంట్ అసెస్మెంట్ నెం.777 ప్రకారం డోర్ నెం.6-155, కోదూరుపాడు గ్రామం & పంచాయతీ, బాపులపాడు మండలం, కన్నుమోలె సబ్-డివిజన్, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని 73 చ.గ.లు లేదా 61.32 చ.మీ.ల విస్తీర్ణపు పూర్తి స్థలంలో సర్వే నెం.145/9 లోగల ఆస్తి మొత్తం భాగం సరిహద్దులుగా: తూర్పు: 4 గజాల వెడల్పు పంచాయతీ బజార్, పడమర: 4 గజాల వెడల్పు పంచాయతీ బజార్, ఉత్తరం: రెడ్డి అచ్చుత రావు ఆస్తి, దక్షిణం: సాలుమూరి క్రిష్ణ ఆస్తి.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 20-03-2025
* అనువాదంలో తేడా ఉంటే, ఇంగ్లీష్ వెర్షన్‌ను పరిగణలోకి తీసుకోబడును.
టైగర్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు
సం/- అధీకృత అధికారి

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank
శాఖా కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హోసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం(రూ.)	శాఖ పేరు
1.	రాఘవేంద్ర డిజిటల్ ఫోటో స్టూడియో, శ్రీనివాసరావు ఉచ్చుల మరియు ఉచ్చుల సుబ్బారావు/దీని ప్రొప్రైటర్. శ్రీనివాసరావు ఉచ్చుల ద్వారా ప్రాతినిధ్యం, డో.నం.9 253ఎ, గౌరి శంకర పురం, గుడివాడ గ్రామం, కృష్ణాజిల్లా, గుడివాడ-521301/ 061105500353	(లోన్ డాక్యుమెంట్/ ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం ఎ.పి., కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, గుడివాడ సబ్ రిజిస్ట్రీ అధికార పరిధిలో ఉన్న మున్సిపల్ వార్డు నం.16, ఆర్.ఎస్.నం.134/2 లో ఉన్న బేరింగ్ డో.నం.16/141-1 తో "చంటి అపార్టుమెంట్స్ ఫేజ్-2" గా పేర్కొనబడే అపార్టుమెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం.జి.1 మొత్తం ఉన్న ప్లింత్ ఏరియా 816 చ.అ.లు. తో పాటు సాధారణ ఏరియా, అవిభక్త వాటా 24 చ.గ.లు. లేదా 20.06 చ.మీ.లు. బయట 361 చ.గ.లు. మరియు ప్రస్తుతం ఎలమంచిలి రామకృష్ణ, తండ్రి. శేషగిరిరావు ఆధీనం క్రింద ఉన్న డాక్యుమెంట్ నం.4599/2009 (డాక్యుమెంట్ నం.4599/2009 ప్రకారం కొలిచే ఏరియా హద్దులు : ఉత్తరం : ఉపదృష్ట సత్రం సైట్ మరియు ఉమ్మడి గోడ మరియు కంయక పరమేశ్వర గుడి, ఉపదృష్ట సత్రం ఫ్లాట్ సరిహద్దులు మరియు ఉమ్మడి గోడ, దక్షిణం : స్థలం సరిహద్దులు, దక్షిణం : కాల గంగాధర శాస్త్రి సైట్ కాంపౌండ్ గోడ మరియు మున్సిపల్ బజారు. ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు : శరత్ థియేటర్ కాంపౌండ్ గోడ, పడమర : స్థలం సరిహద్దులు : పడమర : చంటి బిల్డర్స్ ఫేజ్-1, ఫ్లాట్ సరిహద్దులు : పడమర : గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ నం.ఎఫ్.జి.2. లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 17 మార్చి, 2025	December 11, 2024 Rs. 11,98,548.40/-	గుడివాడ మరియు విజయవాడ

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 20 మార్చి, 2025 **అధీకృత సెక్రెటరీ**
ప్రదేశం : గుడివాడ మరియు విజయవాడ **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున**

బొబ్బిలి వీణల తయారీకి పనస కలప కొనుగోలు

- మంత్రి సవిత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బొబ్బిలి వీణల తయారీదారులకు అవసరమైన ముడి సరుకు, పనస చెక్కను ఇతర రాష్ట్రాల నుంచి ప్రభుత్వమే కొనుగోలు చేసి అందజేస్తుందని రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్ సవిత పేర్కొన్నారు. రాష్ట్రంలో కొత్తగా లేపాక్షి షోరూమ్‌లు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బుధవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సందర్భంగా బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ప్రపంచ గుర్తింపు పొందిన బొబ్బిలి వీణ తయారీదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వారికి అవసరమైన ముడి సరుకు పనస చెక్కను అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విస్తారంగా పనస చెట్ల పెంపకానికి చర్యలు తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. ఇందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ కూడా రూపొందించినట్లు తెలిపారు. ఇదే విషయంపై అటవీ, గిరిజన సంక్షేమ శాఖాధికారులతో చర్చించామన్నారు. వీణ తయారీకి 30 ఏళ్లు పెరిగిన పనస చెట్టు కలప మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుందన్నారు. బొబ్బిలి వీణల మార్కెటింగ్ సదుపాయానికి చర్యలు తీసుకుంటున్నట్లు, అందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా లేపాక్షి షోరూమ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. తిరుపతిలో నిలిచిపోయిన హ్యాంగ్‌క్రాఫ్ట్ విలేజ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత పేర్కొన్నారు. బొబ్బిలి చీరలకు కూడా ప్రాచుర్యం తీసుకొస్తామన్నారు. హస్తకళాకారులకు సిఎం, పిఎం ఎంతో ప్రోత్సహిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. శాసనసభ, మండలి సభ్యులకు బనానా ఫైబర్‌తో రూపొందించిన హ్యాండ్ బ్యాగ్‌లను అందించామని మంత్రి వెల్లడించారు.

జిల్లాల వారీ అసైన్‌మెంట్ కమిటీలు

- నిషేధిత జాబితా నుంచి తొలగించిన వాటిలో 5 లక్షల ఎకరాల్లో అక్రమాలు
- మంత్రివర్గ ఉపసంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా కార్యాచరణను సిద్ధం చేసేందుకు వీలుగా 'భూ పరిపాలన సంస్కరణల'పై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం బుధవారం సచివాలయంలో భేటీ అయ్యింది. రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన జరిగిన భేటీకి మంత్రులు పయ్యావుల కేశవ్, పి నారాయణ, టిజి భరత్, ఆనం రామనారాయణరెడ్డి, ఎన్ఎండి ఫరూఖ్ హాజరయ్యారు. సమావేశం అనంతరం మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. మంత్రివర్గ ఉపసంఘంలో ప్రధానంగా ఐదు అంశాలపై చర్చించామన్నారు. అందులో ఫ్రీహోల్డ్, 22(ఎ) భూములు, అందరికీ ఇళ్లు, నాలా అసైన్‌మెంట్ కమిటీల ఏర్పాటుపై లోతుగా చర్చించినట్లు వెల్లడించారు. అత్యవసరంగా అసైన్‌మెంట్ కమిటీలను జిల్లాల వారీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మిగిలిన అంశాలపై ఏప్రిల్ 16న రెండోసారి జరగనున్న భేటీలో కీలక నిర్ణయాలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫ్రీ హోల్డ్ చేసిన భూములు 5 లక్షల ఎకరాల్లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు ప్రభుత్వం గుర్తించిందన్నారు. వీటిని ఏం చేయాలనే అంశంపై లోతుగా చర్చించామని, మరో సమావేశం నాటికి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరికీ ఇళ్ల పథకం కింద గత వైసిపి ప్రభుత్వంలో చోటుచేసుకున్న అవకతవకలపై నిగ్గు తేల్చాలని భేటీలో నిర్ణయించామన్నారు. ప్రస్తుతం పేదలకు ఇళ్ల పట్టాలు, అక్రమంగా కట్టుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించే అంశంపై ఒక విధానాన్ని రూపొందించాలని మంత్రివర్గ ఉప సంఘంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్‌లో భాగంగా నాలా అనుమతుల్లో వేగాన్ని పెంచేలా చట్టంలో మార్పులపై చర్చించామని, ప్రతి పేదవాడికీ న్యాయం చేయడంతోపాటు పారిశ్రామిక వేత్తలకు అనువైన వాతావరణం కల్పించేలా భూ పరిపాలనలో సంస్కరణలను ప్రతిపాదిస్తామన్నారు.

జిఓ నెంబరు 30 ద్వారా పేదలు ఆక్రమించి ఇళ్లు కట్టుకున్నా అభ్యంతరం లేని స్థలాలను మాత్రమే క్రమబద్ధీకరిస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల అంశాల కింద పేదలకు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ, జిఓ ఎంఎస్ నెంబరు 55తో తలెత్తుతున్న సమస్యలు గురించి సభ్యులు బోడే ప్రసాద్, బోండా ఉమామహేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామ్మోహన్‌రావు వెలిబుచ్చిన పలు అనుమానాలకు మంత్రి సమాధానమిచ్చారు. ఫ్రీ హోల్డ్ చేసిన అసైన్డ్ ఇళ్ల పట్టాల క్రమబద్ధీకరణ జిఓ నెంబరు 30 పరిధిలోకి రావన్నారు. ఫ్రీ హోల్డ్ చేసిన అసైన్డ్ భూముల విషయంలో పేదలకు న్యాయం చేసేలా తీసుకోవాల్సిన చర్యలపై మంత్రివర్గ ఉపసంఘం చర్చిస్తుందన్నారు. ప్రాంతాల వారీ ఎమ్మెల్యేలతోనూ సమావేశాలు ఏర్పాటు చేసి ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణలో పేదలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ నిర్వాసితులకు న్యాయం చేయాలి : పల్లా శ్రీనివాస్

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు భూసేకరణ కింద నిర్వాసిత రైతులకు నేటికీ నూటికి నూరు శాతం న్యాయం జరగలేదని, అందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. విశాఖపట్నం రైతులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, కుటుంబంలో ఉద్యోగం, నష్టపరిహారం గురించి అడిగిన ప్రశ్నకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానమిస్తూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం 22,296 ఎకరాల 29 సెంట్ల భూమిని సేకరించారన్నారు. ఇందులో పెదగంట్యాడ, గాజువాక మండలాల్లో ఉన్న 12,591.65 ఎకరాల ప్రైవేట్ భూమి, 9,674.64 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. ప్రైవేట్ భూమికి సంబంధించి పరిహారంగా రూ.23,40,78,658.45, ప్రభుత్వ భూమికి పరిహారంగా రూ.1,40,74,288.25 చెల్లించారన్నారు. నిర్వాసితులకు సంబంధించి మొదటగా 17,098 ఆర్-కార్డులు జారీ చేశారని, ఇందులో బోగస్ కార్డులను రద్దు చేసిన తర్వాత సందేహాస్పద కార్డులను నిలిపివేసిన అనంతరం 15,907 నిజమైన ఆర్-కార్డులు ఉన్నాయన్నారు. 15,283 నిర్వాసిత ఆర్- కార్డులు 107 చదరపు గజాల స్థలంలో ఇంటి స్థలాలను కేటాయించామన్నారు. 8,010 మంది నిర్వాసిత ఆర్-కార్డుదారులకు ఉపాధి కల్పించినట్లు తెలిపారు. ఇంకా 7,897 మంది నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. 624 మంది నిర్వాసితులకు ఇంకా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాల్సి ఉందని త్వరలోనే ఇస్తామన్నారు. 20 మంది రైతులకు భూ సేకరణకు సంబంధించిన నష్టపరిహారం ఇవ్వాల్సి ఉందన్నారు. వీరికి సంబంధించిన కోర్టు కేసులు ఉన్నాయని, వాటిని త్వరగా పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తామన్నారు.

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత

- వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రుల్లో వైద్యుల కొరత ఉన్న విషయం నిజమేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఆయన పభుత్వ ఆసుపత్రుల్లో సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో మొత్తం 369 అసిస్టెంట్ ప్రొఫెసర్లు అవసరం ఉండగా ప్రస్తుతం 153మంది మాత్రమే అందుబాటులో ఉన్నారన్నారు. ఇంకా 216 ఖాళీలు ఉన్నాయని మొత్తం మీద 59శాతం మేర ఖాళీలున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 43మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించామన్నారు. ఈనెల26న వాకిన్ ఇంటర్వ్యూను చేపడుతున్నట్లు తెలిపారు.

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం UNI MONI FINANCIAL SERVICES LIMITED ద్వారా **24.03.2025** ఉదయం 10.00 గంటలకు దిగువ ఇవ్వబడిన సంబంధిత కేంద్రాలలో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేస్తున్నాం. వేలం వేయబోయే బంగారు ఆభరణాలు బకాయిలు చెల్లించడంలో విఫలమైన మా వివిధ కస్టమర్ల రుణఖాతాలకు చెందినవి., ఈ రుణ గ్రహీతలకు మా వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడ్డాయి. మా వివిధ కస్టమర్లు గడువు వ ు గిసిన ఋణం తిరిగి చెల్లించనందున వేలం వేయడం జరుగుతుంది. ఈ క్రింద వేలం వేయబడే బంగారు ఆభరణం బ్రాంపేరుతో పేర్కొన్నాం.

Auction Centre Address & Loan Nos: GUNTUR (GNR - D.NO 5-87-27, 1st Floor, Opp KFC Restaurant, Main Rd, Lakshmipuram, Guntur - 522007, Contact No :7893799967) 2141348, 2137570.

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

డిమాండ్ నోటీసు

Notice under Sec.13 (2) read with Sec.13 (3) of Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002.

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/కో-ఆబ్లిగెంట్(లు)/హామీదారు(లు): 1. మెస్సర్స్ సంధ్యాన గ్రానైట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని **శ్రీ సోమేపల్లి రాధ,** ఎస్.నెం.411, రాజుపాలెం గ్రామం, మార్టూరు మండలం, ప్రకాశం జిల్లా-523301. **2. శ్రీ సోమేపల్లి రాధ,** భర్త: సోమేపల్లి సురేష్, డి.నెం.9-476, సి.ఆర్ నగర్, 1వ లైన్, ఆర్.టి.సి బస్టాండ్ పక్కన చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616 (ఋణగ్రహీతలు). **3. శ్రీ సోమేపల్లి సురేష్,** తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం.9-476, సి.ఆర్. నగర్, 1వ లైన్, ఆర్.టి.సి బస్టాండ్ పక్కన, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616 (హామీదార్లు).

నేచర్ ఆఫ్ లిమిట్	లోన్ మంజూరు చేసిన మొత్తం	లోన్ బకాయి మొత్తం(రూ.)
OCCGN	Rs.49,00,000.00	Rs.95,77,862.68

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా: షెడ్యూల్-1: ప్రకాశం జిల్లా, మార్టూరు సబ్ జిల్లా, రాజుపాలెం గ్రామపంచాయితీ ఏరియా, రాజుపాలెం గ్రామం, సర్వే.నెం.410/డిలో ఎకరా 3.05 సెంట్లలలో విస్తీర్ణం ఎకరా 1.27 సెంట్లు శ్రీ సోమేపల్లి సురేష్, తండ్రి: వెంకటేశ్వర్లు గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** సోమేపల్లి రవీంద్రనాథ్ గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** సోమేపల్లి రవీంద్రనాథ్ గారికి చెందిన ఆస్తి, **పడమర:** అమిరినేని శ్రీనివాసరావు గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** వాగు.

అమ్మా/ అయ్యా,

విషయం: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి-నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు లోన్ అకౌంట్ క్రింద మా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను **ది.29-10-2018**న నిరర్థక ఆస్తిగా (NPA) వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు **ది. 31-12-2024** నాటికి మొత్తము **రూ. 95,77,862.68 (అక్షరాలా తొంభై ఐదు లక్షల డెబ్బై ఏడు వేల ఎనిమిది వందల అరవై రెండు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే).** అనేక మార్లు విన్నపములు చేసినప్పటికి, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు/మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పంద రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంక్‌కు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము /డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

గమనిక: పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించి 01.02.2019 నాటి డిమాండ్ నోటీసును ఉపసంహరించుకుంటున్నట్లు దయచేసి గమనించండి.

తేది : 12-03-2025 **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

గేట్ పరీక్షలో నరసరావుపేట వాసికి 6వ ర్యాంక్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఐఐటి నిర్వహించిన రూర్కి-2025 గేట్ పరీక్ష ఫలితాల్లో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు చెందిన పెంటేల జశ్వంత్ భవానీ జాతీయ స్థాయిలో 6వ ర్యాంక్ సాధించారు. పరీక్ష ఫలితాలను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బుధవారం విడుదల చేసింది. ఎంతో ప్రతిష్టాత్మకమైన గేట్ పరీక్ష దేశ వ్యాప్తంగా లక్షల మంది అభ్యర్థులు రాయగా నరసరావుపేటకు చెందిన ప్రముఖ న్యాయవాది పెంటేల రాజశేఖర్ (రాజా) కుమారుడు జశ్వంత్ భవానీ ఎలక్ట్రానిక్స్ - కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అత్యుత్తమ ర్యాంకు సాధించడంపై పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ముంబైలో 5జి సిస్టమ్స్‌లో ఏడాదిపాటు ఉద్యోగం చేసిన జశ్వంత్ భవానీ అనంతరం దాన్ని వదిలేసి గేట్ పరీక్షకు సిద్ధమయ్యారు. తన విజయంలో కుటుంబ సభ్యులు, అధ్యాపకుల ప్రోత్సాహం మరువలేనిదని ఈ సందర్భంగా జశ్వంత్ భవానీ అన్నారు. లక్ష్య సాధనకు కఠోర శ్రమ అవసరమని, ఎప్పటికప్పుడు తన తండ్రి వెన్ను తట్టి ప్రోత్సహించారని, ఈ విజయాన్ని తన తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నాని తెలిపారు.

హంద్రీనీవా కాల్వలపై మండలిలో రభస

- పోడియం వద్ద వైసిపి సభ్యుల నిరసన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

హంద్రీనీవా కాలువల అభివృద్ధిపై బుధవారం శాసన మండలి ప్రశ్నోత్తరాలలో వాడీవేడిగా చర్చ జరిగింది. అధికార టిడిపి కూటమి, ప్రతిపక్ష వైసిపి సభ్యుల పరస్పర ఆరోపణలతో రభస చోటుచేసుకుంది. వైసిపి సభ్యుడు వై.శివరామిరెడ్డి అడిగిన ప్రశ్నకు జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ కాలువల అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కేవలం జీవోలు ఇచ్చారే కానీ పనులు చేయలేదన్నారు. కూటమిప్రభుత్వం ప్రస్తుతం బడ్జెట్‌లో రూ.3240 కోట్లు కేటాయించిందని, ప్రస్తుతం ఉన్న నీటి విడుదల సామర్థ్యం 2200 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కులకు పెంచేవిధంగా ప్రణాళిక రూపొందించినట్లు మంత్రి తెలిపారు. తరువాత ఈ సామర్థ్యంను 6300 క్యూసెక్కులకు పెంచుతామని తెలిపారు. అయితే వైసిపి సభ్యుడు శివరామిరెడ్డి మాట్లాడుతూ సిమెంట్ లైనింగ్‌తో కాల్వలను ఏర్పాటు చేస్తే ఇబ్బందులు వస్తాయని తెలిపారు. కాల్వలను విస్తరించి అభివృద్ధి చేయాలని, పరిసర గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటలకు నీరు అందేలా చర్య లు తీసుకోవాలన్నారు. వైసిపి ప్రభుత్వంమే సిమెంట్ లైనింగ్ పనులకు అనుమతి ఇచ్చిందని మంత్రి గుర్తు చేయగా తాము గత ప్రభుత్వంలోనే ఈ ప్రతిపాదన వ్యతిరేకించడం వల్లనే పనులు ఆగిపోయాయని, కూటమి ప్రభుత్వం తిరిగి పాత ప్రతిపాదనల మేరకు పనులు చేయడం తగదన్నారు. 700 కిలో మీటర్ల పొడవున ఉన్న కాల్వల వల్ల రాయలసీమలలోని కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీరు అందుతుందన్నారు. మంత్రి నిమ్మల గత ప్రభుత్వంపై విమర్శలు చేయడంతో వైసిపి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో వైసిపి సభ్యులు మండలి చైర్మన్ పోడియం ముందుకు దూసుకువచ్చి నిరసన తెలిపారు. దీంతో వైసిపికి, టిడిపి సభ్యుల మధ్య వాగ్వావాదం జరిగింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఏదో ఒక సాకుతో వాకౌట్ చేయడానికి వైసిపి సభ్యులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇందుకు ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రశ్నకు సమాధానం చెప్పకుండా, సభ్యుడు ఆవేదనను వినకుండా గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

హమాలీ కూలిరేట్లు పెంచుతూ జిఓ జారీ పట్ల హర్షం

- ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల సంస్థ హమాలీల రాష్ట్ర యూనియన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

హమాలీల కూలిరేట్లు పెంచుతూ ఎరియర్స్‌తో సహా చెల్లించేందుకు ప్రభుత్వం జిఓ ఆర్‌టి నెంబరు 14ను జారీ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల సంస్థ హమాలీల రాష్ట్ర యూనియన్ (సిఐటియు) అనుబంధం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం సచివాలయంలో రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్ ఉదయ భాస్కర్‌రావు, రాష్ట్ర కోశాధికారి బి ఆంజనేయులు, నాయకులు శేఖర్, డి నారాయణ స్వామి, కె రాంబాబు కలిసిన వారిలో ఉన్నారు. హమాలీలకు ఇఎస్ఐ అమలు, ఇపిఎఫ్ అమల్లో ఉన్న లోపాలు సరిదిద్దడం, కొత్తవారి పేర్లు చేర్చడం, సొంత గోడౌన్లు నిర్మించడం సమస్యలు పరిష్కరించాలని మంత్రిని కోరారు.

ఎరువుల కొరత లేకుండా చర్యలు

- వ్యవసాయశాఖ కమిషనర్ ఢిల్లీరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రానున్న ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. బుధవారం వ్యవసాయశాఖ రాష్ట్ర కార్యాలయం నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లాల మార్క్‌ఫెడ్ అధికారులు, రైల్వే వాగన్ రేక్ పాయింట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖరీఫ్‌కు ఎరువుల సరఫరా ప్రణాళిక, ఎరువులను అందుబాటులో ఉంచడంపై దృష్టిసారించాలన్నారు. వ్యవసాయ అధికారులు ఎరువులను అందుబాటులో ఉంచడంలో క్షేత్ర స్థాయిలో పంట పరిస్థితులకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కోరారు. గత ఖరీఫ్‌లో సమృద్ధిగా ఎరువులను తెప్పించినా కొన్ని ప్రాంతాల్లో యూరియా కొరత ఏర్పడి రైతులు ఇబ్బంది పడిన విషయాన్ని గుర్తు చేశారు. అటువంటి పరిస్థితులు తిరిగి పునరావృతం కాకుండా జిల్లాస్థాయి అధికారులు ఎరువుల సరఫరాలోని వివిధ దశలను క్షుణ్ణంగా సూక్ష్మ పరిశీలన చేయవలసినదిగా ఆదేశించారు.

మంత్రి దృష్టికి అంగన్వాడీల సమస్యలు

వినతిపత్రం అందజేసిన యూనియన్‌ల నాయకులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్వాడీలకు గ్రాట్యూటీ జిఓలో మార్పులు చేయాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి జి సంధ్యారాణికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్‌ల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శులు కె సుబ్బరావమ్మ, నాయకులు ఎన్‌సిహెచ్ సుప్రజ, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) నాయకులు విజయదుర్గ, ఎపి ప్రగతిశీల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) పి పద్మ వెలగపూడిలోని సచివాలయంలో మంత్రిని బుధవారం కలిసి అంగన్వాడీల సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. వేసవి సెలవులు నెల రోజులు ఇవ్వాలని కోరారు. యాప్‌లన్నీ ఒకటిగా చేయాలని, వేతనాలు పెంచాలని పేర్కొన్నారు.

సమస్యలపై మంత్రి సంధ్యారాణి స్పందిస్తూ.. వేసవి సెలవులు ఇవ్వనున్నట్లు, మినీ వర్కర్స్‌ను మెయిన్ వర్కర్స్‌గా మారుస్తూ ఉత్తర్వులు ఇస్తామని, అన్ని యాప్‌లను ఒక్కటిగా చేస్తున్నామని తెలిపారు.

సమస్యలను పరిష్కరించాలని సిఎస్‌ను కోరిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

అంగన్వాడీలకు వేతనాలు పెంపు, మినీ సెంటర్లకు మెయిన్‌లుగా సవరిస్తూ ఉత్తర్వులు విడుదల, తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌ను పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు, బి గోపిమూర్తి కోరారు. సచివాలయంలో బుధవారం సిఎస్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గ్రాట్యూటీ జిఓ 8 సవరించాలని, 42 రోజుల సమ్మె మినిట్స్‌ను అమలు చేయాలన్నారు. సిఎస్‌ను కలిసిన వారిలో అంగన్వాడీ యూనియన్‌ల నాయకులు ఉన్నారు.

గాజాపై ఇజ్రాయిల్ మారణ హోమాన్ని ఖండించండి

- సిఐటియు పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గాజాపై ఇజ్రాయిల్ దాడులను మానవతావాదులు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ దాడులకు మద్దతు ఇస్తున్న అమెరికా తీరును వ్యతిరేకించాలని కోరారు. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు బుధవారం ప్రకటన విడుదల చేశారు. దోహాలో రెండో దఫా కాల్పుల విరమణ చర్చలు జరుగుతుండగా, గాజాపై ఇజ్రాయిల్ విరుచుకుపడిందన్నారు. ఈ బాంబు దాడిలో 356 మందిని పొట్టన పెట్టుకుందని తెలిపారు. ఇంతకుముందు ఒప్పందాన్ని బేఖాతరు చేస్తూ గాజాకు అన్ని రకాల మానవతా సహాయాన్ని, ఆహారం, మందులు, ఇంధనం తదితర సహాయాలను నిలిపివేసిందన్నారు. దీంతో పాలస్తీనాలో పిల్లలు ఆకలితో మరణిస్తున్నారని తెలిపారు. తమ బందీలను విడుదల చేయడం లేదని చెప్పి ఇజ్రాయిల్ ఈ దాడి చేసిందన్నారు. హమాస్ దగ్గర బందీలుగా ఉన్న కొద్ది మంది ఇజ్రాయిల్ పౌరులను, ఇజ్రాయిల్ జైళ్లలో ఉన్న వేలాది మంది పాలస్తీనియన్లను ఒప్పందం ప్రకారం దఫదఫాలుగా విడుదల చేస్తున్నారని తెలిపారు. మిగిలిన బందీలను వెంటనే విడుదల చేయకపోతే గాజాను నాశనం చేస్తామని అమెరికా అధ్యక్షులు ప్రకటించిన కొద్ది రోజుల్లోనే ఈ దాడి జరిగిందన్నారు. పాలస్తీనా ప్రజల మరణానికి అమెరికా అధ్యక్షులు ట్రంప్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ దాష్టీకాన్ని భారత ప్రభుత్వం ఖండించాలని కోరారు.

'ఉక్కు'పై కేంద్రం రెండు నాల్కల ధోరణి

- ఎపిసిసి అధ్యక్షులు షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖ ఉక్కుపై కేంద్ర ప్రభుత్వం రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తోందని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. ఒకపక్క ఆంధ్రుల హక్కుకు గౌరవం ఉందంటూనే.. మరోపక్క ప్లాంట్ అమ్మే కుట్రకు ప్రధాని మోడీ ఆజ్యం పోస్తూనే ఉన్నారని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రైవేటీకరణ లేదంటూనే.. ప్లాంట్‌ను అమ్మే నిర్ణయంలో మార్పు లేదంటూ లిఖిత పూర్వక సమాధానం ఇవ్వడమే ఇందుకు నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వానిది పచ్చి మోసమని, ప్లాంట్‌ను ఉద్ధరించామని చెప్పినవన్నీ ఉత్తమాటలేనని అన్నారు. ప్లాంట్‌ను అదానీ కంపెనీకి అప్పనంగా కట్టబెట్టాలని చూస్తున్నారని తెలిపారు. ఈ ప్రక్రియలో కర్త మోడీ, కర్మ, క్రియ బాబు, పవన్ అని చెప్పారు. డిపార్టుమెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అస్సెట్ మేనేజ్‌మెంట్ నుంచి వచ్చిన సమాధానంపై బాబు, పవన్ తమ వైఖరి ప్రకటించాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో వీలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులను కుదిస్తూ తీసుకున్న నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు.

పెట్రోల్ బంకుల మోసాలపై చర్యలేవీ?

- హెచ్‌పిసిఎల్‌ను నిలదీసిన హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

పెట్రోల్ బంకుల్లో మోసాలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంధన కొలతలు తేడాలు ఉండటంపై ఆందోళన వ్యక్తం చేసింది. పెట్రోల్‌లో కిరోసిన్ కలపడం ద్వారా వాహనదారులకు అన్యాయం చేస్తున్నాయని వ్యాఖ్యానించింది. ఇంధన కంపెనీలు కుమ్మక్కైనట్లు స్పష్టమవుతోందని వ్యాఖ్యానించింది. పెట్రోల్ బంకుల మోసాలను హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) దాచిపెడుతోందని ఆగ్రహించింది. కడప, తిరుపతి జిల్లాల్లో రెండు పెట్రోల్ బంకుల మోసాలపై కౌంటర్ దాఖలు చేయాలని హెచ్‌పిసిఎల్‌ను ఆదేశించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఆదేశించింది.

కడప, అరవింద్ నగర్ వద్ద తేజ ఫిల్లింగ్ సెంటర్, తిరుపతి, శెట్టిపల్లి వద్ద ఉన్న తేజ సర్వీస్ స్టేషన్ పెట్రోల్ బంకులు మోసాలపై హెచ్‌పిసిఎల్ చర్యలు తీసుకోవడం లేదని కడప జిల్లా, ఖాజీపేటకు చెందిన వెంకట మహేశ్వర్ రెడ్డి వేసిన పిల్‌పై విచారణను వాయిదా వేసింది.

కింది కోర్టుల్లో ఎపిపి పోస్టుల భర్తీకి చర్యలు

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలోని కింది కోర్టుల్లో ఖాళీగా ఉన్న 42 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల (ఎపిపి) పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నోటిఫికేషన్ జారీ చేయాలంది. రెండు నెలల్లో ఆ ప్రక్రియను మొదలు పెట్టాలంది.

ఎపిపి పోస్టులను పెంచినట్లుగానే ఇతర కేడర్ పోస్టులను కూడా పెంచాలని సూచించింది. ఈ వ్యవహారంపై 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలంది. కింది కోర్టులో పిపిలు, ఎపిపిలు, అసిస్టెంట్ సీనియర్ పిపిల పోస్టుల భర్తీకి ఉత్తర్వులు ఇవ్వాలంటూ అడ్వకేట్ తాండవ యోగేష్ వేసిన పిల్‌పై విచారణను మే 7కు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఆదేశాలు జారీ చేసింది.

తిరుమల నిధులు రోడ్లకు వెచ్చింపుపై పిల్

- ప్రభుత్వ వైఖరి చెప్పాలన్న హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

తిరుపతిలో రోడ్ల నిర్మాణానికి, పారిశుధ్య పనులకు టిటిడి నిధుల వినియోగంపై ప్రభుత్వ వైఖరి తెలియజేయాలని హైకోర్టు కోరింది. రాష్ట్రంతోపాటు టిటిడి, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) తమ వైఖరిని తెలియజేయాలని బుధవారం ఆదేశించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. తిరుపతిలో రోడ్ల నిర్మాణం, పారిశుధ్య పనులకు టిటిడి నిధులను వెచ్చించాలనే నిర్ణయాన్ని జి భాను ప్రకాష్‌రెడ్డి 2023లో వేసిన పిల్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

సోషల్ మీడియా పోస్టులు వ్యవస్థీకృత నేరం ఎలా అవుతుంది?

- పోలీసులు వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

సోషల్ మీడియా పోస్టులు వ్యవస్థీకృత నేరం కిందకు ఎలా వస్తాయో చెప్పాలని పోలీసులను హైకోర్టు ప్రశ్నించింది. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 111 ప్రకారం ఆర్థిక నేరాలు, ఒప్పంద హత్యలు, కిడ్నాప్, దోపిడీ, భూ ఆక్రమణలు, మానవ అక్రమ రవాణా, సైబర్ క్రైమ్ వంటివి వ్యవస్థీకృత నేరాల కిందకు వస్తాయని చెప్పింది. సోషల్ మీడియా పోస్టుల ద్వారా పిటిషనర్లు ఏ విధంగా ఆర్థిక, వస్తు తదితర విధాలుగా లబ్ధి పొందారో లేదో చెప్పాలంది. విచారణను ఈ నెల 26కు వాయిదా వేస్తూ, జస్టిస్ న్యాపతి విజయ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సోషల్ మీడియా పోస్టులకు చెందిన వేర్వేరు కేసుల్లో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ వైసిపి సోషల్ మీడియా వింగ్ మాజీ ఇన్‌ఛార్జి సజ్జల భార్గవ్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అలాగే సోషల్ మీడియా యాక్టివిస్ట్ సిరిగిరెడ్డి అర్జున్‌రెడ్డి కూడా అదే తరహాలో హైకోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా హైకోర్టు పై విధంగా వ్యాఖ్యానించింది.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

డిమాండ్ నోటీసు

Notice under Sec.13 (2) read with Sec.13 (3) of Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002.

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/కో-ఆబ్లిగెంట్(లు)/హామీదారు(లు): 1. శ్రీమతి పోపూరి అనిత (ఋణగ్రహీత), భర్త: శ్రీ పోపూరి వెంకట రత్న ప్రసాద్ (లేట్), ఫ్లాట్ నెం.107, ఎస్.వి.ఆర్స్ నెస్ట్, శ్యామలానగర్, గుంటూరు-522002 (ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ దగ్గర). **2. శ్రీ పోపూరి వెంకట రత్న ప్రసాద్ (లేట్) (కో-ఆబ్లిగెంట్/హామీదారు),** తండ్రి: గోపాల కృష్ణమూర్తి దివంగత శ్రీ పోపూరి వెంకట రత్న ప్రసాద్ గారి చట్టపరమైన వారసులు **(1) శ్రీమతి పోపూరి అనిత (స్వయంగా మరియు శ్రీ పి.యస్వంత్ కృష్ణ తరపున - మైనర్ కుమారుడు మరియు శ్రీమతి పి.ప్రసన్న దీపిక - మైనర్ కుమార్తె),** భర్త: దివంగత శ్రీ పోపూరి వెంకట రత్న ప్రసాద్, ఫ్లాట్ నెం. 107, ఎస్.వి.ఆర్స్ నెస్ట్, శ్యామలానగర్, గుంటూరు - 522002 (ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ దగ్గర). **3. శ్రీమతి పోపూరి అనిత (ఋణగ్రహీత & తనఖాదారు),** భర్త: శ్రీ పోపూరి వెంకట రత్న ప్రసాద్ (లేట్), జాలాది గ్రామం, జగ్గాపురం పంచాయితీ, వార్డు నెం. 1, ఎడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా-522233.

నేచర్ ఆఫ్ లిమిట్	ఎన్.పి.ఏ తేది నాటికి బకాయి మొత్తం	ది.31.12.2024 నాటికి వర్తించని వడ్డీ	31.12.2024 నాటికి బ్యాంక్ చేసిన ఖర్చు ఛార్జీలు	31.12.2024 నాటికి బకాయి మొత్తం (రూ.)
Housing Loan	రూ. 21,66,245.97	రూ. 8,25,342.42	రూ. 1,29,395.98	రూ. 31,20,984.37

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా: ఆస్తి-1: గుంటూరు జిల్లా, ఎడ్లపాడు మండలం, జాలాది గ్రామం, జగ్గాపురం పంచాయితీ, వార్డు నెం.1, డి.నెం.311, డోర్.నెం.1-74లో 320 చ.గ.లలో గ్రౌండ్, మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తు గల నివాస భవనం శ్రీమతి పోపూరి అనిత గారికి చెందినది. హద్దులు: **తూర్పు:** పంచాయితీ బజారు, ప్రభుత్వ లైబ్రెరీ, **దక్షిణం:** పంచాయితీ బజారు, **పడమర:** పోపూరి శ్రీనివాసరావు గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** పోపూరి శివరామయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి.

గౌరవనీయులైన సర్/మేడమ్

విషయం: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి-నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు హౌసింగ్ లోన్ అకౌంట్ క్రింద మా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను **ది.17-08-2018**న నిరర్థక ఆస్తిగా (NPA) వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు **ది. 31-12-2024** నాటికి మొత్తము **రూ. 31,20,984.37 (అక్షరాలా ముప్పై ఒక్క లక్షల ఇరవై వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే).** అనేక మార్లు విన్నపములు చేసినప్పటికి, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు/మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పంద రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంక్‌కు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము /డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

గమనిక: పైన పేర్కొన్న ఆస్తులకు సంబంధించి 01.09.2018 తేదీన జారీ చేయబడిన మునుపటి డిమాండ్ నోటీసు ఉపసంహరించబడిందని దయచేసి గమనించండి.

తేది : 11-03-2025 **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

నచ్చినా.. నచ్చకపోయినా.. టారిఫ్‌లు నిజమే: జైశంకర్

న్యూఢిల్లీ : ఇతర దేశాలపై టారిఫ్‌లు, ఆంక్షల విధింపుపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్‌. జైశంకర్‌కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరికి నచ్చినా, నచ్చకపోయినా ఆ నిర్ణయాలు నిజమేనన్నారు. శక్తిమంతమైన దేశంగా మారే క్రమంలో వాణిజ్య సంబంధాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. రైసీనా డైలాగ్‌ 2025లో మాట్లాడుతూ కేంద్రమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో డొనాల్డ్‌ ట్రంప్‌ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పలు దేశాలపై సుంకాలతో విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలోనే వాణిజ్య పరిమితులు, టారిఫ్‌లు, ఆంక్షలు వంటి వాటికి భారత విదేశాంగ విధానంలో చోటుందా? అని జైశంకర్‌ను అడిగిన ప్రశ్నకు బదులిస్తూ మంత్రి పై విధంగా స్పందించారు. ఈసందర్భంగా అంతర్జాతీయ సంబంధాలను జైశంకర్‌ ప్రస్తావించారు. “దశాబ్దం క్రితంతో పోలిస్తే నేడు అంతర్జాతీయ సంబంధాల్లో నియంతృత్వ ధోరణి తగ్గిందనే భావిస్తున్నా. నేడు చాలా వరకు విభజన రేఖలు చెరిగిపోయాయి” అన్నారు.

గాజాకు మానవతా సాయం నిలిపివేత.. భారత్‌ ఆందోళన

న్యూఢిల్లీ : ఇజ్రాయెల్‌ భీకర దాడులతో గాజా చిగురుటాకులా వణికిపోతోంది. మానవతా సాయం సరిగా అందకపోవడంతో చాలా మంది ఆకలితో అలమటిస్తున్నారు. గాజాలో నెలకొన్న పరిస్థితిపై భారత విదేశాంగశాఖ స్పందించింది. గాజా వాసులకు మానవతా సాయం సరఫరా నిరంతరం కొనసాగాలని పిలుపునిచ్చింది. “గాజాలో నెలకొన్న పరిస్థితిపై భారత్‌ ఆందోళన వ్యక్తం చేస్తోంది. అక్కడి ప్రజలకు నిరంతరం మానవతా సాయం కొనసాగాల్సిందిగా కోరుతున్నాం. చెరలో బందీలుగా ఉన్న వారందరినీ విడిచిపెట్టడం ముఖ్యం” అని పిలుపునిచ్చింది. ఒకవైపు కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపుపై చర్చలకు సిద్ధమవుతుంటే.. మరోవైపు, గాజాపై ఇజ్రాయెల్‌ వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. ఇటీవల పలు ప్రాంతాల్లో జరిపిన దాడుల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయినట్లు తెలిపింది.

జమ్మూలో అనుమానాస్పద మరణాలు

- మృతుల శరీరాల్లో విషపదార్థాలు

శ్రీనగర్‌ : జమ్మూకశ్మీర్‌లోని బధాల్‌ గ్రామంలో 45 రోజుల వ్యవధిలో మూడు కుటుంబాల్లో 17 మంది అనుమానాస్పద రీతిలో మరణించిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. తాజాగా దీనిపై అసెంబ్లీలో స్పందించిన ప్రభుత్వం మృతుల శరీరాల్లో విష పదార్థాల అవశేషాలు ఉన్నట్లు విచారణలో గుర్తించినట్లు తెలిపింది. “బ్యాక్టీరియా లేదా వైరల్‌ మూలంగా ఆ మరణాలు సంభవించలేదని క్లినికల్‌ రిపోర్టులు, ల్యాబొరేటరీ పరిశోధనలు, పర్యావరణ విభాగాల చేసిన విశ్లేషణలు పేర్కొన్నాయి. చనిపోయిన వారు తిన్న ఆహార నమూనాల్లో అల్యూమినియం, క్యాడ్మియంతోపాటు కొన్ని రకాల రసాయన మూలకాల అవశేషాలు ఉన్నట్లు గుర్తించాయి. సెంట్రల్‌ ఫోరెన్సిక్‌ సైన్స్‌ ల్యాబ్‌ చేసిన విశ్లేషణలో క్లోర్‌ఫెనాపైర్‌ అనే పురుగుమందు అవశేషం ఉన్నట్లు తేలింది. అయితే, ఈ విష పదార్థాల మూలాలు ఎక్కడివనే దానిపై దర్యాప్తు కొనసాగుతోంది” అని జమ్మూ కశ్మీర్‌ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సకీనా ఇటూ వెల్లడించారు.

ఔరంగజేబ్‌ సమాధి ప్రాంతం వద్ద ‘నో డ్రోన్‌’ జోన్‌

ఛత్రపతి శంభాజీనగర్‌ : మహారాష్ట్రలోని ఖుల్తాబాద్‌లోని ఔరంగజేబ్‌ సమాధిని తొలగించాలని నిరసనలు తలెత్తుతున్న వేళ ఆ సమాధి గల ప్రాంతాన్నంతటినీ ‘నో డ్రోన్‌’ జోన్‌ గా జిల్లా యంత్రాంగం ప్రకటించింది. ఈ మేరకు బుధవారం సంబంధిత అధికారి ఒకరు సమాచారాన్ని వెల్లడించారు. ఈ విషయమై అభ్యంతరకరమైన పోస్టులు అనేకం వెల్లువెత్తుతున్నందున వాటిని కనిపెట్టడంలో పోలీసులు తలమునకలై వున్నారు. ఇప్పటివరకు సోషల్‌ మీడియాలో 500 వరకు అటువంటి ఆన్‌లైన్‌ పోస్టులు తొలగించామని అధికారి ఒకరు చెప్పారు. కాగా మరోవైపు సమాధిని తొలగించాలంటూ రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు జరుగుతున్నాయి. అనేకమంది రాజకీయ నేతలు కూడా ఈ మేరకు పిలుపులిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఉద్రిక్తతలు పెచ్చరిల్లే అవకాశం వున్నందున ముందు జాగ్రత్తగా నో డ్రోన్‌ జోన్‌ ప్రకటించారు. ఖుల్తాబాద్‌పట్టణంలో రాష్ట్ర రిజర్వ్‌ పోలీసు బలగాలను మోహరించారు. ప్రజలెవరూ వదంతులు నమ్మరాదని, ఎక్కడైనా ఏదైనా సమాచారం అందితే వెంటనే పోలీసులు లేదా జిల్లా యంత్రాంగాన్ని కలవాలని జిల్లా కలెక్టర్‌ దిలీప్‌ స్వామి విలేకర్లకు చెప్పారు.

ల్యాండ్‌ ఫర్‌ జాబ్‌ కేసులో ఇడి విచారణకు లాలూ

పాట్నా : ఆర్‌జెడి అధినేత లాలూ ప్రసాద్‌ యాదవ్‌ ‘ల్యాండ్‌ ఫర్‌ జాబ్‌’ కేసులో విచారణను కోసం బుధవారం తన కుమార్తె మీసా భారతితో కలిసి పాట్నాలోని ఇడి కార్యాలయానికి హాజరయ్యారు. దాదాపు 14 నెలల తర్వాత ఈ కేసులో లాలూ ఇడి ఎదుట విచారణకు హాజరయ్యారు. ఈ ఏడాది జనవరి 20న లాలూ తన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. మరోవైపు లాలూ యాదవ్‌ని ఇడి విచారించడాన్ని నిరసిస్తూ ఆ కార్యలయం వెలుపల ఆర్‌జెడి నేతలు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు.

పురోగామి మీడియా గ్లోబల్‌ నెట్‌వర్క్‌ కావాలి

హవానా నుండి ప్రత్యేకం


హవానా సదస్సులో బి.తులసీదాస్‌

ప్రజలను చైతన్యపరచడమే లక్ష్యంగా పనిచేసే పురోగామి మీడియాను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని ప్రజాశక్తి సంపాదకులు బి.టి తులసీదాస్‌ అన్నారు. హవానాలో క్యూబన్‌ ప్రెస్‌ డే సందర్భంగా ఆ దేశానికి చెందిన యూనియన్‌ ఆఫ్‌ జర్నలిస్ట్స్‌ ఆఫ్‌ క్యూబా నిర్వహిస్తున్న (యుపిజెసి)‘పాట్రియా ఇంటర్నేషనల్‌ కొలోక్యూమ్‌ 4వ ఎడిషన్‌ ’అంతర్జాతీయ సదస్సులో బుధవారం ఆయన మాట్లాడుతూ దీనికోసం కొత్త వేదికలను, ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాల్సిఉందని చెప్పారు. ఆ దిశలో పీడిత ప్రజలకు పూర్తిస్థాయి సమాచారం ఇవ్వడానికి కేవలం జాతీయ స్థాయి నెట్‌వర్క్‌ చాలదని, గ్లోబల్‌ నెట్‌వర్క్‌ కావాలని అన్నారు. ఇది భిన్న ఉద్యమాల మధ్య పరస్పర అవగాహన పెంపొందించేందుకు, పాఠాలు నేర్చుకునేందుకు సహాయపడుతుందని చెప్పారు. లాటిన్‌ అమెరికాలో ఈ దిశలో ఏర్పాటైన నెట్‌వర్క్‌ ఇప్పటికే బాగా పనిచేస్తోందని, దీనిని అంతర్జాతీయ స్థాయికి విస్తరించాలని సూచించారు. తృతీయ ప్రపంచ దేశాలతో కలిసి దీనిని మరింత బలోపేతం చేసే అవకాశం ఉందని అన్నారు. ఈ తరహా ఏర్పాటు వివిధ దేశాల్లో చోటుచేసుకునే ప్రజా ఉద్యమాలను చర్చించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలను చైతన్య పరచడానికి, వారి సమస్యలను వెలుగులోకి తీసుకోవచ్చి, ప్రత్నామ్నాయాలపై చర్చించడానికి భారతదేశంలో వామపక్ష, పురోగామి మీడియా సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను భారత ప్రభుత్వంతో పాటు, కార్పొరేట్‌ సంస్థలు తీవ్రంగా అడ్డుకుంటున్నాయని చెప్పారు. దేశ వ్యాప్తంగా బలంగా ఉన్న కార్పొరేట్‌ మీడియా సమస్యలపై ప్రజలు ఉద్యమించకుండా కట్టుకథలతో మాయ చేస్తోందని వివరించారు. ఆ మీడియా సంస్థలు కూటమిగా ఏర్పడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని తెలిపారు.

ఈ నేపథ్యంలో పురోగామి మీడియాను మరింత విస్తరించి,శక్తివంతంగా తీర్చిదిద్దడానికి యువతను, మహిళలను మరింతగా చైతన్యపరచాల్సి ఉందన్నారు. భారతదేశంలో సిపిఎం వివిధ రాష్ట్రాల నుండి ఆరు దినపత్రికలను స్థానిక భాషల్లో ప్రచురిస్తోందని, వీటికి ఒక మిలియన్‌ సర్క్యులేషన్‌ ఉందని తెలిపారు. మలయాళంలో ఒక టీవీ ఛానల్‌ కూడా నడుపుతున్నట్లు చెప్పారు. పిల్లల కోసం ప్రచురిస్తున్న పత్రికలకు, సాంస్కృతిక, సిద్ధాంత సంబంధిత రచనలకు మంచి ఆదరణ ఉందని చెప్పారు. అలానే ఆన్‌లైన్‌ వేదికలు కూడా ఉన్నాయని చెప్పారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న వివిధ ప్రజాస్వామిక ఉద్యమాలకు వీటి ద్వారా మద్దతు లభిస్తుందని తెలిపారు. ఈ మీడియా ద్వారా దేశవ్యాప్తంగా వివిధ భాషలు మాట్లాడే 29 రాష్ట్రాల ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తున్నట్లు చెప్పారు. అదే సమయంలో ప్రపంచవ్యాప్త పరిణామాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. వివిధ దేశాల్లో సామ్రాజ్యవాదం చేస్తున్న కుట్రలపైనా, ముఖ్యంగా లాటిన్‌ అమెరికా పరిణామాల పైనా, పాలస్తీనాపై ఇజ్రాయిల్‌ దాడి తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రయత్నంలో గ్రాన్మా, టెలిసుర్‌ వంటి అంతర్జాతీయ సంస్థలపై ఆధారపడుతున్నట్లు చెప్పారు. భారతదేశంలోని పరిణామాలను వివరిస్తూ భారత ప్రభుత్వం కార్పొరేట్‌–మతతత్వ మూలాలు కలిగి ఉందని, నియో ఫాసిస్టు లక్షణాలను ప్రభుత్వం ప్రదర్శిస్తోందని తెలిపారు. ప్రస్తుత పాలక వర్గం భారత రాజ్యాంగాన్ని సైతం మార్చివేసే ప్రయత్నం చేస్తోందన్నారు. . రాష్ట్రాలకు తక్కువ అధికారాలు ఇచ్చి, కేంద్రీకరణను పెంచుతోందని, అమెరికా, అంతర్జాతీయ కార్పొరేట్‌ సంస్థలకు అనుబంధంగా మారుతోందని తెలిపారు. ఇటీవల, ఎలాన్‌ మస్క్‌ యొక్క ఎలక్ట్రిక్‌ వాహనాలు దేశంలోకి ప్రవేశించిన విషయాన్ని తులసీదాస్‌ ప్రస్తావించారు. కార్పొరేట్‌ దోపిడి, సామాజిక విభజన పెంచడానికి ముస్లింలు, క్రైస్తవులకు వ్యతిరేకంగా మెజారిటీ ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రభుత్వ విధానాలు ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజల పోరాటాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని తెలిపారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం అధికారంలో ఉందని చెప్పారు. కుల వివక్షను అరికట్టడంలోనూ, అణగారిన ప్రజల హక్కుల పరిరక్షణలోనూ ఈ ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. పురోగామి మీడియా సంస్థలు కూడా మతసామరస్యానికి, ప్రజల ఐక్యతకు కృషి చేస్తున్నాయని చెప్పారు. క్యూబాకు, సిపిఎంకు ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని కూడా తులసీదాసు తన ప్రసంగంలో ప్రస్తావించారు. అమెరికా ఆంక్షల వలయంలో చిక్కుకున్న క్యూబాకు జోస్‌మార్టీ జన్మదినాన్ని పురస్కరించుకుని 20వేల మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని సిపిఎం కార్యకర్తలు పంపారని తెలిపారు. ధాన్యంతో పాటు ఔషధాలు, బట్టలు వంటివాటిని గతంలో కూడా సిపిఎం శ్రేణులు క్యూబాకు పంపాయని చెప్పారు. ఈ కృషిని క్యూబా ప్రజల ప్రియతమ నేత ఫైడల్‌ కాస్ట్రో ప్రత్యేకంగా ప్రశంసించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. భవిష్యత్తులోనూ ఇరు దేశాల ప్రజల మధ్య ఈ సహకారం కొనసాగుతుందని చెప్పారు.

ఐజెయు అధ్యక్షులు కె. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మీడియా, పాత్రికేయులు ఎదుర్కుంటున్న ఇబ్బందులను వివరించారు. ఈ సెషన్‌కు యూనివర్శిటీ ఆఫ్‌ హవానాకు చెందిన కార్లా పారెట్‌ రోడ్రిగూజ్‌ కో ఆర్డినేటర్‌గా, ఉరుగ్వేకు చెందిన మీడియా సంస్థ జర్నలిస్టు మౌరో రామోస్‌ కో ప్యానలిస్టులుగానూ వ్యవహరించారు.

రైల్వే భద్రత, నియామకాలలో కేంద్రం తీవ్ర నిర్లక్ష్యం

- ట్రాక్‌లపైనే కార్మికులు మరణిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదు
- ప్యాసింజర్‌ రైళ్లను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చి అధిక ఛార్జీలు వసూలు రాజ్యసభలో సిపిఎం ఎంపి ఎఎ రహీమ్‌ విమర్శలు

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

రైల్వే భద్రత, నియామకాల్లో కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సిపిఎం ఎంపి ఎఎ రహీమ్‌ విమర్శించారు. రైల్వే మంత్రిత్వ శాఖ పనితీరుపై రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. రైల్వేలలో తగినంత నియామకాలు లేకపోవడానికి, రైల్వే భద్రతకు మధ్య దగ్గరి సంబంధం ఉందన్నారు. మొత్తం లోకో పైలట్‌ పోస్టుల సంఖ్య 1,37,000, కానీ ప్రస్తుతం 20 వేలకు పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. దీని కారణంగా లోకో పైలట్ల పని గంటలు పెరిగి, భారం పెరుగుతుందన్నారు. వారికి వారంలో ఒక్క సెలవు కూడా ఉండటం లేదని, ఈ అమానవీయ పని గంటలు ఇండియన్‌ రైల్వేల భద్రతను ప్రభావితం చేస్తున్నాయని విమర్శించారు. లోకో పైలట్ల పని గంటలను 9 గంటలకు తగ్గించాలని రైల్వే హై పవర్‌ కమిటీ సిఫార్సు చేసిందని, కానీ అమలు కాకపోవడంతో లోకో పైలట్లు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయంపై రైల్వే మంత్రిత్వ శాఖ మౌనం వహిస్తోందని దుయ్యబట్టారు.

ఇండియన్‌ రైల్వే చరిత్రలో 2024 అక్టోబర్‌ 15 ఒక చీకటి రోజని, ఆ రోజున రైల్వేలలో ఖాళీగా ఉన్న పోస్టులకు కాంట్రాక్టు ప్రాతిపదికన పదవీ విరమణ చేసిన అధికారులను మళ్లీ నియమించాలని ఆదేశించారని పేర్కొన్నారు. రైల్వే సిగ్నలింగ్‌, లోకో పైలట్‌ వంటి పోస్టులకు ఇలాంటి చర్యలతో చాలా విపరీతమైన పరిణామాలను కలిగిస్తాయని, అది భద్రతను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని అన్నారు. ఆ ఉత్తర్వును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్‌ చేశారు. దేశంలోని లక్షలాది మంది యువత శాశ్వత ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు.

ట్రాక్‌మెన్‌, కీ మెన్‌ వంటి కార్మికుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, 361 మంది రైల్వే కార్మికులు పట్టాలపై ప్రాణాలు కోల్పోయారని మంత్రి స్వయంగా అంగీకరించారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కనీస భద్రతా వ్యవస్థలను కూడా అందించలేకపోతోందని, రక్షక్‌ వంటి ఆధునిక భద్రతా వ్యవస్థలు ఇంకా అన్ని విభాగాలలో నిర్ధారించబడలేదని అన్నారు. కేరళలో రైలు ప్రయాణికుల బాధలు మాటల్లో చెప్పలేనివని, రద్దీగా ఉండే రైళ్లలో స్పృహ కోల్పోయి పడిపోతున్న ప్రయాణికుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న కొద్దీ రైళ్ల సంఖ్యను లేదా కోచ్‌లను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా పడటం లేదని విమర్శించారు. మరోవైపు ప్యాసింజర్‌ రైళ్లను ఎక్స్‌ప్రెస్‌ రైళ్లుగా మార్చి, అధిక ఛార్జీలు డిమాండ్‌ చేస్తూ ప్రయాణికులను దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు.

పంజాబ్‌ పోలీసుల ఉక్కుపాదం

- రైతు నాయకులు అరెస్టు, శిబిరాల తొలగింపు

చండీగఢ్‌ : రైతు నిరసనలపై పంజాబ్‌ పోలీసులు బుధవారం ఉక్కుపాదం మోపారు. శంభు, ఖనౌరీ సరిహద్దుల్లో నిరసనలు చేపడుతున్న రైతులను పోలీసులు బలవంతంగా అక్కడ నుంచి తరలించారు. నిరసన శిబిరాలను జెసిబితో తొలగించారు. మరోవైపు.. కేంద్రమంత్రి శివరాజ్‌ సింగ్‌ చౌహాన్‌ ఆధ్వర్యంలోని కేంద్ర బృందంతో చర్చల అనంతరం తిరుగు పయనమైన శర్వణ్‌సింగ్‌ పంధేర్‌, జగ్జిత్‌సింగ్‌ ధల్లేవాల్‌ తదితర రైతు నాయకులను మొహాలీలో అదుపులోకి తీసుకున్నారు.

ఈ నాయుకులు శంభు సరిహద్దుకు వెళ్తుండగా మార్గమధ్యంలో అదుపులోకి తీసుకున్నారని రైతు నేత గురమ్‌నీత్‌ సింగ్‌ మంగత్‌ వెల్లడించారు. సంబంధిత ప్రాంతాల్లో భారీ ఎత్తున భద్రతా బలగాలను మోహరించారు. నిరసన శిబిరాల నుంచి రైతుల తరలింపును పంజాబ్‌ ఆర్థికశాఖ మంత్రి హర్‌పాల్‌ సింగ్‌ చీమా సమర్థించుకున్నారు. రాష్ట్రానికి ప్రధానంగా ఉన్న రెండు హైవేలు ఏడాది కాలంగా మూసి ఉన్నాయని, దీంతో పరిశ్రమలు, వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు.

చర్చలకు ఇంకా అవకాశాలు వున్నాయి

- హమాస్‌ వ్యాఖ్యలు
- బుధవారం దాడుల్లో 29మంది మృతి
- అంతర్జాతీయ సమాజం చొరవ తీసుకోవాలన్న జోర్డాన్‌, ఫ్రాన్స్‌

గాజా : గాజావ్యాప్తంగా ఇజ్రాయిల్‌ మళ్ళీ దాడులు మొదలుపెట్టినా తాము చర్చలకు ద్వారాలు మూసివేయలేదని హమాస్‌ పేర్కొంది. సంతకాలు చేసిన ఒప్పందం అమల్లో వుండగా, కొత్త ఒప్పందాలు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. కాగా ‘ఇది కేవలం ప్రారంభం మాత్రమే’నని ఇజ్రాయిల్‌ ప్రధాని బెంజామిన్‌ నెతన్యాహు వ్యాఖ్యానించారు. కాల్పుల విరమణకు ఉద్దేశించిన చర్చలన్నీ ఇక కాల్పుల మధ్యనే జరుగుతాయని తేల్చి చెప్పారు. మంగళవారం తెల్లవారు జామునుండి మళ్ళీ ప్రారంభించిన వైమానిక దాడుల్లో ఇప్పటివరకు 436మంది మరణించారు. వీరిలో 183మంది చిన్నారులు కాగా, 125మంది పురుషులు, 94మంది మహిళలు, 34మంది వృద్ధులని పాలస్తీనా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. బుధవారం 29మంది మరణించారని ఆ వర్గాలు చెప్పాయి. ఇదిలావుండగా, జెరూసలేంలోని నెతన్యాహు నివాసం దిశగా వేలాదిమంది ఇజ్రాయిలీలు ప్రదర్శన నిర్వహించారు. యుద్ధం మళ్ళీ ప్రారంభమవడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. మరింతమంది వీధుల్లోకి రావాల్సిందిగా ప్రతిపక్ష నేత యార్‌ లపిడ్‌ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఇజ్రాయిల్‌ వైఖరిని ఫ్రాన్స్‌ అధ్యక్షుడు మాక్రాన్‌ తీవ్రంగా ఖండించారు. గాజాపై దాడులను ‘నాటకీయమైన వెనుకంజ చర్య’ అని వ్యాఖ్యానించారు. మరోసారి గాజా ప్రజలను దుర్భరమైన బాంబు దాడుల్లో ముంచెత్తడమేనని పేర్కొన్నారు. తక్షణమే కాల్పుల విరమణను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. అంతర్జాతీయ నాయకత్వం ఆధ్వర్యంలో అన్ని పక్షాలు చర్చలు జరపడం ముఖ్యమని చెప్పారు.

మరోవైపు గాజాలో కాల్పుల విరమణను పునరుద్ధరించేందుకు అంతర్జాతీయ చొరవ కావాలని జోర్డాన్‌ రాజు అబ్దుల్లా 2 పేర్కొన్నారు. ఇజ్రాయిల్‌ దాడులు, మొత్తంగా ఆంక్షలు ఇవన్నీ కలిసి వేలాదిమంది ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయని అన్నారు. అంతర్జాతీయ సమాజం తక్షణమే స్పందించి, ఈ విషయంలో చొరవ తీసుకోవాలని కోరారు. రాజకీయ పరిష్కారమొక్కటే శాంతి స్థాపనకు దారి తీస్తుందని, ఈ ప్రాంతంలో ఇజ్రాయిలీలు, పాలస్తీనియన్లకు హామీ కల్పించగలిగేది రెండు దేశాల ఏర్పాటు మాత్రమేనని స్పష్టం చేశారు.

ప్రజా శ్రేయస్సు కోసమే బ్యాంక్‌ ఉద్యోగుల సమ్మె

(మొదటిపేజీ తరువాయి)

యుఎఫ్‌బియు ప్రతినిధులు తెలిపారు.

ఖాతాదారుల కోసమే : రాంబాబు

ఖాతాదారులు, ప్రజల ప్రయోజనాల కోసమే ఈ సమ్మె చేపడుతున్నాం. ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు మరింత మెరుగైన సేవలు అందించడానికి వీలుగా కొత్త ఉద్యోగులను తీసుకోవాలని నాలుగైదేళ్లుగా డిమాండ్‌ చేస్తున్నాం. ప్రైవేటు బ్యాంకింగ్‌ రంగంలో ఉద్యోగుల సంఖ్య పెరుగుతుంటే.. ప్రభుత్వ రంగంలో తగ్గిపోతోంది. గడిచిన పదేళ్లలో దాదాపు 1.39 లక్షల ఉద్యోగాల సంఖ్య తగ్గింది. ఉన్న ఉద్యోగులపై తీవ్ర పని భారం పడుతోంది. సిబ్బందిని పెంచడం ద్వారా ప్రభుత్వ బ్యాంక్‌ల కార్యకలాపాలను విస్తరించవచ్చు. దీనివల్ల పేద, సామాన్య ప్రజలకు బ్యాంకింగ్‌ సాధికారతను పెంచవచ్చు. అనేక ప్రపంచ దేశాలు ఐదు రోజుల బ్యాంకింగ్‌ పని విధానాన్ని అమలు చేస్తున్నాయి. భారత్‌లో కూడా ఆ విధానాన్ని అవలంభించడం ద్వారా ఉద్యోగులపై ఒత్తిడి తగ్గుతుంది. ఉత్పాదకత పెరుగుతుంది. మా డిమాండ్లపై ఈ నెల 21న మరోసారి ఆర్థికశాఖ అధికారులతో చర్చలు జరగనున్నాయి. మళ్లీ చర్చలు విఫలమైతే మరిన్ని ఆందోళనలతో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించనున్నాం.

పిఎస్‌బిలకు ప్రభుత్వమే వ్యతిరేకం : వెంకట రామయ్య

ప్రభుత్వ రంగ బ్యాంక్‌ (పిఎస్‌బి)లకు కేంద్రమే వ్యతిరేకంగా పని చేస్తోంది. కొత్త నియామకాలు చేపట్టకుండా.. బ్యాంకింగ్‌ శాఖలను విస్తరించకుండా అడ్డుకుంటుంది. దీంతో నిరుద్యోగాన్ని పెంచుతోంది. పలు బ్యాంక్‌లు మూడేళ్లుగా ఒక్క పోస్టును భార్తీ చేయలేదు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే 85 వేలమంది బిజినెస్‌ కరస్పాండెంట్లు పని చేస్తున్నారు. ఈ అవుట్‌సోర్సింగ్‌ సిబ్బందికి చాలీచాలని నెలకు సగటున రూ.2 వేలు వస్తోంది. ఈ విధానాలు నిరుద్యోగాన్ని పెంచుతున్నాయి. ఆర్‌బిఐ సర్వే ప్రకారం.. ప్రయివేటు రంగంలో 500 మంది ఖాతాదారులకు ఒక ఉద్యోగి ఉంటే.. ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల్లో 2,000 మంది ఖాతాదారులకు ఒక ఉద్యోగి ఉన్నారంటే పని భారం ఎంత ఉంటుందో అర్థం అవుతోంది. తక్షణమే కొత్త నియామకాలు చేపట్టాల్సిన అవసరం ఉంది. మార్కెట్‌ రెగ్యూలేటర్‌ సెబి, ఆర్‌బిఐ, ఎల్‌ఐసి లాంటి సంస్థల్లో ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేస్తున్నారు. అదే విధానాన్ని వాణిజ్య బ్యాంక్‌లకు వర్తింపజేయాలి.

పని భారంతో ఆత్మహత్యలు

ఓ దశలో తమ డిమాండ్లను అంగీకరించిన ఇండియన్‌ బ్యాంకర్స్‌ అసోసియేషన్‌ (ఐబిఎ) తిరిగి అమలు చేయడంలో వెనక్కి తగ్గిందని కె అంజనేయ ప్రసాద్‌ అన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వమే ప్రధాన కారణమన్నారు. అన్ని బ్యాంక్‌ల్లో నియామకాలు చేపట్టాలని డిమాండ్‌ చేస్తున్నామన్నారు. పని భారంతో బ్యాంక్‌ ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు పెరుగుతున్నాయని ఫణికుమార్‌ ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన పదేళ్లలో 5 వేల మందికి పైగా తమ ప్రాణాలను కోల్పోయారని గుర్తు చేశారు. నోట్ల రద్దు సమయంలో పగలు, రాత్రి పని చేశామన్నారు. ప్రపంచ దేశాలు ఐదు, నాలుగు రోజుల బ్యాంకింగ్‌ విధానం వైపు మొగ్గు చూపుతుంటే.. భారత్‌లో మరిన్ని పని గంటలు పెంచే ప్రయత్నం జరుగుతోందని శ్రీనివాస్‌ అన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం కొత్త నియామకాలు చేపట్టకుండా ప్రభుత్వ బ్యాంక్‌లను నిర్వీర్యం చేసే పెద్ద కుట్ర చేస్తుందని నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బ్యాంక్‌లను నీరుకార్చడమంటే పేద, సామాన్యుల ఆర్థిక సాధికారతపై దాడి లాంటిదని వెంకట రమణ అన్నారు.

పదవీ విరమణ వయస్సులో మార్పులు చేసే ఉద్దేశం లేదు

- కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేసే ఉద్యోగుల పదవీ విరమణ వయస్సులో మార్పులు చేసే ఉద్దేశ్యం లేదని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌ స్పష్టం చేశారు. బుధవారం లోక్‌సభలో సౌగతా రాయ్‌, గణపతి రాజ్‌కుమార్‌లు ప్రభుత్వ ఉద్యోగుల రిపదవీ విరమణ వయస్సుకు సంబంధించి పలు ప్రశ్నలు వేశారు. ప్రభుత్వ ఉద్యోగులపదవీ విరమణ వయస్సుకు సంబంధించి ఏవైనా మార్పులు చేస్తున్నారా?.. ఉద్యోగుల రిటైర్‌మెంట్‌ ద్వారా ఏర్పడ్డ ఖాళీలను భర్తీ చేయడానికి ఏదైనా పాలసీ ఉందా? అని ప్రశ్నించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మధ్య పదవీ విరమణ వయస్సులో ఎందుకు తేడాలు ఉన్నాయని వారు అడిగారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణతో ఏర్పడ్డ ఖాళీలను భర్తీ చేయడానికి ఎలాంటి పాలసీ లేదని స్పష్టం చేశారు. దానిపై జరుగుతున్న ప్రచారాలను ఆయన ఖండించారు. నేషనల్‌ కౌన్సిల్‌ స్టాఫ్‌ దగ్గరినుంచి పదవీ విరమణ వయస్సు మార్పుకు సంబంధించి ఎటువంటి ప్రతిపాదన రాలేదన్నారు. పదవీ విరమణ వయస్సుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మధ్య ఉన్న వ్యత్యాసాలపై ఆయన సమాధానం ఇస్తూ.. ‘ కేంద్రం అలాంటి వాటికి సంబంధించిన డేటాను మెయింటేన్‌ చేయదు. అది రాష్ట్రానికి సంబంధించింది’ అని అన్నారు. కాగా, ప్రస్తుతం కొన్ని రంగాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్‌మెంట్‌ ఏజ్‌ 60 సంవత్సరాలుగా ఉంది. మరికొన్ని రంగాల్లో పదవీ విరమణ వయస్సు 65 సంవత్సరాల వరకు ఉంది. ఇక, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఉద్యోగులకు సంబంధించి సొంత రిటైర్‌మెంట్‌ ఏజ్‌ పాలసీని అమలు చేస్తున్నాయి. అలాగే శాఖ వారీగా పదవీ విరమణ వయస్సులో తేడాలు ఉంటున్నాయి.

పాల ఉత్పత్తిని పెంచడానికి రాష్ట్రీయ గోకుల్‌ మిషన్‌

- కేంద్ర మంత్రి వర్గం నిర్ణయం

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

పాల ఉత్పత్తిని పెంచడంతోపాటు దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంపొందించడానికి ఉద్దేశించిన రాష్ట్రీయ గోకుల్‌ మిషన్‌ కోసం రూ. 3,400 కోట్లు కేటాయించినట్లు కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ తెలిపారు. దేశవ్యాప్తంగా పాడి రైతుల మద్దతు ఇవ్వడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా పాల అభివృద్ధి కార్యక్రమం కోసం రూ.2,790 కోట్లను కేటాయించినట్లు చెప్పారు. బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మంత్రి వర్గ సమావేశ అనంతరం విలేకరులకు ఈ వివరాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ వెల్లడించారు. యుపిఐ లావాదేవీలు రూ.210 లక్షల కోట్లకు చేరుకున్నాయని వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదన్నారు. అయితే ప్రస్తుత యుపిఐ విధానంలో కస్టమర్‌ బ్యాంక్‌, ఫిన్‌టెక్‌ సంస్థ, పేమెంట్‌ సర్వీస్‌ ప్రొవైడర్‌, యాప్‌ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్‌ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు.

అలాగే ఈశాన్య రాష్ట్రమైన అస్సాంలోని నామ్‌రూప్‌ వద్ద రూ.10, 601 కోట్లతో అమ్మోనియా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే బ్రహ్మపుత్రా వ్యాలీ ఫెర్టిలైజర్‌ ప్లాంట్‌లో అమ్మోనియా – యూరియా ఉత్పత్తి చేపడతామన్నారు. ఈశాన్య ప్రాంతంలో రైతులకు సకాలంలో ఎరువుల లభ్యత కోసం ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టినట్లు వివరించారు. ఈ ప్రాజెక్ట్‌ 48 నెలల్లో పూర్తి కానుందని స్పష్టం చేశారు.

మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో ఆరు లైన్ల గ్రీన్‌ఫీల్డ్‌ హైవే నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇది జెఎన్‌పిఎ పోర్టు (పగోటే) నుంచి చౌక్‌ వరకు బిఒటి పద్ధతిలో నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ఇక ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ తెలిపారు. అలాగే ఈ హైవే జెఎన్‌పిఎ పోర్టు, నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం, ముంబై–పుణే ఎక్స్‌ప్రెస్‌వేతోపాటు ఎన్‌హెచ్‌–66 (ముంబై–గోవా హైవే) మధ్య ఈ కనెక్టివిటీని అందిస్తుందని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌ సరుకు రవాణా సామర్థ్యాన్ని పెంచుతుందని, అలాగే ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుందని చెప్పారు.

అర్హులకు రేషన్‌ కార్డులు అందడం లేదు

- ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్నాయి
- సుప్రీంకోర్టు అసంతృప్తి

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

రేషన్‌ కార్డుల అంశంపై సుప్రీంకోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. రేషన్‌ కార్డు పాపులారిటీ కార్డుగా మారిందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హులకు రేషన్‌ కార్డులు అందడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసింది. తలసరి ఆదాయం పెరుగుతుందని చెప్పే రాష్ట్రాలు కూడా బిపిఎల్‌ కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని చెబుతాయని ధర్మాసనం పేర్కొంది. పేదలకు న్యాయం చేస్తున్నామని చెప్పుకునేందుకే రాష్ట్రాలు రేషన్‌ కార్డుల లెక్కలు చెబుతున్నాయని, వాస్తవానికి మాత్రం పేదలకు రేషన్‌ ఫలాలు అందడం లేదని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అనర్హులే ఎక్కువగా బిపిఎల్‌ ప్రయోజనాలు పొందుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల రేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది.

కోవిడ్‌–19 మహమ్మారి సమయంలో వలస కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల నేపథ్యంలో నమోదైన సుమోటో కేసును బుధవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్‌ సూర్యకాంత్‌ , జస్టిస్‌ ఎన్‌. కోటీశ్వర్‌ సింగ్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. “ఇన్ని రేషన్‌ కార్డులు” జారీ చేశామని చెప్పుకునే రాష్ట్రాలు రేషన్‌ కార్డులను ప్రచారం కోసం ఉపయోగిస్తున్నాయని,. రేషన్‌ వ్యవస్థతో అవసరమైన వారికి సబ్సిడీతో కూడిన నిత్యావసర వస్తువులను సరఫరా చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, అటువంటి రేషన్‌ తరచుగా ఉద్దేశించిన లబ్ధిదారులకు, దారిద్ర్యరేఖకు దిగువన (బిపిఎల్‌) కుటుంబాలకు చేరడం లేదని సుప్రీంకోర్టు పేర్కొంది.విచారణ సందర్భంగా సీనియర్‌ న్యాయవాది ప్రశాంత్‌ భూషణ్‌ వాదనలు వినిపిస్తూ అనేక మంది వలస కార్మికులు తమకు అర్హులైన రేషన్‌ ప్రయోజనాలను పొందలేకపోయారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఈశ్రమ్‌ పోర్టల్‌లో నమోదు చేసుకున్న దాదాపు 30 కోట్ల మంది వలస కార్మికులల, 8 కోట్లకు పైగా వలస కార్మికులకు రేషన్‌ కార్డులు లేవని కోర్టుకు తెలిపారు.

జెలెన్‌స్కీతో సంభాషించిన ట్రంప్‌

వాషింగ్టన్‌ : మంగళవారం రష్యా అధ్యక్షులు పుతిన్‌తో ఫోన్‌ సంభాషించిన ట్రంప్‌ తాజాగా ఉక్రెయిన్‌ అధ్యక్షుడు జెలెన్‌స్కీతోనూ ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయాన్ని ట్రంప్‌ స్వయంగా వెల్లడించారు. వివరాలను త్వరలోనే వెల్లడిస్తానన్నారు. “ఉక్రెయిన్‌ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ఫోన్‌లో మాట్లాడాను. దాదాపు గంటపాటు మా సంభాషణ కొనసాగింది. నిన్న పుతిన్‌తో జరిపిన చర్చలపైనే ఎక్కువ సేపు మాట్లాడుకున్నాం. ఉక్రెయిన్‌, రష్యా శాంతి ఒప్పందానికి సంబంధించి ఇరు దేశాల అభ్యర్థనలు, అవసరాలపై ఇవి కొనసాగాయి. సరైన దారిలోనే ముందుకెళ్తున్నాం. చర్చలకు సంబంధించి వివరాలను రూపొందించాలని విదేశాంగ మంత్రి మార్కో రూబియో, జాతీయ భద్రతా సలహాదారు మైఖేల్‌ వాల్జ్‌లను ఆదేశిస్తా. త్వరలోనే ఈ వివరాలు వెల్లడిస్తాం” అని అధ్యక్షుడు ట్రంప్‌ తన సొంత సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్‌ సోషల్‌లో పేర్కొన్నారు.

ఆహామీ ఏమైంది?

(మొదటిపేజీ తరువాయి)

అన్న నినాదాన్ని కండక్టర్‌కు వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇంకా అమలులోకి రాలేదని, టికెట్‌ తీయాల్సిందేనని బస్‌ కండక్టర్‌ వారికి స్పష్టం చేశారు. దీంతో, ఈ బస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు మాస్కుతో ఉన్న వ్యక్తిని మహిళలు తీవ్రంగా దూషించారు. ఉచిత బస్సు హామీ ఏమైందని ప్రశ్నించారు. మహిళలను చంద్రబాబు మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టికెట్‌ తీసుకోవాల్సిందేనని చెప్పినా వైసిపి నాయకులు, మహిళలు స్పందించకపోవడంతో దీనిపై అలిపిరి పోలీస్‌ స్టేషన్లో కండక్టర్‌ ఫిర్యాదు చేశారు. దీంతో, వారందరినీ బస్సుతో పాటు ఎస్‌వి యూనివర్సిటీ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. అభినయరెడ్డితోపాటు పలువురి మహిళలను, వైసిపి నాయకులను అదుపులో తీసుకున్నారు. ఈ నేపథ్యంలో వారు పోలీస్‌ స్టేషన్‌లోనూ నిరసన తెలిపారు. కొంతసేపు తర్వాత వారిని సొంత పూచీకత్తుపై పోలీసులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్‌ డాక్టర్‌ శిరీష, వైసిపి మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీత యాదవ్‌, వైసిపి పట్టణ అధ్యక్షులు మల్లం రవిచంద్ర రెడ్డి, టౌన్‌ బ్యాంక్‌ చైర్మన్‌ కేతం జయచంద్రరెడ్డి, వైసిపి నాయకులు ఉదయ వంశీ, పసుపులేటి సురేష్‌, వాసు యాదవ్‌, అరుణ్‌ యాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

మీకోసం

రెండు స్పూన్ల బేకింగ్ సోడాలో కొంచెం నిమ్మరసం కలిపి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. ఈ పేస్ట్‌ను మురికిపట్టిన ఫ్రిజ్ రబ్బరుపై 5 నిమిషాల పాటు రుద్దాలి. 10 నిమిషాల తరువాత శుభ్రమైన నీటితో కడిగితే మురికి పోతుంది.

జీవన సౌరభం

నా ఒక్కడి వల్లే దేశం మారిపోతుందా అనుకునే ఏ ఒక్కడి వల్లా దేశానికి ఉపయోగం లేదు.

JEEVANA జీవన the family

గులేరు దెబ్బ

ఒక అడవిలో ఎలుక, చిలుక, పిచ్చుక చాలా స్నేహంగా ఉండేవి. చిలుక కర్ర సాము, గులేరు ఆట (వడిసెల), బాణం పుల్ల, ఆటలు నేర్చుకుంది. ఒకరోజు ఈ మూడూ కలిసి వేరే అడవికి వన భోజనాలకు బయలుదేరాయి. మార్గ మధ్యలో వేటగాడు పన్నిన వలలో ముందు నడిచే పిచ్చుక చిక్కుకుంది. అది చూసి ఎలుక, చిలుక చాలా బాధపడ్డాయి. ఒక ఉపాయాన్ని ఆలోచించి ఎలాగైనా వేటగాడి వల నుండి పిచ్చుకను తప్పించాలనుకున్నాయి. ఈలోపు పిచ్చుకను సంచిలో వేసుకొని వేటగాడు బయల్దే రాడు. అతడు వెళ్లే దారిలో చిలుక, ఎలుక దూరంగా వెళ్లి కూర్చున్నాయి. చిలుక గులేరును తీసుకువచ్చి సిద్ధంగా ఉంది. గులేరులో రాయి పెట్టి వేటగాడి మోకాలుకు గురి పెట్టి గట్టిగా కొట్టింది. ఆ దెబ్బను తట్టుకోలేక వేటగాడు కిందపడ్డాడు. వెంటనే ఎలుక వెళ్లి సంచిని కొరికి పిచ్చుకను కాపాడింది. మూడూ కలిసి సంతోషంగా అడవిలోకి ప్రవేశించాయి. వేటగాడు బాధ పడుతూ, గెంతుతూ ఇంటికి వెళ్లిపోయాడు.

కలిసి ఉంటే కలదు సుఖం అనే నీతిని తెలుసుకున్న అవి ఆ రోజు నుండి ఎప్పుడూ విడిపోలేదు.

– పొట్టోళ్ల జయంతి,
9వ,తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
బక్రిచెప్యాల,
జిల్లా సిద్దిపేట.

లెక్క తేల్చండి

పిల్లలూ, ఇక్కడున్న పట్టికలో రకరకాల బొమ్మలున్నాయి. వాటిని అంకెలుగా గుర్తించి గణించాము. చివరి లైన్లో ఉన్న బొమ్మల అంకెల ఆధారంగా మీరు జవాబు రాబట్టండి.

జవాబు : 66



నేను గీసిన బొమ్మ



ఎం.అభినవ్,
2వ తరగతి,
అరవిందహైస్కూల్,
కుంచనపల్లి,
గుంటూరుజిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పరుగుల బరిలో పసిడి కేతనం!

"పట్టుదలతో చేస్తే సమరం...
తప్పకుండా నీదే విజయం
కష్టపడితే రాదా ఫలితం... పదరా సోదరా
నీ ధైర్యం తోడై ఉండగా..
ఏ సాయం కోసం చూడకా
నీ ధ్యేయం చూపే మార్గంలో పోరా సూటిగా
నీ గమ్యం చేరేదాకా దూసుకుపోరా సోదరా!

అంటూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ సాగే పాట 'సంబరం' సినిమాలోది. ఈ పాటలోని సారమంతా మత్తి అరుణకు వర్తిస్తుంది. ఎన్నో ఆటుపోట్లు.. వెంటాడుతున్న ఆర్థిక సమస్యలు.. ఆడపిల్లకు నీకెందుకు ఆటలు అంటూ ఎన్నో ప్రతిబంధకాలను ఆమె ఎదుర్కొన్నారు. జీవితమంటే ఆటుపోట్లు తప్పవు. ఎదురొడ్డి నిలిస్తేనే జీవిత సమరంలో విజేతగా నిలుస్తామని ఆమె భావించారు. ఎంచుకున్న క్రీడల్లో జాతీయస్థాయిలో సత్తా చాటాలని భావించి జయకేతనం ఎగురేస్తున్నారు. నాడు హేళన చేసిన వారే ఇప్పుడు శభాష్ అరుణా అంటూ కితాబు ఇస్తున్నారు.

కృష్ణా జిల్లా గూడూరు మండలం జక్కంచర్ల గ్రామానికి మత్తి రామకృష్ణారావు, కనకదుర్గ దంపతులకు అరుణ రెండో సంతానం. పెడన మండలం చెన్నూరులో వీరి కుటుంబం స్థిరపడింది. ఐదుగురు సంతానం (ఒకరు మగ, మిగతా నలుగురు ఆడపిల్లలు)లో అరుణ ఒక్కరే చదువుపై శ్రద్ధ చూపించారు. ఏడో తరగతి వరకూ చెన్నూరు లోనే విద్యాభ్యాసం చేయగా, ఎనిమిదో తరగతి నుంచి హనుమాన్ జంక్షన్‌లో జ్యోతి గరల్స్ ఎయిడెడ్ హైస్కూలులో చదివారు. ఇంటర్మీడియట్‌ను కానుమోలు చింతా సీతయ్య జూనియర్ కళాశాలలో పూర్తిచేశారు. 1995లో వివాహమైంది. భర్త ప్రోత్సాహంతో రెండేళ్ల తర్వాత మచిలీపట్నంలోని పద్మావతి మహిళా కళాశాలలో డిగ్రీ, ఆ తర్వాత ఎస్ఎస్ఆర్ గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (గోపువానిపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా)లో బీపీఈడీని పూర్తిచేశారు.

టీచర్ సలహాతో క్రీడలపై ఆసక్తి

ఆమెకు చిన్నప్పటి నుంచి ఆటలంటే బాగా ఇష్టం. రన్నింగ్, ఖోఖో, కబడ్డీ ఆటల్లో బాగా రాణించే వారు. 1988తో ఎనిమిదో తరగతి చదువుతున్న సమయంలో ఓ రోజు కబడ్డీ ఆడగా ఆమె ఆట తీరును చూసిన ఉపాధ్యాయులు ఆశ్చర్యపోయి వెన్నుతట్టి ప్రోత్సహించారు. వీరిలో టీచర్ సునీత కుమారి ఇచ్చిన సలహాతో కబడ్డీ, అథ్లెటిక్స్ వంటి క్రీడల్లో పాల్గొంటూ మండల, జిల్లా, రాష్ట్రస్థాయి వరకూ పోటీల్లో పాల్గొని బహుమతులు గెల్చు కున్నారు. కబడ్డీ క్రీడాకారుడైన తన బాబాయ్ మత్తి సత్యనారాయణ కూడా ప్రోత్సహించారు. విద్యార్థి దశలోనే అనేక పర్యాయాలు రాష్ట్ర, జాతీయ మహిళా కబడ్డీ జట్టు తరపున పాల్గొని బహుమతులు సాధించారు. అలా మొదలైన ప్రయాణం ఈనెల 4 నుంచి 9వ తేదీ వరకూ బెంగళూరులో జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో జాతీయస్థాయిలో మొదటిస్థానంలో నిలిచేదాకా వచ్చింది.

రాష్ట్ర, జాతీయస్థాయిలో స్వర్ణాలు

- 2011లో నాగార్జున విశ్వవిద్యాలయం, 2014లో నెల్లూరు జిల్లాలో శ్రీ పొట్టి శ్రీరాములు మైదానంలో, 2015లో కడప జిల్లా ప్రొద్దుటూరులో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్, క్రీడాపోటీల్లో 100, 200, 400 మీటర్ల పరుగు పందెంలో మూడుసార్లు ఐదేసి స్వర్ణాలు
- 2016లో విజయవాడ ఐజీఎంసి స్టేడియంలో పరుగులో నాలుగు స్వర్ణాలు, ఒక రజత పతకం
- 2012, 2013లో బెంగళూరు జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో పరుగులో కాంస్యం
- 2014 బెంగుళూరు, 2015 గోవా, 2016 మైసూరులో జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో మంచి ప్రతిభ.
- 2012లో విశాఖలో నిర్వహించిన మాస్టర్ అథ్లెటిక్స్‌లో విభాగంలో 200, 800 మీటర్ల విభాగంలో బంగారు పతకాలు సాధించారు.
- 2013 నుంచి 2025 వరకూ ఏటేటా జరుగుతున్న పోటీల్లో పాల్గొంటూ జాతీయస్థాయి క్రీడల్లో రాణిస్తున్నారు.

పీఈటీగా రాణిస్తూనే...

బిఎ, బిపిఇడి చదివిన ఆమెకు 2001 డిఎస్సీలో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం లో చేరారు. మాజేరు, ఘంటసాల, గుండుపాలెం, వత్సవాయి, గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విధులు నిర్వహించారు. 2007-08లో మాజేరు పాఠశాలకు చెందిన 39 మంది విద్యార్థులు ఢిల్లీలో జరిగిన ఎడ్వెంచరస్ యాక్టివిటీస్‌లో పతకాలు సాధించారు. 2011-12 సికింద్రాబాద్‌లో 22 మంది విద్యార్థులు, 2015-16లో ఘంట సాలకు చెందిన విద్యార్థులు సాఫ్ట్‌బాల్, త్రోబాల్, పుట్‌బాల్‌లో పతకాలు సాధించారు. గుండపాలెం జెడ్పీ హైస్కూలుకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ, ఆటాపాటా పోటీలకు కూడా ఎంపికయ్యారు. ఎందరో విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సహిస్తూ వారు కూడా తన లాగా రాణించేలా ప్రోత్సహిస్తు న్నారు. ప్రస్తుతం గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో వ్యాయామోపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. లక్ష్యాన్ని సాధించాలనే తపన ఉంటే చాలదనీ, అందుకు తగ్గ కృషి, పట్టుదల ఉన్నప్పుడే సాధ్యమవుతుందని రుజువు చేశారు. కబడ్డీతోపాటుగా పరుగులోనూ పాఠశాల స్థాయిలో శిక్షణ పొందిన ఆమె ఉన్నత పాఠశాల నుంచి పతకాల వేటను ప్రారంభించారు. బెంగుళూరు, కోల్‌కొతాలో జాతీయస్థాయి సంస్థల్లో అథ్లెటిక్స్‌లో తర్ఫీదు పొందారు. ఆంధ్ర మహిళా క్రికెట్ జట్టుగా మేనేజర్‌గా నియమితులై అండర్ 19 బాలికల విభాగంలో 2013లో కొల్హాపూర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రథమస్థానం సాధించారు. మాస్టర్ అథ్లెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు జాతీయస్థాయిలో బెంగళూరులో ఇటీవల నిర్మించిన 4 ఇన్‌టు 400 మీటర్ల రన్నింగ్‌లో మొదటి స్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్‌ను సాధించారు. 4 ఇన్‌టు 100 మీటర్లలో సిల్వర్‌మెడల్‌ను సాధించా రు. ఇండోనేషియాలో జరగబోయే ఏషియన్ మాస్టర్ అథ్లెటిక్స్ చాంఫియన్‌షిప్ వారు నిర్వహించే ఇంటర్నేషనల్ గేమ్స్‌కు ఆమె ఎంపికయ్యారు.

నైపుణ్య క్రీడాకారులుగా...

క్రీడలతోపాటుగా ఎన్‌సీసీ, స్కౌట్ అండ్ గైడ్స్ విభాగాల్లో విద్యార్థులకు శిక్షణిస్తూ వారిని ఆటల్లో మెరికలుగా తయారుచేస్తున్నారు. గత 24 సంవత్స రాలుగా వేలాదిమంది విద్యార్థులను ఆమె క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. వారిలో జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులు కూడా ఉన్నారు.

సత్కారాలు

పీఈటీగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ మత్తి అరుణ క్రీడల్లో ప్రదర్శించిన ప్రతిభకుగాను అప్పటి గవర్నర్ నరసింహన్ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ డి.కె.బాలాజీ, డిఎస్‌డిఒ ఝాన్సీ, కళాశాల పిడి శేషుబాబు తదితరులు అభినందించారు.

- యడవల్లి శ్రీనివాసరావు

అంతర్జాతీయస్థాయిలో స్వర్ణమే లక్ష్యం

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులను జాతీయస్థాయి క్రీడాకారులు తీర్చిదిద్దటమే లక్ష్యంగా శ్రమిస్తున్నా. మాస్టర్స్ అథ్లెటిక్ పరుగు పోటీల్లో అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణపతకం సాధించటమే ధ్యేయం. దానికోసం నిరంతరం కృషి చేస్తున్నా. ప్రపంచ క్రీడల్లో పతకం సాధించి దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావటమే లక్ష్యం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నా.

- మత్తి అరుణ,
వ్యాయామోపాధ్యాయుని

ఐపిఎల్ ప్రారంభోత్సవ వేడుకల్లో

అలరించనున్న బాలీవుడ్ స్టార్స్

- **22నుంచి ఐపిఎల్ సీజన్-18 ప్రారంభం**
- **65రోజుల్లో 74మ్యాచ్‌లు: బిసిసిఐ**

ముంబయి: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-18 మరో రెండ్రోజుల్లో ప్రారంభం కానుంది. 22న మెగా టోర్నీ షురూ కానుండగా.. తొలిమ్యాచ్ జరిగే కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బిసిసిఐ సన్నాహాలు చేస్తోంది. తొలి మ్యాచ్ ప్రారంభానికి ముందు బాలీవుడ్ స్టార్స్ సందడి చేయనున్నారు. ఆరంభ వేడుకల్లో అరిజిత్ సింగ్, శ్రేయా ఘోషల్ సంగీత ప్రదర్శనలు ఇవ్వనున్నారు. పంజాబ్ స్టార్ ర్యాపర్ కరన్ ఔజ్లా ప్రత్యేక షోతో పాటు బాలీవుడ్ స్టార్ సెలబ్రిటీలు సల్మాన్ ఖాన్, వరుణ్ ధావన్, కత్రినా కైఫ్, విక్కీ కౌషల్, త్రిప్తి దిమ్రి, మాధురీ దీక్షిత్, జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్, దిశా పటాని తదితర స్టార్స్ తమ విన్యాసాలతో అలరించనున్నారు. ఆరంభ వేడుకల్లో వీరంతా ప్రత్యేక ప్రదర్శనలు చేయ నున్నారు. స్టార్ ప్రదర్శనలతో పాటు, ఇతర కార్యక్ర మాలు కూడా అట్టహాసంగా నిర్వహించేందుకు బిసిసిఐ ఏర్పాట్లు చేయనుంది. 2025 ఐపిఎల్ సీజన్‌లో మొత్తం 74మ్యాచులు 65 రోజుల పాటు జరుగుతాయి. తొలి మ్యాచ్ మార్చి 22న డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా ప్రారంభం కానుంది.

ఐపిఎల్ ప్రారంభోత్సవ వేడుకల రిహాల్సల్స్

ముంబయి కెప్టెన్‌గా సూర్యకుమార్

ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై ఒక మ్యాచ్ ఉన్న దృష్ట్యా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌కు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నాడు. గత సీజన్‌లో ఓవర్ రేట్ తప్పిదానికి పాల్పడిన నేపథ్యంలో పాండ్యాపై ఒక మ్యాచ్ నిషేధానికి గురయ్యాడు. ఆదివారం చెన్నైతో జరిగే మ్యాచ్‌లో ముంబయి జట్టుకు సూర్యకుమార్ సారథ్య బాధ్యతలు చేపట్టనున్నట్లు హెడ్ కోచ్ మహేల జయవర్ధనే వెల్లడించారు. గత సీజన్‌లో ముంబయి జట్టు పాయింట్ల పట్టికలో చివరిస్థానంలో నిలిచింది.

ఫ్యామిలీ పాలసీపై వెనక్కి తగ్గేది లేదు

బిసిసిఐ కార్యదర్శి దేవదత్ సైకియా

ముంబయి: భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు (బిసిసిఐ) ఫ్యామిలీ పాలసీలో మార్పులు లేవని కార్యదర్శి దేవ్‌దత్ సైకియా అన్నారు. ఈ నిర్ణయంపై గతంలో విరాట్ కోహ్లీ తన అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. భారత క్రీడాకారులు మ్యాచుల నిమిత్తం విదేశీ పర్యటనల్లో ఉన్నప్పుడు వారి కుటుంబసభ్యులతో ఉండే సమయంలో బిసిసిఐ కోత విధించింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారతజట్టు ఆస్ట్రేలియా చేతిలో 1- 3 తేడాతో సిరీస్ ఓడిపోయిన తర్వాత బిసిసిఐ కొన్ని కఠిన నియమాలను అమల్లోకి తెచ్చింది. సమీప భవిష్యత్తులో వీటిలో ఎటువంటి మార్పులూ లేవని కార్యదర్శి సైకియా తాజాగా మరోసారి స్పష్టం చేశారు. ఐపిఎల్ అనంతరం జూన్, జులైలో టీమిండియా ఇంగ్లాండ్‌లో 5 టెస్టు మ్యాచులు ఆడనుంది. ఆ సిరీస్‌లోనూ ఇదే పాలసీ కొనసాగనున్నట్లు ఆయన తెలిపారు.

టి20 ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ల హవా...

టాప్-5లో ముగ్గురికి చోటు

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన తాజా టి20 ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్లు సత్తా చాటారు. యువ సంచలన బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో రెండోస్థానాన్ని నిలబెట్టుకోగా.. తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ టాప్-5లో చోటు దక్కించుకున్నాడు. ఐసిసి బుధవారం విడుదల చేసిన తాజా బ్యాటర్ల జాబితాలో తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ నాలుగు, ఐదో స్థానాల్లో ఉన్నారు. 856 రేటింగ్ పాయింట్లతో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ట్రావిస్ హెడ్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఫిల్ సాల్ట్ (ఇంగ్లాండ్) 815 పాయింట్లతో మూడోస్థానంలో ఉన్నాడు. అభిషేక్ శర్మ 829, తిలక్ వర్మ 804, సూర్యకుమార్ ఖాతాల్లో 739 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. బౌలర్ల ర్యాకింగ్స్‌లో వెస్టిండీస్‌కు చెందిన అకిల్ హుస్సేన్ 707 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. వరుణ్ చక్రవర్తి 706 పాయింట్లతో రెండోస్థానానికి ఎగబాకాడు. ఇంగ్లాండ్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ 705 పాయింట్లతో మూడోస్థానంలో ఉన్నాడు. వానిందు హసరంగా (శ్రీలంక) 700 పాయింట్లతో నాలుగు, ఆడమ్ జంపా (ఆస్ట్రేలియా) 694 పాయింట్లతో ఐదోస్థానంలో కొనసాగుతున్నాడు. టీమిండియా ప్లేయర్ రవి బిష్ణోయ్ 674 పాయింట్లతో ఆరోస్థానంలో ఉన్నాడు. జనవరి నుంచి ఫిబ్రవరి వరకు ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్ తర్వాత ఈ ఫార్మాట్‌లో మ్యాచులేమీ ఆడకపోవడంతో స్థానాలు మారలేదు.

రసవత్తరంగా ప్రజాప్రతినిధుల క్రికెట్ మ్యాచ్

- **మంత్రి సత్యకుమార్ జట్టుపై మంత్రి నాదెండ్ల జట్టు విజయం**

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ అర్బన్)

రాష్ట్ర శాసనసభ్యుల, శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలు రెండో రోజు బుధవారం కూడా హుషారుగా జరిగాయి. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో అథ్లెటిక్స్, క్రికెట్ ఫైనల్ మ్యాచ్, రన్నింగ్, కబడ్డీ, షాట్‌పుట్, త్రోబాల్, టెన్నిస్, మ్యూజికల్ చైర్, షటిల్, టేబుల్ టెన్నిస్ క్రీడల్లో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, చీఫ్ విప్‌లు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలను స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజు పర్యవేక్షించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ లెవన్ జట్టు, మంత్రి నాదెండ్ల మనోహర్ లెవన్ జట్టు మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగింది. తొలుత టాస్ గెలిచిన నాదెండ్ల జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. జట్టులో ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్‌రెడ్డి, కెఇ.శ్యామ్ అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. వారికి దీటుగా ప్రత్యర్థి జట్టు బౌలర్లు పల్లా శ్రీనివాస్, మంత్రి సత్యకుమార్ యాదవ్ తమదైన శైలిలో బౌలింగ్ చేస్తూ సవాల్ విసిరారు.ఈ మ్యాచ్‌లో సత్యకుమార్ జట్టుపై నాదెండ్ల జట్టు విజయం సాధించింది.

రెండోరౌండ్‌కు శ్రీకాంత్

స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ

బసెల్(స్విట్జర్లాండ్): స్విస్ ఓపెన్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీలో హైదరాబాద్ షట్లర్ కిదాంబి శ్రీకాంత్ శుభారంభం చేశాడు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో శ్రీకాంత్ 23-21, 23-21తో సమచర ఆటగాడు హెచ్ఎస్ ప్రణయ్‌ను చిత్తుచేశాడు. మరో పోటీలో సుబ్రమణ్యం 21-5, 21-16తో జొన్నాసెన్(డెన్మార్క్)పై వరుససెట్లలో విజయం సాధించి రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లాడు. మరో పోటీలో అస్మిత్ శెట్టి 15-21, 19-21తో జపాన్‌కు చెందిన నిషిమోటో చేతిలో పరాజయాన్ని చవిచూశాడు. ఇక మహిళల సింగిల్స్‌లో యువ షట్లర్ బరాహ్ సంచలనం సృష్టించింది. తొలిరౌండ్ పోటీలో బరాహ్ 18-21, 21-17, 22-20తో ఆకర్షి కశ్యప్‌ను, అనుపమ ఉపాధ్యాయ 21-14, 21-13తో ఖర్బ్(భారత్)ను చిత్తుచేశారు. ఇక మహిళల డబుల్స్‌లో త్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ 21-16, 21-17తో గెలిచారు.

ఛెత్రీ పునరాగమనం అదుర్స్

మాల్దీవులపై 3-0 గోల్స్‌తో భారత్ గెలుపు



షెల్లాంగ్: అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత జట్టు అదరగొట్టింది. జవహర్‌లాల్ స్టేడియంలో మాల్దీవులతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 3-0గోల్స్ తేడాతో ఘన విజయం సాధించింది. తొలి గోల్‌ను 34వ ని.లో మిడ్‌ఫీల్డర్ బ్రాండెన్ ఫెర్నాండెస్ చేయడంతో భారత్ 1-0 ఆధిక్యతను సంపాదించింది. దీంతో తొలి అర్ధభాగం ముగిసే సరికి భారత్ ఆధిక్యతలో నిలిచింది. రెండో గోల్ 66వ ని.లో లిస్టన్ చేశాడు. మూడో, చివరి గోల్‌లో స్టార్ ఆటగాడు సునీల్ ఛెత్రీ కొట్టాడు. దీంతో భారత్ 3-0 గోల్స్‌తో విజయం సాధించింది.

ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్
సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
గ్రామోదయ, 3, ఇర్లా రోడ్, విలే పార్లే (పశ్చిమ), ముంబయి-400056
ఫోన్: 022-26713538, ఈ-మెయిల్:legaltrademark.kvic@gov.in
వెబ్‌సైట్: www.kvic.gov.in
सत्यमेव जयते
सूक्ष्म,लघु और मध्यम उद्यम मंत्रालय, भारत सरकार
Ministry of Micro, Small & Medium Enterprises Government of India
कामये दुःखतप्तानाम्। प्राणिनाम् आर्तिनाशनम्॥

హెచ్చరిక ప్రకటన

ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కెవిఐసి), పార్లమెంటు చట్టం ద్వారా స్థాపించబడిన చట్టబద్ధమైన సంస్థ, 'ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ చట్ట, 1956', ఎంఎస్ఎంఇ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం, చిరునామా: "గ్రామోద్యోగ్", 3 ఇర్లా రోడ్, విలే పార్లే (పశ్చిమ), ముంబయి, మహారాష్ట్ర-400056 వద్ద ఉంది, కెవిఐసి అన్ని వస్తువులు మరియు సేవలకు క్రింద పేర్కొన్న ట్రేడ్‌మార్క్‌ల యజమాని మరియు యజమానులు అని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేస్తోంది:

खादी भारत Khadi India | KVIC कामये दुःखतप्तानाम्। प्राणिनाम् आर्तिनाशनम्॥ | Khadi India
Khadi INDIA | ఖాదీ (Word Mark) | Khadi India Prakritik Paint (INDIA'S FIRST COW DUNG PAINT)

పైన పేర్కొన్న ట్రేడ్‌మార్క్‌లు రక్షించబడ్డాయి మరియు భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో నమోదు చేయబడింది మరియు ప్రపంచవ్యాప్తంగా కెవిఐసి ద్వారా నిరంతరం మరియు బహిరంగంగా ఉపయోగించబడుతోంది. కెవిఐసి యొక్క చట్టపరమైన హక్కులను కాపాడటానికి, పైన పేర్కొన్న ట్రేడ్‌మార్క్‌లు మరియు/లేదా మోసపూరితంగా సారూప్యమైన ట్రేడ్‌మార్క్‌లను అనధికారికంగా ఉపయోగించటానికి దారితీసే అన్ని చర్యలకుబాధ్యులు మరియు పాల్గొన్న వారందరిపై న్యాయస్థానంలో తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి, వీటిలో కెవిఐసి యొక్క ఖాధి ట్రేడ్‌మార్క్‌ను ప్రత్యయం లేదా ఉపసర్గగా, ట్రేడ్‌నేమ్‌గా మరియు/లేదా డొమైన్ పేరులో భాగంగా ఉపయోగించడం కూడా ఉంటుంది. ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ అధికారం పొందిన సంస్థలు/వ్యక్తి కాకుండా మరెవరైనా పైన పేర్కొన్న ట్రేడ్‌మార్క్‌లను ఉపయోగిస్తున్నారని ప్రజలకు ఏదైనా జ్ఞానం/సమాచారం ఉంటే legalaffairs.kvic@gov.in వద్ద కెవిఐసి చిరునామాకి తెలియజేయమని అభ్యర్థించబడింది.

- డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (లీగల్ అఫైర్స్)

CBC 25103/15/0003/2425

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68